ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
5-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 34 పేజీలు: 12 వెల: 6.50

పాక్ కొత్త ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ ప్రమాణం

రామేశ్వరం కెఫే పేలుడుపై ఎన్ఐఏ దర్యాప్తు

9లో

Government of India
మోదీ ప్రభుత్వ గ్యారెంటీ
అంటే పేదల సంక్షేమానికి భరోసా
మన సంకల్పం వికసిత భారత్
మరింత సమాచారం కోసం స్కాన్ చెయ్యండి
4 కోట్లకు పైగా ఇళ్లను నిర్మించారు
cbc 22201/13/0327/2324



# తక్షణమే పంటపరిహారం

## ప్రకృతి వైపరీత్యాలలో నష్టానికి అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ

## గత 57 నెలల్లో 22.85 లక్షల మంది రైతులకు రూ.1976 కోట్లు మంజూరు

## రేపు రూ.1,294 కోట్ల పెట్టుబడి రాయితీ చెల్లింపు: సిఎం జగన్



**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటనష్టపోయిన రైతులకు అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తోందని సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. మొత్తం తమ ప్రభుత్వ 57 నెలల కాలంలో ఇన్‌పుట్ సబ్సిడి ద్వారా 22.85 లక్షల మంది రైతులకు రూ.1,976 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడిని అందించినట్లు వివరించారు.తాజా మరో రెండు రోజుల్లో 11.59 లక్షలమంది రైతులకు2023-24 సీజన్‌లోకరువు, మిచాంగ్ తుఫానుతో దెబ్బతిన్నపంటలకుగాను నష్టపరిహారంగా రూ.1,294. 58కోట్లు పెట్టుబడి రాయితీని అందించనున్నట్లు తెలిపారు. దీంతో మొత్తం 34.44లక్షల మంది రైతులకు రూ. 3,271 కోట్లు పంట నష్టపరిహారం అందించినట్లు అవుతుందని వివరించారు.రైతులకు ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల6వ తేదిన ఇవ్వనున్నది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు, నిధుల కేటాయింపులు, నివేదికలు తదిరంశాలపై సీఎం జగన్ సంబంధిత అధికార యంత్రాంగంతో తన కార్యాలయం నుంచి వర్చువల్‌గా చర్చించారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ తరుణంలో రాష్ట్రం లోను కొన్ని ప్రాంతాలు కరువు భారీన పడ్డాయి.2023-24 రబీ సీజన్ ఆరంభంలో మిచౌంగ్ తుఫానుతో భారీగా కోన్ని జిల్లాల్లో పంట నష్టం జరిగింది.ఈ రెండు ప్రకృతి విపత్తుల కారణంగా 11.59లక్షల మంది రైతులకు ఆర్ధికంగా తీరని నష్టం జరిగింది,వారికి ప్రభుత్వం ఈ తరుణంలోనే నష్టపరిహారం అందిస్తోంది.అధికారుల లెక్కలు నివేదికలను అనుసరించి 11.59లక్షల మంది రైతులకు ఖరీఫ్,రబీల్లో సీజన్‌లో నష్టపరిహారం అందిస్తోంది. రూ.1,294.58కోట్లను ప్రభుత్వం రైతులకు ఇన్‌పుట్ సబ్సిడిగా అందిస్తోంది.ఇదే విషయాన్ని సీఎం జగన్ రైతులకు వివరిస్తూ ప్రకృతి వైపరీత్యాల వేళ పంటలు కోల్పోయిన రైతులకు గత ప్రభుత్వాలు నష్ట పరిహారం అందించడంలో తీవ్ర జాప్యం చేసాయన్నారు.తమ ప్రభుత్వం రైతుకు అదే సీజన్‌లో పంట నష్ట పరిహారం అందిస్తోందన్నారు.వర్షాభావంతో గత ఏడాది ఖరీఫ్‌లో 84,95లక్షల ఎకాలకుగాను 63.46లక్షల ఎకరాల్లో పంటలు సాగు అయినట్లు గుర్తించామన్నారు.కేంద్రమార్గ దర్శకాలను అనుసరించి వర్షపాతం,పంట విస్తీర్ణం,ఉపగ్రహ ఆధారిత పంటల పరిస్థితి, జలప్రవాహం, భూగర్భజలాలు,జలాశయాల స్థాయిల ఆధారంగా ఏడు జిల్లాలో 103 మండలాలు కరువుబారిన పడినట్లు గుర్తించినట్లు తెలిపారు.బెట్ట పరిస్థితుల్లో 14,22,995.5 ఎకరాల్లో 33శాతం కన్నా ఎక్కువశాతం పంట నష్టపోయినట్లు గుర్తించారు. క్షేత్రస్థాయి పరిశీలన తరువాత 6.96లక్షల మంది రైతులకు రూ.847.22 కోట్లు పెట్టుబడి రాయితీ చెల్లించాలని లెక్క తేలినట్లు వివరించారు.మిచౌంగ్ తుఫాన్ వలన 22 జిల్లాల్లో 6,65,380 ఎకరాల్లో 33శాతం కన్నా ఎక్కువ శాతం దెబ్బతిన్నట్లు గుర్తించారు. 4.61లక్షలమంది రైతులకు రూ.442.36 కోట్లు పెట్టుబడి రాయితీ చెల్లించాలని అంచనా వేసారు.ఖరీఫ్ సీజన్‌లో అయిదువేల ఎకరాల్లో పంట నష్టపోయిన 189 మంది రైతులకు రూ.5కోట్లు పరిహారం చెల్లించాలని అంచనావేసారు.మొత్తం 20,93,377లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్న 11,59,126 మంది రైతులకు రూ.1,294.58 కోట్లు పరిహారం చెల్లించాలని లెక్క తేల్చారు. కేంద్రం నిర్ణయించిన దానికంటే ఎక్కువ సాయం అందించాలన్న లక్ష్యంతో గతంలో ఎన్నడులేని విధంగా పెట్టుబడి రాయితీని ప్రభుత్వం పెంచింది. వ్యవసాయభూముల్లో మట్టి,ఇసుక మేటలు తొలిగించేందుకు >>2



# టెట్,టిఆర్‌టి పరీక్షల నడుమ 4 వారాల వ్యవధి

## హైకోర్టు ఆదేశం

## పరీక్షల షెడ్యూలు మార్చాలని సూచన

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన టెట్, టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్టీ) నోటిఫికేషన్‌పై రాష్ట్ర హైకోర్టు కీలకాదేశాలు జారీ చేసింది. పరీక్షల షెడ్యూల్ మార్చాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది.ఈ రెండు పరీక్షల మధ్య నాలుగు వారాల సమయం ఉండాలని పేర్కొంది. రాత పరీక్షపై అభ్యంతరాలు స్వీకరణకు సమయం ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్),ఏపీ టీచర్ నియామక పరీక్ష(ఏపీ టీఆర్టీ)ల మధ్య సముచిత సమయం ఉండే విధంగా షెడ్యూల్ మార్చాలని ఏపీ హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది.టెట్, ఏపీటీర్టీల మధ్య తగిన సమయం ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై గత బుధవారం హైకోర్టులో వాదనలు ముగిస్తాయి,ఇరువైపుల వాదనలు ముగియడంతో హైకోర్టు జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ తీర్పును రిజర్వ్ చేసారు.టెట్,టీర్టీల మధ్య సముచిత సమయం ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎం.పెద్దిరాజు, మరో నలుగురు హైకోర్టును ఆశ్రయించారు.ప్రస్తుత నోటిఫికేషన్‌ను రద్దు చేసిన ఈ పరీక్షల నిర్వహణకు తాజా నోటిఫికేషన్ జారీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.టెట్ ముగిసిన తరువాత టీఆర్టీట రాయడానికి సిద్దమయ్యేందుకు తగిన సమయం లేదని,అభ్యర్దులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని పిటిషనర్లు తమ న్యాయవాదుల ద్వారా న్యాయస్థానానికి విన్నవించారు.టెట్‌కు టీఆర్టీ నడుమ కనీసం నాలుగు వారాల సమయం ఉండాలన్నారు.రాత పరీక్ష తరువాత కీ పై అభ్యంతరాలు స్వీకరణకు జారీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పిటిషనర్లు వాదనతో ఏకీభవించిన హైకోర్టు రెండు పరీక్షల నడుమ నాలుగు వారాల సమయం ఉండేలా షెడ్యూల్‌ను నిర్ణయించాలని ఆదేశించింది.

# 'లంచం' విచారణలో ఎంపి, ఎమ్మెల్యేలకు మినహాయింపు లేదు

## 'సుప్రీం' సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, మార్చి 4:** పార్లమెంటు, శాసనసభల్లో ఎవరైనా సభ్యులు అవినీతికి పాల్పడితే వారిని విచారించే విషయంపై భారత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎలాంటి మినహాయింపు లేదని తేల్చి చెప్పింది. చట్టసభల్లో ప్రశ్నలు అడిగేందుకు, ప్రసంగించేందుకు, ఓట్లు వేసేందుకు లంచం తీసుకుంటే రక్షణ కల్పించలేమని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. ఈ మేరకు 1998 నాటి తీర్పును న్యాయస్థానం కొట్టేసింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా అవినీతి కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విదితమే. 2012లో రాజ్యసభ ఎన్నికల్లో ఆ శాసనసభ్యురాలు సీతా సోరెన్ ఒక పార్టీ అభ్యర్థికి ఓటు వేయడానికి లంచం పుచ్చుకుని మరొకరికి ఓటు వేశారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై సిబిఐ కేసు నమోదు చేసింది.

ఈ క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆమె తొలుత ఝార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తిరస్కరించడంతో సీతా సోరెన్ సుప్రీంకు వెళ్లారు. దీనిపై 2019లో అప్పటి ప్రధాని న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వం లోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు చట్టసభల్లో అవినీతికి పాల్పడినప్పుడు వారిపై చర్యలు తీసుకోవచ్చా? లేదా వారికి రక్షణ ఉంటుందా? అనే అంశంఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపింది. దాన్ని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. అనంతరం ఈ కేసును చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ >>2

# అధికారంలోకి టిడిపి-జనసేన కూటమే

## వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తాం

## రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం

## అందుకు పక్కా ప్రణాళికలున్నాయి

## పెనుకొండలో జరిగిన 'రా కదలిరా' ముగింపు సభలో చంద్రబాబు



సోమవారం పెనుకొండలో జరిగిన రా కదలిరా సభలో మాట్లాడుతున్న చంద్రబాబు, హాజరైన ప్రజానీకం

**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో:** రా కదలి రా కార్యక్రమం కింద రాష్ట్రమంతా పర్యటించాను. పెనుకొండలో జరుగుతున్నది రా కదలి రా ముగింపు సభ. రాష్ట్రంలో ఏ సభకు వెళ్లినా ప్రజల్లో కొటొచ్చినట్లు కనిపిస్తోంది. కార్యకర్తలు, అభిమానులు వైసీపీ రాక్షస ప్రభుత్వాన్ని దించేందుకు సిద్దంగా ఉన్నారు. జగన్ ఓడిపోవడానికి సిద్దమని టిడిపి-జనసేన గెలుపు కాయంగా కనిపిస్తోందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే వాలెంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని, వాలెంటీర్లకు మంచి శిక్షణ ఇచ్చి మంచి ఉద్యోగాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని ఈ ఎన్నికల్లో వైసీపీ గెలుపుకోసం పని చేయవద్దని చంద్రబాబు ప్రత్యేకంగా వాలెంటీర్లకు విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం కియా కార్ల ఫ్యాక్టరీ సమీపంలో జాతీయ రహదారి పక్కన టిడిపి చేపట్టిన రా కదలి రా కార్యక్రమం ముగింపు సభ జరిగింది. సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో పరిశ్రమలే రాలేదని సైన్స్ సిటీ పేరుతో వేల ఎకరాలు సేకరించి స్కాములకు పాల్పడేందుకు యత్నించారని, బ్యాంకుల్లో కూడా అవినీతికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఈ ప్రాంత పరిస్థితులను పరిశీలిస్తే ఎవరి కాలంలో అభివృద్ది జరిగింది. ఎవరి కాలంలో దోపిడి జరిగిందన్నది తెలుతుందన్నారు. ఈ విషయంలో ప్రజలు ఆలోచించాలన్నారు. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాకు కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చాను.50వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కియా కార్ల ఫ్యాక్టరీ ద్వారా వచ్చాయి. మీ మీద నమ్మకంతో ఇక్కడ పరిశ్రమలు పెట్టేం >>2

# నీలం జ్యూట్ మిల్లు మళ్లీ లాకౌట్

## అక్రమ లాకౌట్ వెంటనే ఎత్తివేయాలి

## సీటూ ఆధ్వర్యంలో మిల్లు వద్ద నిరసన

**శ్రీకాకుళం, మార్చి 4 ప్రభాతవార్త:** నీలం జ్యూట్ మిల్ యాజమాన్యం ఒకపథకం ప్రకారం వ్యవహరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని యాజమాన్యం ప్రకటించిన అక్రమ లాకౌట్ ఎత్తివేయాలని సీటూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్. అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గ పరిధి రూరల్ మండలం సింగుపురం వద్ద నీలం జ్యూట్ మిల్లు గేటు వద్ద బైఠాయించి యాజమాన్య విధానాలకు నిరసన వ్యక్తం చేశారు. యాజమాన్యం ఉదయం 6 గంటలకు పరిశ్రమ గేటు వద్ద లాకౌట్ నోటీసును అందించి మిల్లును మూసివేస్తున్నట్లు ప్రకటించిందని ఈ అక్రమ >>2

# బిసిల సమగ్రాభివృద్ధే లక్ష్యం

## నేడు 'జయహో బీసీ' సదస్సు

## ఆచార్య నాగార్జున వర్సిటీ సమీపంలో ఏర్పాట్లు

## సదస్సులో బీసీ డిక్లరేషన్ విడుదల

## హాజరుకానున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్



సోమవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో 'యనమల' అధ్యక్షతన బిసి డిక్లరేషన్ కమిటీ సమావేశంలో అచ్చెన్నాయుడు, పలువురు టిడిపి బిసి నేతలు

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** జనాభాలో సగానికి పైగా ఉండే వెనుకబడిన తరగతుల వారి సమగ్రాభివృద్ధికి నేటి తరుణంలో చేపట్టాల్సిన చర్యలతో తెదేపా-జనసేన కూటమి మంగళవారం బిసి డిక్లరేషన్‌ను విడుదల చేయబోతోంది. దీనికోసం 'జయహో బీసీ' సదస్సును ఆచార్యనాగార్జున వర్సిటీ సమీపంలో నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల , టిడిపి బిసి సాధికార కమిటీ చైర్మన్ కొల్లు రవీంద్రతోపాటు ఇరు పార్టీలకు చెందిన అగ్ర నాయకులు,కార్యకర్తలుసదసులో పాల్గొంటారు. కాగా మంగళవారం విడుదల చేయనున్న బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు సోమవారం తెదేపా కేంద్రకార్యాలయంలో యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.. దాదాపు3 గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో తెదేపా నాయకులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్,దువ్వారపు రామారావు, పంచుమర్తి అనురాధ, కాల్వ శ్రీనివాసులు, బీద రవిచంద్రయాదవ్, వీరంకి గురుమూర్తి, జనసేన నాయకులు పోతిన మహేష్, బోనబోయిన శ్రీనివాసయాదవ్‌తోపాటు ఇతర నాయకులు, వివిధ బీసీ కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తొలుత రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, టిడిపి ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి బలమైన మద్దతుదారులుగా నిలబడ్డారని, వారి ఉన్నతి కోసం తెదేపా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. నేటి తరుణంలో బీసీల సమగ్రాభివృద్ధికోసం చేపట్టాల్సిన నిర్దిష్ట విధానాలు, చర్యలతో ఒక సమగ్ర బీసీ డిక్లరేషన్‌ను మంగళవారం నాడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు విడుదల చేస్తామని తెలిపారు. విస్తృత చర్చలఆధారంగా ఈ డిక్లరేషన్‌ను రూపొందిస్తున్నట్టు తెలిపారు. మంగళవారం >>2

# ఇంకా తేలని పొత్తులు!

## పార్టీపరంగా చర్చలు జరగలేదన్న పురందేశ్వరి

**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో పోటీపై పార్టీపరంగా ఎటువంటి చర్చలు జరుగలేదని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేసారు.రాష్ట్రంలో ఇతర పార్టీలతో పొత్తులకు సంబంధించి అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఆమె ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ రెండు రోజుల పాటు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ పార్టీ రాష్ట్ర నాయకులతో పలు అంశాలపై చర్చించారన్నారు. ఇవన్ని నిర్మాణాత్మకంశాలకు సంబంధించినవన్నారు.పార్టీ ఎన్నికల్లో ఎన్ని అసెంబ్లీ, ఎంపీ సీట్లుకు పోటీ చేయాలనే అంశంపై చర్చ జరిగిందన్నారు.175 అసెంబ్లీ,26 ఎంపీ సీట్లో పోటీ చేయాలనుకున్న అభ్యర్దుల ఫీడ్‌బ్యాక్ తీసుకున్నామన్నారు.బిజెపి నుంచి పోటీ చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 2వేల దరఖాస్తులు వచ్చాయన్నారు.పార్లమెంటరీ కమిటీ సమీక్ష చేసి అభ్యర్దులను ఖరారుచేస్తుందని తెలిపారు.తాము సేకరించిన అభిప్రయాల జాబితాను రెండు రోజుల్లో



కేంద్రానికి పంపుతామన్నారు.రాష్ట్రంలో బిజెపి పటిష్టంగా ఉందన్నారు.ప్రధాని నరేంద్రమోడీ ప్రభావం మన రాష్ట్ర ప్రజలపై బలీయంగా ఉందన్నారు.పార్టీ ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు.టీడీపీ-జనసేనలతో పొత్తు అంశాన్ని తాము పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ దగ్గర ప్రస్తావించలేదని స్పష్టం చేసారు. ప్రధాని నరేంద్రమోడీ వరుసగా హ్యాట్రిక్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించనున్నారన్నారు.

# నితిన్ గడ్కరీకి తొలి జాబితాలో దక్కని ఛాన్స్

9లో



సోమవారం పెనుకొండలో జరిగిన సభలో మాట్లాడుతున్న హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ

# అధికారంలోకి టిడిపి-జనసేన కూటమే

>> దుకు ముందుకొచ్చామని అయితే అవసరమైన నీళ్లను ఇవ్వాలని కియా సంస్థ వారు అడిగితే 18 నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేసి హంద్రీనీవా ద్వారా కియా పరిశ్రమకు నీళ్లు ఇచ్చామని ఆయన తెలియజేశారు. 2029 విజన్‌తో దేశంలోనే నెంబర్ వన్‌గా చేయాలన్న ప్లానుంది. నదుల అనుసంధాన ప్రక్రియ కొనసాగించి గోదావరి నీళ్లను రాయలసీమకు మళ్లిస్తే రాయలసీమ రతనాల సీమ అవుతుందన్నారు. వైసీపీ హయాంలో రాయలసీమలో సాగునీటికి ఏం చేశారన్నది జగన్ సమాధానం చెప్పగలరా అని చంద్రబాబు ప్రశ్నించారు. టిడిపి హయాంలో హంద్రీనీవా కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసినట్లు లెక్కలు చెప్పారు. వైసీపీ హయాంలో రాయలసీమకు ఏం పెట్టుబడులు తెచ్చారు. సాగునీటి వరంగా ఏం చర్యలు తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. దీనిని బట్టి రాయలసీమ ద్రోహి ఎవరు, ఈ ప్రాంతానికి మేలు చేసిందెవరు అంటూ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రజలను ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం. పింఛన్లను కూడా మేము ఇంటింటికీ ఇస్తామని టిడిపి అధినేత హామీ ఇచ్చారు. పింఛన్లు ఇంటింటికీ ఇస్తున్నామని, వైసీపీ గొప్పలు చెప్పుకుంటోందని, పింఛన్ల ప్రవేశ పెట్టింది టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.

**వైఎస్.వివేకానందరెడ్డి హత్య చేసిందెవరు?:** కడప మాజీ ఎంపి దివంగత వైఎస్.వివేకానందరెడ్డి హత్య చేసింది ఎవరన్నది ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పగలరా అని చంద్రబాబునాయుడు సభలో ప్రశ్నించారు. వివేకానంద రెడ్డి హత్యపై వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి మొదట్లో సిబిఐ విచారణ కావాలని, ఆ తర్వాత మళ్లీ వద్దన్నారని నాటకాలు ఆడుతూ వచ్చారని ఆయన విమర్శించారు. అమ్మకు అన్నం పెట్టని వాడు చిన్నమ్మకు బంగారు గొలుసు తెస్తాడంట అన్న సామెతను గుర్తు చేస్తూ అమ్మను, చెల్లిని బయటకు నెట్టేశాడని జగన్‌మోహన్‌రెడ్డిపై చంద్రబాబు విమర్శలు గుప్పించారు. రాయలసీమలో ముఠానాయకులను తెలుగుదేశం హయాంలో అణిచివేశామని, నేను పవన్ కళ్యాణ్ వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి చేసేందుకు బ్లూప్రింట్ ఉందని చంద్రబాబు వెల్లడించారు. ఐవిఆర్ సర్వే చేసి పలు సర్వేలు నిర్వహించి మంచి అభ్యర్థులకే టికెట్ ఇచ్చామని, ఇప్పటి వరకు 94 టిడిపి, 5 జనసేన ప్రకటించిందన్నారు. అయితే వైసీపీ ప్రకటించిన అభ్యర్థుల్లో అవినీతి పరులు, ఎర్రచందనస్మగ్లర్లు ఉన్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు మనదే. మీరింకా కష్టపడి పని చేయండి టిడిపి మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లండి మీ భవిష్యత్తు నాది అని టిడిపి అధినేత కార్యకర్తలకు పిలుపు చేశారు. సభలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారధి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి, ధర్మవరం టిడిపి ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్, కదిరి టిడిపి ఇన్‌ఛార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, పెనుకొండ టిడిపి అభ్యర్థి సవిత, జనసేన నాయకులు చిలకం మధుసూదన్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ సభలో టిడిపి సీనియర్ నాయకులు జెసి దివాకర్‌రెడ్డి, మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యేలు జెసి ప్రభాకర్‌రెడ్డి, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, జితేంద్రగౌడ్, ఈరన్న, కందికుంట వెంకట ప్రసాద్, మాజీఎంపి నిమ్మల కిష్టప్ప,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తాడపత్రి టిడిపిఅభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డి, మడకశిర టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్, శింగనమల టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి,కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, నాయకులు శ్రీధర్ చౌదరి, గడ్డంసుబ్రహ్మణ్యం,విజయ్‌కుమార్,నరసనాయుడు,వెంకటశివుడు యాదవ్ తదితరులు హాజరయ్యారు.

# తక్షణమే పంటపరిహారం

>> గతంలో హెక్టారుకు రూ.12వేలు ఇవ్వగా దాన్ని రూ.18వేలు పెంచింది.దెబ్బతిన్న వర్షాధార పంటలకు హెక్టారుకు రూ.6800లు చొప్పున ఇస్తున్న పరిహారాన్ని రూ.8500లకు పెంచారు.నీటి పారుదల భూముల్లోని పంటలకు హెక్టారుకు రూ.13,500 చొప్పున చెల్లించిన పరిహారాన్ని రూ.17వేలకు పెంచారు.వరి,వేరు శనగ,పత్తి, చెరకు తదితర పంటలకు గతంలో హెక్టారుకు రూ.15 వేల చొప్పున ఇస్తుండగా దాన్ని రూ.17వేలకు పెంచారు.ఉద్యాన పంటలకు రూ.7500 నుంచి రూ.17వేలకు పెంచారు.మామిడి, నిమ్మజాతి తోటలకు రూ.20వేల నుంచి రూ.22,500ల చొప్పున మల్బరీకి రూ.4800 నుంచి రూ.6వేలకు పెంచి ఇవ్వాలని నిర్ణయించారన్నారు. ప్రభుత్వంపై భారంపడినప్పటికీ కష్టాల్లో ఉన్న రైతులకు ఎంత చేసినా తక్కువే అనే ఉద్దేశంతో పెట్టుబడి రాయితీని మరీ ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు.ఈ 57 నెలల్లో రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం వైఎస్సార్ పీఎం కిసాన్ సాయంగా మాత్రమే రూ.34,288 కోట్లు అందిస్తామన్నారు.2014-15 నుండి 2018-19 వరకు పెండింగ్ పెట్టిన బకాయిలతో సహా నేడు అందిస్తున్న రూ.215.98కోట్లతో కలిపి ఈ నెల 57 నెలల్లో వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు కింద 84.66లక్షల మంది రైతన్నలకు అందించిన వడ్డీ రాయితీ రూ.2,050.53 కోట్లు అని సీఎం జగన్ తెలిపారు.రైతులకు రుణాలందించే దిశలో ప్రభుత్వానికి సహాయం అందిస్తున్నామన్నారు.రూ.లక్షలోపు పంట రుణాలు తీసుకుని ఏడాది లోపు సమయానికి తిరిగి చెల్లించిన రైతులకు సున్నావడ్డీ పంట రుణాల పథకం కింద వడ్డీ రాయితీని ప్రభుత్వం అందిస్తోందన్నారు.మొత్తంగా వివిధ పథకాల కింద రైతు తమ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.1,84స567 కోట్లు అందించిందని వివరించారు.రైతుల కోసం అనేక సదుపాయాలు మన ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనం నుంచి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోందన్నారు.వ్యవసాయం,వ్యవసాయ ఆధారిత రంగాల్లో మనం అనుసరిస్తూ అనేక పథకాలు అమలు చేసాం మన్నారు. వ్యవసాయానుబంధిత సలహాలు, సూచనలు,ఫిర్యాదులకై 155251ని ఏర్పాటు చేసామన్నారు.వ్యవసాయ రంగంలో రైతులు రాష్ట్రానికి వెన్నముక.62 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు.10,778 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు.ఇప్పటి వరకు 53.53లక్షల కోట్లు రైతులకు రైతు భరోసా ఇచ్చాం.రైతు భరోసా కింద రూ.33,300 కోట్లు పంపిణీ.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నాం.

ఉచిత పంట బీమా కింద 54.75 లక్షల మంది రైతులకు రూ.7802 కోట్ల క్లెయిమ్‌లు.

మిచాంగ్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు రూ.347.55 కోట్లు విడుదల.జీఎస్‌డీపీలో వ్యవసాయం వాటా ఏపీలో 36 శాతం కాగా, జాతీయ సగటు 18 శాతమే.ఆక్వా రంగంలో రూ.50.30 కోట్లతో 35 ఆక్వాల్యాబ్‌లు ఏర్పాటు.ఆక్వా రైతులకు రూ.1.50 కే యూనిట్ విద్యుత్ సరఫరా.ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రతి కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తి లో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానంలో.వేటకు వెళ్లి మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల పరిహారం 20 వేల ఫిషింగ్ బోట్లకు డీజిల్ సబ్సిడీ కింద రూ.128 కోట్లు. 61 వేల మంది ఆక్వా రైతులకు విద్యుత్ ఛార్జీ రాయితీ రూ.3186కోట్లు.2.12 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్. రొయ్యల ఉత్పత్తిలో 75శాతం వాటాతో ఆక్వా హబ్ ఆఫ్ ఇండియా రైతుల ప్రయోజనంతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ఉద్యాన పంటల సాగులో మనం ఎంతో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఆహారశుద్ధి కేంద్రాలు అమలు చేస్తున్నామన్నారు.రైతుల విషయంలో మన ప్రభుత్వం స్థిరమైన నిర్ణయాలను చేస్తుందన్నారు.

# విజయ్‌కుమార్ అరెస్టును ఖండిస్తున్నాం: అచ్చెన్నాయుడు

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** పులివెందులలో ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తున్న తెలుగు యువత నాయకుడు అక్కులగారి విజయ్‌కుమార్‌రెడ్డి అరెస్టు దుర్మార్గం అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఖండించారు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినందుకు అతనిపై అక్రమ కేసులు బనాయించి పోలీసులతో అతన్ని వేధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే పోలీసులతో వేధింపులకు గురిచేయటం వైకాపా ప్రభుత్వానికి సర్వసాధారణమైపోయిందన్నారు.. తెగించి ప్రభుత్వాన్ని నిలదీసిన వారిపై అధికార పార్టీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఎన్నికలు అయ్యేలోపు ఇంకా ఎంతోమందిపై ఇలా అక్రమ కేసులు పెట్టి వేధిస్తారని, కార్యకర్తలెవ్వరూ భయపడకండిఅని, మీకు అండగా తెలుగుదేశం పార్టీ ఎపుడూ ఉంటుందని అచ్చెన్నాయుడు తెలిపారు.



సోమవారం మధ్యప్రదేశ్‌లోని గుణా జిల్లాలో భారత్‌జోడో యాత్రలో పాల్గొన్న రాహుల్

# మినహాయింపు లేదు

>> నేతృత్వంలోని ఐదుగురు సభ్యులధర్మాసనం విచారించింది. సభలో చేసే ప్రసంగాలు, అక్కడ వేసే ఓట్లపై ఎంపీలకు రాజ్యాంగపరమైన రక్షణ ఉటుందని పివి నరసింహారావు వర్సెస్ సిబిఐ కేసులో 1998లో ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ఇందుకోసం ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. తాజాగా విస్తృత ధర్మాసనం విచారణ జరిపి సోమవారం తీర్పు వెలువరించింది. అవినీతికి పార్లమెంటరీ అధికారాల ద్వారా రక్షణ ఉండదని కోర్టు ఈ సందర్భంగా వెల్లడించింది. 1998లో ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని 105, 194 అధికరణలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది. లంచం తీసుకోవడం అనే ఆరోపణలు ప్రజాజీవితంలో విశ్వసనీయతను దెబ్బతీస్తాయని తెలిపింది. 1993 జులైలో మాజీ ప్రధాని పివి ఉన్న మైనార్టీప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో ఓటువేసేందుకు లంచాలు తీసుకున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఆయన ప్రభుత్వానికి 265 ఓట్లు రావాల్సి ఉంది. అయితే కొందరు సొమ్ములు తీసుకుని ప్రభుత్వానికి ఓటువేసారన్న అభియోగాలపై జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రతినిధులు శిబుసోరెన్,సీతాసోరెన్ మరికొందరిపై సిబిఐ కేసులునమోదుచేసింది. 1998లో ఈకేసులో ఐదుగురుసభ్యుల ధర్మాసనం 3ః2 మెజార్టీతో తీర్పుఇచ్చింది. ఇలాంటి కేసుల్లో ఎంపిఎంఎల్మేలకు చట్టపరమైన రక్షణ ఉందని ఆనాడు స్పష్టంచేసిన సుప్రీం నేటికేసులో ఎంపిలు, ఎమ్మెల్యేలు ఏమీ అతీతులు కారని స్పష్టంచేసింది.

# నీలం జ్యూట్ మిల్లు మళ్లీ లాకౌట్

>> లాకౌట్‌ను వ్యతిరేకిస్తూ ఒక్కసారిగా కార్మికులంతా మిల్లు గేటు వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. లాకౌట్ ఎత్తి వేయాలని కార్మికులందరికీ పని కల్పించాలని యాజమాన్య దుర్మార్గ విధానాలు కార్మిక వ్యతిరేక చర్యలు విడనాడాలని నినాదాలు చేశారు. గత 35 సంవత్సరాలుగా మిల్లులో పని చేస్తున్న కార్మికులకు కనీసం మాటమాత్రంగా కూడా ప్రకటించకుండా కార్మికులతో కనీసం చర్చించకుండా ముందు సమాచారం ఇవ్వకుండా డ్యూటీలకు హాజరయ్యే కార్మికులను లాకౌట్ నోటీసుతో యాజమాన్యం విధులకు హాజరు కాకుండా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని మిల్లు కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమతో నీలం జ్యూట్ మిల్లు యాజమాన్యం కోట్లాది రూపాయలు లాభాలు ఆర్జించి ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా మిల్లును అక్రమంగా లాకౌట్ ప్రకటించడం దుర్మార్గమైన చర్య అని ఈ విధానంపై జిల్లా కలెక్టర్ కార్మికశాఖ అధికారులు జోక్యం చేసుకుని కార్మికులతో యాజమాన్యం చర్చించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడి అక్రమ లాకౌట్‌ను ఎత్తివేసి యధావిధిగా నీలం జ్యూట్ మిల్లును తెరిపించి కార్మికులందరికీ పని కల్పించాలని నీలంజ్యూట్ మిల్లు యాజమాన్యం మిల్లులో సాధారణ పరిస్థితులు కల్పించాలని పలువురు కార్మికులు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా పరిషత్ గ్రీవెన్స్‌కు హాజరై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.యాజమాన్యం విధించి అక్రమ లాకౌట్‌ను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీటూ నాయకులు అల్లు సత్యన్నారాయణ, పట్టణ నాయకులు ఆర్.ప్రకాష్, నీలం జ్యూట్ మిల్లు కార్మికసంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం.నాగేశ్వరరావు, సూరిబాబు, దంత అప్పలచారి, ఆర్.అప్పన్న, ఎస్.శిమ్మయ్య, వాసు, రాము, అప్పన్న, రాజు, చిన్నారావు తదితరులు ఉన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:04/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 936813
2nd Prize Rs.7000/- 64800
3rd Prize Rs.3500/-
14556 19278 27047 27904 53099
55349 58707 61334 66100 93853
4th Prize Rs.200/-
0195 1427 2314 3712 3934 4615 5731
6202 8971 9364
5th Prize Rs.100/-
0893 1803 3070 3118 3855 4157 7270
7277 8717 9703
6th Prize Rs.50/-
0236 1590 3375 4599 6242 7585 8696
0263 1678 3416 4716 6276 7621 9214
0327 1736 3473 4730 6380 7677 9239
0443 1754 3492 5102 6405 7725 9275
0495 1872 3543 5147 6419 7768 9482
0656 1970 3560 5283 6448 7826 9597
0876 2011 3729 5375 6555 7912 9665
0894 2030 4029 5438 6557 7959 9952
1102 2169 4080 5647 6648 8015 9965
1105 2453 4100 5681 6651 8040 9993
1211 2464 4126 5694 6935 8101
1270 2640 4353 5783 7430 8107
1354 2776 4410 5827 7434 8283
1534 2811 4551 6039 7520 8633
1560 3056 4588 6209 7540 8665

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 328738
2nd Prize Rs.7000/- 35944
3rd Prize Rs.3500/-
14121 21775 23522 25369 38043
39354 76883 84581 96009 99281
4th Prize Rs.200/-
1809 2653 3152 3425 3733 4888 7168
8050 8181 9498
5th Prize Rs.100/-
0894 1240 1876 2673 2895 3177 3810
5042 5180 9179
6th Prize Rs.50/-
0147 1571 3079 4444 6261 7229 8767
0150 1831 3102 4445 6289 7324 8772
0152 1868 3147 4462 6378 7411 9057
0234 1905 3244 4663 6463 7483 9290
0446 2167 3322 4724 6496 7503 9398
0594 2285 3555 4909 6539 7555 9403
0606 2320 3644 5017 6618 7801 9410
0723 2415 3649 5043 6730 7867 9456
0724 2480 3693 5101 6734 7883 9729
0843 2513 3703 5300 6859 8046 9990
0941 2545 3716 5326 6865 8414
0945 2746 3903 5504 6880 8435
1016 2778 4228 5526 6966 8604
1041 2907 4341 5903 6978 8646
1158 3055 4414 6017 7051 8651

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:04/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 699500
2nd Prize Rs.7000/- 59842
3rd Prize Rs.3500/-
01387 24322 32634 38083 39735
54354 74453 77787 88469 89077
4th Prize Rs.200/-
0818 0839 0941 3099 4775 5195 5999
6209 6672 7392
5th Prize Rs.100/-
0373 0768 0835 2881 4580 5504 7343
7423 8552 8611
6th Prize Rs.50/-
0140 1885 3553 5086 7311 8416 9173
0268 1921 3708 5140 7368 8465 9210
0537 2011 3731 5239 7437 8503 9267
0564 2335 3810 5335 7459 8504 9295
0701 2341 3835 5464 7495 8521 9438
0902 2380 4061 5480 7614 8564 9474
0911 2574 4269 5570 7626 8599 9580
0957 2581 4327 5745 7805 8632 9621
0978 2688 4643 5850 7870 8698 9653
0979 2749 4810 6465 8009 8817 9787
1358 2886 4896 6492 8035 8839
1452 2908 4904 6594 8233 8931
1506 3219 4957 6668 8260 9076
1562 3432 4959 6967 8321 9118
1732 3473 4985 7140 8350 9157

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 471999
2nd Prize Rs.7000/- 68742
3rd Prize Rs.3500/-
23185 27524 29163 30686 31266
32102 41739 50234 70074 74424
4th Prize Rs.200/-
0552 0891 4280 4589 4621 6886 7355
7653 9373 9964
5th Prize Rs.100/-
2553 3738 4133 5091 5893 6378 6555
7620 7760 9161
6th Prize Rs.50/-
0292 1402 3147 4453 6199 7884 9225
0470 1486 3212 4648 6320 8056 9285
0586 1521 3292 4760 6612 8070 9294
0698 1532 3415 4766 6635 8139 9407
0722 1804 3434 4809 7137 8173 9435
0751 1831 3456 5018 7196 8311 9506
0871 1837 3500 5457 7286 8387 9582
0973 1953 3594 5476 7395 8407 9649
0980 2530 3599 5565 7456 8547 9701
1049 2604 3802 5613 7465 8623 9912
1087 2947 3812 5847 7603 8937
1164 2991 3921 5927 7639 8953
1303 3100 4014 6060 7677 9041
1322 3118 4156 6097 7685 9107
1324 3146 4274 6190 7728 9152

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:04/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 126191
2nd Prize Rs.7000/- 09894
3rd Prize Rs.3500/-
02343 11311 17024 47558 54462
56241 64759 73460 76548 82719
4th Prize Rs.200/-
1111 1283 1563 1572 2039 2317 3323
4000 9292 9577
5th Prize Rs.100/-
0660 3316 3510 4620 5129 5178 5823
6642 6789 6811
6th Prize Rs.50/-
0459 2086 3194 4463 6133 7284 8704
0619 2214 3483 4586 6193 7578 8723
0670 2326 3634 4635 6341 7720 9167
0701 2355 3758 4687 6527 7729 9229
0727 2560 3812 4693 6595 7747 9312
0799 2651 3878 4694 6730 7782 9363
0922 2775 3893 4999 6775 7846 9513
0952 2794 3905 5006 6822 7974 9565
1016 2859 3910 5141 6953 7975 9833
1037 2947 3995 5233 7032 8013 9851
1162 3071 4007 5260 7050 8078
1299 3120 4049 5304 7078 8130
1715 3126 4156 5584 7138 8369
1931 3174 4398 5756 7188 8601
2014 3177 4433 6014 7255 8667

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 742699
2nd Prize Rs.7000/- 16233
3rd Prize Rs.3500/-
16669 17565 18529 34894 37572
41087 44478 54027 87348 98814
4th Prize Rs.200/-
0135 0152 0750 1516 3765 4078 4691
5156 5328 9148
5th Prize Rs.100/-
0782 2540 3678 7300 7622 8016 8229
8304 9692 9992
6th Prize Rs.50/-
0187 1291 3247 4306 5855 7110 9014
0302 1417 3254 4335 5965 7314 9150
0483 1552 3379 4466 5978 7467 9209
0742 1744 3428 4470 6038 7871 9247
0755 1842 3436 4602 6050 8040 9399
0867 1902 3438 4614 6119 8121 9450
0959 2233 3778 4631 6253 8282 9577
1004 2484 3832 5107 6282 8389 9769
1006 2491 3894 5115 6341 8473 9846
1024 2646 3965 5183 6353 8492 9906
1033 2801 4093 5415 6422 8598
1118 2803 4119 5470 6463 8693
1210 3135 4173 5650 6583 8763
1232 3188 4195 5679 6867 8841
1251 3226 4246 5818 7048 8975

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:04/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 786290
2nd Prize Rs.7000/- 66822
3rd Prize Rs.3500/-
04227 17954 48615 54341 61632
69350 71551 77921 89302 99169
4th Prize Rs.200/-
0812 1969 3592 3894 4994 7237 7958
8376 8975 9462
5th Prize Rs.100/-
0307 1282 2239 2581 3779 4713 4979
5948 8418 9352
6th Prize Rs.50/-
0038 1858 3648 4651 6146 7506 8921
0124 1942 3688 4797 6149 7628 8976
0356 1998 3723 4931 6194 7786 9059
0453 2306 3794 5032 6235 7810 9076
0473 2313 3800 5284 6278 7937 9267
0509 2445 3833 5396 6341 8014 9354
0701 2567 3997 5462 6444 8146 9629
0738 2820 4147 5464 6470 8283 9643
1026 2958 4193 5496 6549 8297 9671
1119 3008 4217 5583 6569 8385 9935
1183 3068 4252 5762 6592 8410
1252 3149 4303 5797 6761 8601
1637 3305 4443 5808 6997 8659
1726 3425 4491 5926 7350 8670
1795 3515 4537 5950 7450 8864

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 564436
2nd Prize Rs.7000/- 30454
3rd Prize Rs.3500/-
04489 14581 14890 25990 39448
55091 64955 67782 70900 90220
4th Prize Rs.200/-
0139 0332 0691 2284 3042 3175 4541
7183 8369 8475
5th Prize Rs.100/-
0248 0558 0862 1171 3262 3586 5186
8367 8691 9443
6th Prize Rs.50/-
0011 1335 3021 4364 5795 6729 8812
0205 1429 3058 4425 5867 6939 8856
0390 1617 3123 4449 5923 7252 8873
0465 1807 3253 4458 6041 7434 8962
0470 1895 3407 4543 6127 7471 8969
0492 1981 3481 4650 6151 7540 9314
0636 2123 3596 4712 6225 7767 9462
0819 2237 3638 4766 6229 8007 9582
0889 2403 3776 4829 6230 8047 9845
1002 2471 3794 4962 6243 8194 9955
1003 2586 3906 4985 6421 8544
1055 2742 4071 5164 6533 8566
1169 2862 4080 5291 6558 8734
1195 2902 4257 5343 6585 8774
1314 3008 4268 5592 6628 8811

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:04/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 837287
2nd Prize Rs.7000/- 24558
3rd Prize Rs.3500/-
08553 17935 26269 37160 37988
69007 83025 86573 94129 95526
4th Prize Rs.200/-
0014 0971 3440 3520 4631 6985 7092
8079 9314 9528
5th Prize Rs.100/-
0986 2368 2843 5647 5705 6329 6847
7240 9529 9892
6th Prize Rs.50/-
0056 2011 3370 5598 7000 8398 9618
0099 2066 3423 5666 7021 8493 9638
0152 2067 3621 5747 7109 8586 9704
0178 2268 3697 5847 7200 8745 9730
0311 2392 3884 5948 7201 8895 9794
0418 2410 4270 6108 7220 8910 9817
0546 2491 4336 6218 7277 8946 9872
0607 2521 4339 6234 7371 9093 9917
0915 2548 4609 6236 7424 9107 9934
1117 2602 4778 6351 7483 9189 9958
1140 2750 4791 6418 7713 9219
1368 2810 4806 6455 7949 9268
1646 2840 5401 6564 8034 9483
1947 2979 5410 6810 8052 9534
1950 3227 5440 6920 8188 9554

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 247545
2nd Prize Rs.7000/- 65186
3rd Prize Rs.3500/-
13514 14961 19903 41924 54403
54687 55614 80007 82873 94938
4th Prize Rs.200/-
0369 2719 3307 3314 4119 4378 5601
7228 7906 9534
5th Prize Rs.100/-
0312 0614 1047 1743 2932 3464 5181
6232 6631 9110
6th Prize Rs.50/-
0229 1371 2630 3924 5426 7355 8886
0268 1613 2699 3954 5447 7498 8965
0335 1641 2778 4331 5745 7538 8982
0371 1662 2876 4372 6003 7758 9269
0409 1772 2900 4590 6030 7769 9520
0479 1800 2981 4764 6078 7865 9584
0571 1859 2986 4802 6234 8068 9673
0693 1908 3172 4893 6433 8244 9753
0835 2000 3383 5021 6473 8307 9875
1053 2126 3490 5207 6585 8349 9904
1057 2260 3509 5270 6692 8369
1115 2297 3544 5272 7080 8406
1283 2327 3820 5287 7174 8639
1299 2365 3842 5290 7198 8842
1336 2518 3888 5327 7243 8867

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:04/03/24

DAY - SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 598659
2nd Prize Rs.7000/- 87835
3rd Prize Rs.3500/-
19346 19748 21225 32139 32670
43701 54390 65219 65453 76716
4th Prize Rs.200/-
0045 0177 0330 2726 3750 4148 5493
6519 6681 9539
5th Prize Rs.100/-
0775 1769 3004 3050 4893 5586 7347
7698 8256 8282
6th Prize Rs.50/-
0010 1484 2936 4430 6209 7771 9650
0064 1881 2998 4437 6344 7811 9670
0158 1972 3036 4519 6449 7846 9681
0168 2011 3136 4765 6529 7867 9687
0401 2018 3507 4869 6561 7873 9729
0433 2117 3542 4942 6712 7949 9784
0516 2154 3869 4955 6879 8423 9792
0562 2199 3969 5041 6949 8734 9814
0576 2376 4021 5083 6955 8775 9840
0661 2387 4196 5206 7063 8964 9857
0731 2454 4281 5266 7126 8989
0993 2550 4286 5459 7165 9217
1021 2761 4335 5968 7273 9274
1152 2805 4399 6039 7322 9585
1221 2910 4420 6119 7391 9649

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 153302
2nd Prize Rs.7000/- 53137
3rd Prize Rs.3500/-
18269 18932 29262 31621 42603
53715 64104 75723 86466 97439
4th Prize Rs.200/-
2039 3898 4188 4725 5222 5757 7222
7764 8325 8510
5th Prize Rs.100/-
1112 1117 1200 4896 5256 5323 5827
6919 7498 7578
6th Prize Rs.50/-
0031 2095 3832 5051 6437 7507 9111
0059 2312 3863 5146 6543 7685 9148
0286 2370 3915 5250 6598 7701 9256
0321 2390 3949 5276 6626 8034 9277
0629 2623 4067 5298 6734 8077 9333
0670 2744 4235 5374 6755 8112 9435
0749 2804 4427 5379 6860 8219 9564
0996 3228 4566 5479 6973 8301 9691
1198 3292 4594 5569 7005 8372 9926
1261 3472 4635 5663 7009 8502 9979
1546 3522 4700 5773 7045 8527
1613 3607 4788 5965 7047 8835
1619 3695 4815 6260 7103 8836
1677 3736 4834 6276 7119 8915
1967 3809 5007 6433 7302 9107

# సంక్షేమ పథకాల అమలుతో ఏపీకి అప్పులు: కాగ్!

**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:**సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా ఏపీ అప్పులు అయిందన్న విషయాన్ని కాగ్ నివేదిక మరో సారి వెల్లడిచేసింది.సంక్షేమ పథకాల కోసం సీఎం జగన్ రూ.వేల కోట్లు లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో వేస్తున్నారని,దీని వలన ఆర్దికంగా ప్రభుత్వం ఇబ్బందులు పడుతున్నట్లు కాగ్ నివేదికలో పేర్కొంది. సంక్షేమ పథకాలుకు సీఎం జగన్ ప్రభుత్వం లబ్దిదారుల ఖాతాల్లో ఎప్పటికప్పుడు డబ్బు వేస్తున్నప్పటికి అప్పులు తెచ్చి వేస్తున్నారంటున్నారు.సంక్షేమ పథకాలు అభివృద్ధికి చేస్తున్నా ఖర్చులు రాష్ట్ర ఆదాయం, కేంద్రంగ్రాంట్లు సరిపోకవచ్చునని కాగ్ అభిప్రాయం వ్యక్తం చేసింది.ఆయా పథకాల అమలు కోసం కేంద్రంతో పాటు ఇతర సంస్థల నుంచి ప్రభుత్వం ప్రతి నెలా అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్పష్టం చేసింది.2022-23 మధ్య ఓడి( ఓవర్ డ్రాఫ్ట్) కింద ఏపీ ప్రభుత్వం రూ.57,066 కోట్లు అప్పులు తీసుకుందని తన నివేదికలో కాగ్ వెల్లడించింది.కాగ్ ఏపీ సంక్షేమ పథకాలు అమలు కారణంగానే అప్పులు చేస్తోందనే అభిప్రాయాన్ని కాగ్ వ్యక్తం చేసింది.ఈ క్రమంలో జగన్ సంక్షేమ పథకాలుఅమలు కారణంగా రాష్ట్రం ఆర్దిక ఇబ్బం దులు ఎదుర్కొంటుందని విపక్షాలు తీవ్రవిమర్శలు చేస్తూ వస్తున్నాయి.ఈ క్రమంలో కాగ్ నివేదికను వారుప్రస్తావిస్తూ ప్రభుత్వంపై విరుచుకుని పడు తున్నారు. అయితే కాగ్ నివేదికంశాలు పూర్తిస్దాయిలో అందుబాటులోకి రాలేదు.

# హైతీలో అత్యవసర పరిస్థితి విధింపు!

**పోర్ట్ ఔ ప్రిన్స్,మార్చి4:** హైతీలో సాయుధ ముఠాలు చెలరేగిపోయాయి. వారిని అదుపు చేయడం కోసం దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. కరెనియన్ దేశమైన హైతీలో 72 గంటలపాటు అత్యవసర పరిస్థితిని విధించారు. రాత్రివేళల్లో కర్ఫ్యూ అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పోర్ట్ ఔ ప్రిన్స్ జైలు నుంచి నిన్న వేలసంఖ్యలో కరడు గట్టిన నేరగాళ్లు పారిపోయారు. ఇప్పటి వరకు అక్కడ జరిగిన ఘర్షణల్లో 12 మంది మృతి చెందగా 4,000 మంది ఖైదీలు ఉడాయించారు. వీరిని గుర్తించి అదుపులోకి తీసుకోవడానికే ఈ చర్యలు చేపట్టారు. 2021లో దేశాధ్యక్షుడు జువెనల్ మోయిసె హంతకులు కూడా ఇదే జైలులో ఉన్నారు. వారు తప్పించుకొన్నారా లేదా అనే విషయంపై స్పష్టత లేదు.ప్రధాని హెన్రీ రాజీనామా చేయాల్సిందేని అక్కడి సాయుధ మూలక నాయకులు డిమాండ్ చేస్తున్నారు.స్థానిక గ్రూపులను సమన్వయం చేసు కొంటూ బార్బెక్యూ అనే నేరగాడు ఈదాదులు చేపట్టాడు.ప్రస్తుతంఆ గ్రూపులురాజధానిని 80 శాతంతమ ఆధీనంలోకి తీసుకొన్నాయి.

## వారం - వర్జ్యం

తేది: 05-03-2024,మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
నవమి ఉ 8:05 , మూల సా 3:59
వ,తె 01:08 -2:39, దు:ఉ 08:54 - 09:41
2) రా 11:07-11:54,
శుభసమయం – లేదు
రాహుకాలం - మ . 03:00-4:30 వరకు

# బిసిల సమగ్రాభివృద్ధే లక్ష్యం

>> జరగనున్న 'జయహో బీసీ'సదస్సును విజయవంతం చేయాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

**బీసిలకు న్యాయం జరగాలి: 'యనమల'**

తెదేపాసీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ, సమాజంలో బీసీల స్థానం, నేటితరుణంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు.. భారత రాజ్యాంగ లక్ష్యాల్లో ఒకటైన సామాజిక న్యాయం ఇంకా పూర్తిస్థాయిలో వారికి అందించాల్సి ఉందని అన్నారు నేటి టెక్నాలజీ యుగంలో ఎక్కువుగా చేతివృత్తులపై ఆధారపడే బీసీలు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటికి తగు పరిష్కారాలు చూపించాలని ఆయన అన్నారు. బీసీల సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం రాజకీయ సాధికారత, అధికారంలో భాగస్వామ్యం, ఆర్థిక పరిపుష్టి వీలైనంత త్వరలో తగుస్థాయిలో కల్పించాలని రామకృష్ణుడు అన్నారు. దేశంలో అమలులో ఉన్న ఆర్థిక విధానాలతో అసమానతలు పెరుగుతున్నాయి, దీనివలన బీసీలు ఎక్కువగా నష్టపోతున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.. పెరుగుతున్న అవసరాన్ని వివరించారు. వెనుకబడిన తరగతులవారికి ఆర్థిక స్థితిగతులను ప్రాధాన్యతాక్రమంలోవీలైనంత త్వరలో మెరుగుపరచాలని, అపుడే వారు రాజకీయాల్లో మరింత క్రియాశీలకం కాగలరని అన్నారు.. టెక్నాలజీ విస్తరణతో సంప్రదాయ చేతివృత్తులవారు ఉపాధి కోల్పోతున్నారని, దీనికి గతు పరిష్కార మార్గాలు కనుగొనాలని ఆయన సూచించారు.

**వివరణాత్మక 'బీసీ డిక్లరేషన్':**

పలు కులాలతో రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతులవారి సమగ్ర ప్రగతి కోసం దారులు చూపే బీసీ డిక్లరేషన్ సుదీర్ఘంగా ఉండవచ్చని యనమల తెలిపారు.. వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత కోసం రానున్న ఎన్నికల తర్వాత ఏర్పడనున్న తెదేపా-జనసేన కూటమి చేపట్టే సమగ్రచర్యల వివరాలు అందులో ఉంటాయని తెలిపారు.

**బీసీ కులగణన అత్యవసరం:**

1931లో బ్రిటీషు పాలకులు దేశంలోమొదటి జనగణనను చేపట్టినా, స్వాతంత్ర్యానంతరం బీసీల కులగణన కోసం పలు డిమాండ్లు వచ్చినా కొన్ని కారణాలతో అది జరగలేదని, ఇపుడు జరగాల్సిన తరుణం వచ్చిందని అన్నారు. ఈ అంశానికి తెదేపా ప్రాధాన్యత ఇస్తుందని యనమల పేర్కొన్నారు.

**బీసీలకు జగన్‌రెడ్డి మోసం:**

వైకాపా సిఎం జగన్‌రెడ్డి పాలనలో బీసీలు అన్నివిధాలుగా నష్టపోయారంటూ, బీసీ రిజర్వేషన్ల పట్ల జగన్‌రెరడ్డి వైఖరిని యనమల ఎత్తిచూపారు.. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్‌ను 24 శాతం నుంచి అప్పట్లో సిఎం చంద్రబాబునాయుడు 34 శాతానికి పెంచగా, దాన్ని జగన్‌రెడ్డి 24శాతానికి కుదించి బీసీల రాజకీయ సాధికారతకు తూట్లు పొడిచారని యనమల ఆగ్రహం వ్యక్తం చేశారు.. మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదు అన్న నియమాన్ని కేంద్ర ప్రభుత్వం ద్వారా సవరించేందుకు జగన్‌రెడ్డి చర్యలు చేపట్టలేదని ఎత్తిచూపారు.

**బీసీ డిక్లరేషన్ అంశాలు ఇవి:**

మంగళవారం విడుదల కానున్న బీసీ డిక్లరేషన్‌లో కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చేపట్టాల్సిన అంశాలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో అమలుచేయాల్సిన నిర్ణయాలు, వివిధ బీసీ కులాలవారీగా అందించాల్సిన మద్దతుకు సంబంధించిన వివరాలు ఉంటాయని తెదేపా బీసీ సాధికారత కమిటీ చైర్మన్ కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రస్తుతం రాజకీయ, సామాజిక, ఆర్థిక వ్యవస్థలో బీసలు ఎదుర్కొంటునన సమస్యలు, కులాలవారీగా ప్రజల ఆశలు, ఆకాంక్షలకు సంబంధించి విస్తృత చర్చ జరిగింది.. వీటి ఆధారంగా రూపొందించబడి మంగళవారం విడుదల కానున్న 'బీసీ డిక్లరేషన్' రాష్ట్రంలో వెనుకబడిన తరగతులవారికి సమగ్ర వికాసం దిశలో కొత్త అధ్యాయానికి తెరతీస్తుందని సదస్సులో పాల్గొన్న నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.

## వార్తాఫలం

**మేషం**:అనుకున్న కార్యక్రమంలో పురోగతి సాధిస్తారు . పోటీ పరీక్షలో విజయం .

**వృషభ**:ముఖ్యమైన పనులు ప్రయాసమీద పూర్తి చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం**:ప్రయోజనకరమైన పనులు సాఫీగా సాగుతాయి.ఆర్థిక సహాయం చేస్తారు .

**కర్కాటకం**: దూరపు బంధువులను చేరా తీస్తారు. గోశాలలో గరిక దానం చేయండి.

**సింహం**: వాక్ చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుంటారు . ఋణ వత్తిడి పెరుగుతుంది.

**కన్య**: శారీరిక శ్రమ పెరుగుతుంది . స్వల్పమైన అనారోగ్యం .

**తుల** : మీ గురించి చెడుగా ప్రచారం చేసే వారు బంగపడతారు . ధన లాభం.

**వృశ్చికం**:ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి . వస్త్ర లాభం.

**ధనుస్సు**: లాటరి, చిట్లకు దూరంగా ఉండటం మంచిది. ఇల్లు మారతారు .

**మకరం** :మీకు సంబంధం లేని సమస్యలో చిక్కుకుంటారు. అప్పు తీసుకోవద్దు.

**కుంభం**:కొంత మందిని చేరదిస్తారు. శుభ వార్త వింటారు .

**మీనం** :ఆర్థిక వ్యవహారాలు పరిరక్షించుకోవడం కష్టం అవుతుంది .

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అంగరంగవైభవంగా శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణం

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం



శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణ దృశ్యం

**శ్రీకాళహస్తి, మార్చి 3 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో సోమవారం స్వామి ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ధ్వజారోహణం సోమవారం రావటంతో భక్తుల తాకిడి అధికంగా కనబడింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు విశేష సంఖ్యలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు ప్రయత్నించారు. ప్రతి ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలు 13రోజుల పాటు జరుగుతాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం పట్టణంలో పంచమూర్తుల ఉత్సవం సాగింది. ఈ ఉత్సవంలో భోళాశంకరుడు శ్రీకాళహస్తీశ్వరుడు సోమా స్కంద మూర్తిగా (గంగాదేవి సమేతుడై) దేవేరి పార్వతి దేవి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారుగా పురప్రదర్శన జరిపిన తరువాత ఆలయంలో స్వామి వారి గర్భగుడి ఎదురుగా పంచమూర్తుల్ని నాలుగుదిక్కుల్లో ప్రతిష్టించారు. వెండిపల్లకిలో భోళాశంకరుని, దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని పడమటి ఉత్తరాభిముఖులై ప్రతిష్టించగా ఎదురుగా ధ్వజస్థంభం తూర్పు అభిముఖంగా దర్శన మిచ్చింది. అలాగే ఉత్తరాభిముఖంగా వల్లదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని దక్షిణాభిముఖంగా వినాయకుని ప్రతిష్టించారు. వేదపండితులు వేదమంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ ప్రధానాచార్యులు ఎస్ఎంకె స్వామినాధన్, ఎస్ఎంకె అర్చితా గురుకుల్ శాస్త్రోక్తంగా హోమాలు, కలశాల్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజస్థంభంపై భక్తులు సమర్పించిన చీరల్ని అధిరోహించారు. ఈ ఏడాది మూడువేలకు పైగా చీరల్ని భక్తులు సమర్పించారు. ధ్వజా రోహణం కార్యక్ర మాల్లో ఆలయ ఇఇ వి.యస్ నాగేశ్వరరావు దంపతులు, బోర్డు మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, డెప్యూటీ ఇఓ ఏకాంబరం, ఎసి మల్లి కార్జున్ ప్రసాద్, ఆలయ ఎఇఓలు ధనపాల్, సతీష్ మాలిక్, లోకేష్‌రెడ్డి, విజయసారధి, నాగభూషణం, టెంపుల్ ఇన్స్ పెక్టర్ హరియాదవ్, తదితరులు పాల్గొన్నారు. అర్చకులు వేదపండితులకు ఆలయ మర్యాదలతో 16మూరల పంచెలను అందించారు. ధ్వజా రోహణకు పట్టణానికి చెందిన మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఏర్పాట్లను ఇఇ నూకారత్నం డిఇఇ శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో టెంపుల్ ఇన్స్ పెక్టర్లు హరియాదవ్, నాగభూషణం, సతీ ష్‌మాలిక్‌లు పర్య వేక్షించారు.

**పట్టణంలో స్వామి అమ్మ వార్ల ఊరే గింపు:** శ్రీకా ళహస్తీ శ్వరాలయంలో ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మో త్సవా ల్లో శివయ్య మొదటి పూ జలు తన భక్తుడు భక్త కన్నప్పకు అం దించి రెండవ పూజలను తాను అందు కు న్నా రు. ఈ సందర్భంగా స్వామి ధ్వజారోహణం తరువాత పంచమూర్తుల్ని పట్టణం ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమాల్ని టెంపుల్ ఇన్స్ పెక్టర్లు హరియాదవ్, నాగభూషణం పర్య వేక్షించారు. ఉత్సవాల ముందు సంప్రదాయ నృత్యాలు కోలాటాలు భక్తుల్ని ఆకట్టు కుంటున్నాయి.

# వెబ్‌సైట్‌లో టెన్త్ విద్యార్థులకు హాల్ టిక్కెట్లు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల హాల్ టిక్కెట్లును పరీక్షల నిర్వాహణ విభాగం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. సోమవారం మధ్యాహ్నం 12గంటల నుంచి పాఠశాలల లాగిన్‌తో పాటు విద్యార్థులే నేరుగా డౌన్‌లోడ్ చేసుకోనే అవకాశాన్ని కల్పించారు. పరీక్షల ఈ నెల 18 నుంచి 30వ తేది వరకు జరుగనున్నాయి. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసు కొనేందుకు విద్యార్థి పేరు, జిల్లా పేరు, పాఠశాల పేరు, పుట్టిన తేది వివరాలను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.బిఎస్ఇ. ఎపీ.ఐఎన్ (ఆంగ్లంలో)అనే వెబ్‌సైట్ ద్వారా విద్యార్దులు హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. వెబ్‌సైట్‌లోకి వెళ్ళిన తరువాత హోమ్ పేజీలో ఎపీ ఎస్ ఎస్‌సి(ఆంగ్లంలో) టికెట్లు డౌన్‌లోడ్ లింకుపై క్లిక్ చేయాల్సి ఉంటుంది. అక్కడ అడిగిన అన్ని వివరాలను ఎంటర్ చేసి సబ్మిట్ చేయాలి. హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకుని ప్రింటవుట్ తీసి భద్రపరుచుకోవాల్సి ఉంటుందని టెన్త్ పరీక్షల నిర్వాహణ విభాగం అధికారి దేవానంద్‌రెడ్డి తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 6,232,092 మంది రెగ్యూలర్ విద్యార్దులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారు. వీరిలో 3,17చ939 మంది బాలురు, 3,05,153 మంది బాలికలున్నారు. గత ఏడాది టెన్ తప్పి మళ్ళీ రాసున్న వారు 1,02,528 మంది రెగ్యూలర్ పరీక్షలు రాయనున్నారు. ఈ విద్యా సంవత్సరంలో మొత్తంగా 7,25,620మంది పరీక్షలకు హాజరుకానున్నారు.

# తిరుమల సమాచారం



## కల్యాణ వెంకన్నకు తిరుమలేశుని లక్ష్మీకాసుల హారం

### - శోభాయాత్రగా భక్తితో సమర్పణ

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం రాత్రి నిర్వహించిన గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు లక్ష్మీకాసులహారాన్ని ఊరేగింపుగా తీసుకెళ్ళారు. తిరుమల శ్రీవేంకటేశ్వరునికి లక్ష్మీకాసుల హారం ఎంతో విలువైనది...విశిష్టమైంది. ఈ లక్ష్మీకాసుల హారం స్వామివారికి ఏడాదిలో జరిగే బ్రహ్మోత్సవాలలో ఐదవరోజురాత్రి గరుడ వాహనసేవలో అలంకరింపజేస్తారు. ఈ హారాన్ని టిటిడికి అనుబంధంగా ఉన్న అన్ని ఆలయాల్లోనూ గరుడసేవ రోజు స్వామివారికి అలంకరింపజేయడం ఆనవాయితీ. సోమవారం రాత్రి శ్రీనివాసమంగాపురంలో జరిగిన గరుడసేవలో కల్యాణవెంకన్నకు లక్ష్మీకాసుల హారాన్ని అలంకరించేందుకు ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద నుండి ఊరేగింపుగా మంగళవాయిద్యాల నడుమ, ఛత్రచామరలతో అత్యంత భక్తిశ్రద్దలతో తీసుకెళ్ళారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, తిరుమల ఆలయ పేష్కార్ శ్రీహరి తిరుమల ఆలయం నుండి ఈ లక్ష్మీకాసుల హారాన్ని తిరుపతికి చేర్చారు. ఇక్కడ నుండి ఆలయ ప్రత్యేకశ్రేణి డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, ఆలయ సూపరింటెండెంట్ చెంగల్‌రాయలు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు శ్రీనివాస మంగాపురం తీసుకెళ్ళి స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు గోవిందనామస్మరణ చేసుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

### కర్ణాటక మంత్రి రామలింగారెడ్డి



**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు, కర్నాకటవాసులు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు కర్నాటక మంత్రి రామలింగారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రూ.లక్ష విలువైన ఫోన్ తిరిగిచ్చేసిన టిటిడి సిబ్బంది నిజాయితీ

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనానంతరం అన్నప్రసాదం స్వీకరించిన హర్యానారాష్ట్ర భక్తులు హడావిడిలో వారి చేతిలోని విలువైన సెల్‌ఫోన్‌ను మరచి పోయారు. అన్నప్రసాదం స్వీకరించిన తరువాత వెలుపలకు వెళ్ళడంతో అక్కడే ఉన్న సిబ్బంది పి.వెంకటరమణ 1.20లక్షలు విలువైన సెల్‌ఫోన్‌ను గుర్తించారు. వెంటనే ప్రసాం సాధనం ద్వారా సమాచారం అందించి భక్తులకు అందజేయడంతో సంతోషం వ్యక్తం చేశారు.



# పిల్లల కోసం 'భారత రాజ్యాంగ ప్రవేశిక'

## ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి

**సచివాలయం. మార్చి 4. ప్రభాతవార్త.** శాసనమండలి సభ్యులు కెఎస్.లక్ష్మణరావు ప్రచు రించిన బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక అనే పుస్తకాన్ని సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్.జవహర్‌రెడ్డి ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ ప్రవేశిక విశిష్టతపై బాలబలికల్లో అవగాహన కల్పించేందుకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రచురించగా దానిని ఎంఎల్సి లక్ష్మణరావు ఆద్వర్యంలో తిరిగి ప్రచురించగా దానిని సిఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్సి లక్ష్మణరావుని ప్రత్యేకంగా సిఎస్ అభినందించారు. సిఎస్ మాట్లాడుతూ విద్యార్దులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. రాజ్యాంగ ప్రవేశికలో పొందు పరిచిన పలు ముఖ్యంశాలను ఈ పుస్తకంలో పొందుపరిచారన్నారు. మన రాజ్యాంగ ప్రవేశికలో పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచనల్లోను, భావప్రకటనల్లోను, విశ్వాసంలోను, నమ్మకంలోను, ఆరాధనల్లోను, స్వేచ ్ఛల్లోను, అవకాశల్లోను, సమానత్వాని ్న చేకూర్చడానికి, అందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను, సంరక్షిస్తూ, సౌభ్రాతృ త్వాన్ని పెంపొందించడానికి 1949, నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్‌లో తీర్మాణం చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నామని రాజ్యాంగ ప్రవేశికలో పొందుపర్చడం జరిగిందని సిఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. ఈ పుస్తకంలో మన జాతీయ గీతం జనగన మన, జాతీయ చిహ్నం, జాతీయ పతాకం, మన జాతీయ జంతువు, జాతీయ పక్షి,

జాతీయ పుష్పం వంటివి చిత్రాలతో సహ ఉదహరించి ఈ పుస్తకంలో పొందుపరా ్చరని సిఎస్ పేర్కొన్నారు. శాసనమండలి సభ్యులు కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులో కి వచ్చి 74 ఏళ్ళు పూర్తి చేసుకొని 75వ వసంతంలోకి అడుగుడిన సందర్భంగా బాల బాలికల్లో మన రాజ్యాంగ ప్రవేశిక గొప్పదనాన్ని తెలియజేసి వారిలో రాజ్యా ంగం పట్ల అవ గాహనను పెంపొందించే లక్ష్యంతో ఈ బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక అనే పుస ్తకాన్ని రచించి ప్రచురించడం జరిగిందన్నారు. భిన్నత్వా నికి నిలయమైన భారతదేశం ఏకత ్వంలో కొన సాగడానికి రాజ్యాంగం దోహదపడిందన్నారు. భారత రాజ్యాంగ లక్ష్యాలను పరిరక్షించు కోవాలసిన భాద్యత అందరిపైనా ఉందన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి.. సంక్షేమం సాధ్యం



ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

## - కుప్పంలో లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు కృషి !

### ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మార్చి 4 ప్రభాతవార్త** తెదేపా అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం కుప్పం, గుడుపల్లె మండలాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలను నేరుగా కలిసి గతంలో చంద్రబాబు పాలనలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. తెదేపా, జనసేన ప్రభుత్వం అధికారంలో రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పేరిట చదివే ప్రతి పిల్లాడికి 15వేలు, 18-59ఏళ్ల మహిళలకు ప్రతినెలా రూ 1500లు, ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు ఏటా రూ 20వేల సాయం, నిరుద్యోగ యువతకు ప్రతినెలా 3వేల నిరుద్యోగ భృతితో పాటు ఏటా నాలుగు లక్షల ఉద్యోగాలు ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్లలో కలి ్పంచడం జరుగు తుందన్నారు. 2014-19మధ్య కాలంలో ఒక్క కుప్పం నియోజకవర్గంలోనే దాదాపు రెండువేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిం దన్నారు. మరలా చంద్రబాబు సిఎం కాగానే గతంలో కంటే రెట్టింపు అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కుప్పం ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కుప్పంలో చంద్రబాబుకు లక్ష మెజార్టీ వచ్చేందుకు ప్రజలు ఆదరించాలని కోరారు. ప్రజలు కూడా చంద్రబాబుపాలన, జగన్ పాలన బేరీజు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, నేతలు రామచంద్ర, బాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు

## - టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు డూండీ రాకేశ్ ఆగ్రహం


**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిది:** బాధలు పడుతూ, ఉదయం నుంచి రాత్రి వరకు నిజాయితీగా వ్యాపారంచేసుకునే వాణిజ్య వర్గాలపై పోలీసుల్ని ఉసిగొల్పటం ప్రభుత్వం కక్షసాధింపు చర్యలే అని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేశ్ దుయ్యబట్టారు. సోమవారం ఆయన టిడిపి కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు. నెల్లూరులో పెద్దారెడ్లు తనను ఛీకొట్టారన్న అక్కసుతోనే జగన్ టిడిపి సానుభూతిపరుల వ్యాపారులపై పోలీసులతో తనిఖీలు చేయించారన్నారు. తప్పుచేశారనే ఆధారాలు లేకుండా, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తనిఖీల పేరుతో ఇళ్లు కార్యాల యాల్లోకి వెళ్లమని పోలీసులకు ఎవరుచెప్పారు? అని ప్రశ్నించారు.. రాష్ట్రంలో వ్యాపార వర్గాలపై జరుగుతున్న దాడులు, అధికార పార్టీ వైధింపులపై ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించాలని కోరారు.. పాలకుల మాట వివి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే పోలీసులు, ఇతర అధికారులు కోర్టుల్లో సమాధానం చెప్పక తప్పదని రాకేశ్ పేర్కొన్నారు. వ్యాపార వర్గాలపై దాడులు, వేధింపులు ఆపాలని గతంలోఎన్నోసార్లు వాణిజ్య సంఘాలు వైకాపా ప్రభుత్వాన్నికోరినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఎన్నికల తరుణంలో పార్టీకి అండగా నిలిచేవ్యాపారులపై పోలీసులను ఉసిగొల్పిందన్నారు.

# రాష్ట్ర టిడిపి అనుబంధ కమిటీల్లో నియామకాలు

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పార్టీ అనుబంధ కమిటీలో నూతననియామకాలు జరిగినట్లు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడుతెలిపారు. వివరాలిలా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కమిటీ (అదనం) నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. వీరిలో ఉమా సాయికుమార్ గుప్తా, లక్ష్మి బొంతు, కళ్లం ఫణికుమార్‌రెడ్డి, బొడ్డపాటి శ్రీనివాసరావు, దాది శ్రీనివాసులు, జుత్తూరు కుళ్లయ్యప్ప, ముదుమంచి రాంబాబు, షేక్ బాషా, చీమల రాంబాబు ఉన్నారు. తెలుగు మహిల రాష్ట్ర కమిటీలో అదనపు నియామకాలు జరిగినట్లు అచ్చెన్నా యుడు తెలిపారు. వీరిలో తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మన్నవ శారద దేవి (సత్తెనపల్లి), రాష్ట్ర అధికారప్రతినిధిగా అడారి జానకి (యలమంచిలి), రాష్ట్రకార్యదర్శిగా పోతుగంటి అలేఖ్య (కావలి), రాష్ట్ర కార్యదర్శిగా మెట్ల పద్మావతి (టెక్కలి) ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ఐటిడిపి విజయవాడ పార్లమెంట్ అధ్యక్షునిగా చిరుమామిళ్ల కృష్ణారావు (నందిగామ), ఐటిడిపి విజయవాడ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా బుగత రవితేజ (విజయవాడ సెంట్రల్) నియమితులయ్యారు. నర్సాపురం తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షుడిగా పసుమర్తి వీరవెంకట లక్ష్మణ వర్మ (తాడేపల్లిగూడెం) నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తొగట, తొగటి సాధికార సమితి కన్వీనర్‌గా మడక చంద్రర్ (కడప) నియమితులయ్యారు.. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుర్ని, కరికాల, భక్తుల, నిస్సి కన్వీనర్‌గా టంకశాల హనుమంతప్ప (రాయదుర్గం), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అరెకటిక కన్వీనర్‌గా హనుమంత కారి హరికృష్ణారావు (తాడిపత్రి) ఎంపికయ్యారు. మొహమ్మదన అబ్దుల్ ఖలీల్ (ఉపాధ్యక్షుడు), షేక్ మొహిద్దీన్, సయ్యద్ మహబూబ్, పర్వీన్ భాను (జనరల్ సెక్రటీలు), హాజీ ముఖార్రమ్ హుస్సేన్, షేక్ మొహమ్మద్ అక్రమ్ (అధికారప్రతినిధులు), నియమితులయ్యారు.

# శృంగవరపుకోటలో వైఎస్సార్సీకి ఎదురుదెబ్బ

## -ఎమ్మెల్సీ రఘురాజు భార్య సుధారాణి సహా వైఎస్సార్సీ ముఖ్యనేతలు టిడిపిలో చేరిక -పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన లోకేష్




సోమవారం ఉండవల్లిలో లోకేష్ సమక్షంలో పార్టీలో చేరిన ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి సుధారాణి

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార పార్టీలోఇమడ లేకపోతున్నామంటూ పలువురు నాయకులు తెదేపా చేరుతున్నారు.. తాజాగా శృంగవరపుకోట నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సతీమణి సుధారాణి నేతృత్వంలో వివిధ స్థాయిల వైకాపా నేతలు టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ సమక్షంలోసోమవారం టిడిపిలో చేరారు.. 15 మంది సర్పంచ్‌లు, 17 మంది ఎంపిటిసిలు, 5గురు కన్వీనర్లతో సహా 150 మంది పార్టీ ముఖ్యనేతలు భారీకాన్వాయ్‌తో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్దకు చేరుకున్నారు. వీరందరికీ లోకేష్ పసుపు కండువాలుకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.. రాష్ట్ర భవిష్యత్తుకోసం టిడిపితో కలిసి పనిచేసేవారికి ద్వారాలు తెరిచేఉంటాయని లోకేష్ పేర్కొన్నారు.. పార్టీలో ఇప్పటికే పనిచేస్తున్న సీనియర్లు కొత్తగా వచ్చినవారిని కలుపుకుని రాబోయే టిడిపి గెలుపుకోసం కృషిచేయాలని కోరారు.. పార్టీలో చేరిన వారిలోఎస్‌కోట ఎంపిపి సంది కోటేశ్వరరావు, ఎంపిటిసి లాగుడు లక్ష్మి ఎంపిటిసి మోసాడ గైరీశ్వరి, ఎంపిటిసి-1 దారా గిరి, ఎంపిటిసి2 మజ్జి దేవి, ఎంపిటిసి 4 వాకాడ సింహాచలం, ఎంపిటిసీ5 మెపాడ సునీత, ఎంపిటిసి 6 బి.ఆదిలక్ష్మి , ఎంపిటిసి బోజంకి వెంకటలక్ష్మి, మండల కోఆప్షన్ మెంబర్ షేక్ బషీర్, సర్పంచ్‌లు సోలుబొంగు కనకం, రామకృష్ణ, సంతోషి కుమారి, వొచ్చిన త్రినాధమ్మ, లాగుడు సూర్యనారాయణ, ఎర్ర సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

**అందరం కలసి అభివృద్ధి చేసుకుందాం: లోకేష్ పిలుపు:** గత ఎన్నికల్లో జగన్‌ను ప్రజలు నమ్మి 151 సీట్లతో అధికారమిస్తే, కోట్లాది ప్రజల ఆశలు, ఆశయాలకు గండికొడుతూ, ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలనను ప్రారంభించారని లోకేష్ మండిపడ్డారు. యవగళం పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యానని, వారి కష్ట, సుఖాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని అనాననరు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తానని అనాననరు. చంద్రబాబు వస్తున్నామీ కోసం పాదయాత్రలో పేదలు పడుతున్న కష్టాలు, ఇబ్బందులు తెలుసుకుని 2014-19 మధ్య అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అనాననరు. పాదయాత్రచేసిన జగన్ ప్రజలకు మంచి చేస్తాడని అందరూ భావిస్తే ఆయన మాత్రం విధ్వంసం, వేధింపులు, కక్షసాధింపులకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. జగన్ తన పాలనలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారన్నారు.. టిడిపి-జనసేన ప్రభుత్వం వచ్చాక సర్పంచ్‌లు, ఎంపిపిలు, ఎంపిటిసీలు, జడ్పీటిసీలకు తగిన గౌరవంతోపాటు గౌరవ వేతనం పెంచుతామన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని లోకేష్ తెలిపారు. అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గానికి ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నానని లోకేష్ అన్నారు.

**ఎస్‌కోటను కబ్జాల కోటగా మార్చారు: సుధారాణి:** ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నియోజకవర్గాన్ని కబ్జాలకోటగా మార్చేశారని ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి సుధాకారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.. లోకేష్ సమక్షంలో టిడిపి చేరిన తర్వాత సుధారాణి మాట్లాడారు.. వైకాపాలో ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పారు. మాకు అక్కడ ఎలాంటి ఆత్మగౌరవం లేదని, మా సమస్యలనుజగన్‌రెడ్డి ఏనాడూ పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కబ్జాల కడుబండిగా పేరు గడించారని అన్నారు. తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమనినమ్మి ఇక్కడు వచ్చామన్నారు. రాబోయే రోజుల్లోచంద్రబాబు విజయానికి మనస్ఫూర్తిగా పనిచేస్తామని సుధారాణి తెలిపారు. కార్యక్రమంలో శృంగవరపు కోట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కోళ్ల లలితకుమారి, టిడిపి రాష్ట్రకార్యదర్శి గొంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగంలో అవార్డుకు ఎంపికైన ఏపిఎస్ఆర్‌టిసి డిజిటల్ టెక్నాలజీ

**సచివాలయం. మార్చి 4. ప్రభాతవార్త.** 2024వ సంవత్సరానికి గాను ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగంలో వరుసగా 6వ సారి ఏపిఎస్ఆర్‌టిసి డిజిటల్ టెక్నాలజీ సభ అవార్డుకు ఎంపికై 2.3.2024వ తేదిన కోల్‌కతాలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో వివిధ ప్రభుత్వ సంస్థదితలతో పోటీపడి అవార్డు గెలుచుకున్న సంస్థ ఐ.టి విభాగం అధికారులను, సిబ్బందిని ఆర్టీసీ ఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావు ప్రత్యేక ంగా అభినందించారు. ఈ సందర ్భంగా ఆర్టీసీ ఎండి తిరుమలరావు మాట్లాడుతూ దేశంలో ఏ ఇతర రాష్ట్ర రోడ్డు రావాణా సంస్థలలో లేని విధంగా ఏపిఎస్ఆర్‌టిసి మాత్రమే ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా నగదు రహిత లావాదేవీలు మరియు కాగిత రహిత టిక్కెట్లను సులభంగా జారీ చేసే సౌలభ్యాన్ని ప్రవేశపెట్టినందుకు ఈ అవార్డు గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మారు తున్న టెక్నాలజీకి అనుగుణంగా ఏపిఎస్ఆర్‌టిసి ముందుకు దూసుకెళ్తుందన్నారు. ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించేందుకు ఆర్టీసీ ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటుందన్నారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సొంతమయ్యేలా కృషి చేయాలన్నారు.

# బాబు గ్యారంటీలు చెత్తబుట్టదాఖలు జగనన్న పథకాలతో ఓట్ల జల్లులు

## ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి

**శ్రీకాళహస్తి,మార్చి 4 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలకు తెలుగుదేశం అధినేత నారాచంద్రబాబునాయుడు అరచేతిలో స్వర్గం చూపుతూ ఆరుపథకాలు, జాబ్ గ్యారంటీ ప్రజల మధ్యకు వస్తున్నారని అయితే ఆయన పథకాలను జనం నమ్మటం లేదని అయితే ముఖ్యమంత్రి జగనన్న ఐదేళ్ళుగా అందిస్తున్న పథకాలు ఓట్ల వర్షం కురిపిస్తాయని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. సోమవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి కుటుంబంతో వచ్చిన ఆయనకు దక్షిణ గోపురం వద్ద ఆలయాధికారులు, వైకాపా నాయకులు ఆలయమర్యాదలతో ప్రోటోకాల్‌మేరకు వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకొనుటకు వైపాకా నాయకుడు అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం ఆయనకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి

**రాబోయేది జగనన్న పాలనే:రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు జరపాలి:** త్వరలో జరగనున్న ఎన్నికల్లో మళ్ళీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసేది జగనన్నయే అని నారాయణస్వామి తెలిపారు. ఐదేళ్ళ పాటు నవరత్నాలను ఆమలు చేసారని నిరుపేదలకు గూడు వసతి కల్పించారని అన్ని వర్గాల ప్రజల ఖాతాల్లో నగదు జమచేసి వారిని ఆర్థికంగా నిలబెట్టారని నారాయణ స్వామి అన్నారు. ఏ వర్గం కూడా ప్రభుత్వంపై వ్యతిరేకతతో లేదన్నారు. మరో పాతికేళ్ళు జగనన్నే రాష్ట్రాన్ని పరిపాలిస్తారన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీ ప్రజాసంక్షేమాన్ని కాంక్షించి ఆదుకుంటుందో ఆ పార్టీని జనం ఆదరిస్తారన్నారు. చంద్రబాబునాయుడు ఉమ్మడ పార్టీల అజెండాతో బిజెపితో పొత్తు పెట్టుకోవటానికి ఉవ్విళూరుతున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎవరి పొత్తు లేకుండా ప్రజలత సరా సరి పొత్తుపెట్టుకొని ముందుకు వెళుతున్నారని జనమే ఆయన బలమని నారాయణస్వామి అన్నారు

# గంజాయి అక్రమ రవాణాలో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

## - 16 కిలోల గంజాయి స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 4, ప్రభాతవార్త :** గోకవరం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు నార్త్‌జోన్ డిఎస్పి కే శ్రీనివాసులు, కోరుకొండ సిఐ అడపా మురళి, గోకవరం ఎస్సై కే. నాగరాజు గంజాయి అక్రమ రవాణా జరుగుతుందని సోమవారం ఉదయం రాబడిన పక్కా సమాచారంతో గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామం పెద్ద చెరువు వద్ద రామన్నపాలెం నుండి కొత్తపల్లి గ్రామానికి వచ్చే రోడ్డు వద్ద నిందితులు గంజాయిని తరలించడానికి ప్రయత్నిస్తుండగా వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఎనిమిదది ప్లాస్టిక్ సంచుల్లో ఉన్న 16.467 కేజీల గంజాయిని, మూడు సెల్‌ఫోన్‌లను, 830 నగదును స్వాధీనం చేసుకున్నారు. డిపూ ్యటీ తహసీల్దార్ సమక్షంలో జరిగిన ఈ దాడిలో నిందితులు ఒరిస్సాకు చెందిన అక్షయ్ రైటా, జి బిట్ రైటా అరెస్ట్ చేయడం జరిగింది. గంజాయి సరఫరా చేసిన మూడో నిందితుడు రవి, ముంబైకి చెందిన ఇద్దరు నిందితులు ఆచూకీ తెలియవలిసి ఉంది. అరెస్టు కాబడిన నిందితులను రిమాండ్‌కు పంపించినట్లు గోకవరం ఎస్సై నాగరాజు తెలిపారు.

వార్త


మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి. అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.

-విల్‌కిన్స్

# అవి'నీతి'ఎంపి, ఎమ్మెల్యేలకు కళ్లెం!

అవినీతి, ఆశ్రితపక్షపాతం, కుంభకోణాల్లో కూరుకున్న ప్రజాప్రతినిధుల స్వేచ్ఛావిహారానికి సుప్రీం కళ్లెం వేసింది. ఇప్పటివరకూ ఉన్న వారికి చట్టపరమైన భద్రతను సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. అవినీతి, లంచాల కేసుల్లో ప్రజాప్రతినిధులకు ఎలాంటి మినహాయింపు ఉండదని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. రాజ్యాంగంలోని 105, 194 అధికరణలను అనుసరించి ఎంపిలు, ఎమ్మెల్యేలకు ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపును ఇచ్చింది. అంతేకాకుండా వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా విధులు నిర్వహించుకునేందుకు వారికి ఈ అధికరణలు రక్షణ నిచ్చాయి. అయితే ఇకపై ఇలాంటి కేసులనుంచి ఎంపి, ఎమ్మెల్యేలకు ప్రాసిక్యూషన్ నుంచి ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టంచేసింది. మహిళా, లేదా పురుషప్రజాప్రతినిధులు ఎవరైనా సరే చట్టసభలో ఓటువేసేందుకు లంచం తీసుకోవడం, లేదా సభలో ప్రసంగించడం, ప్రశ్నలు వేసేందుకు లంచాలు తీసుకున్న సంఘటనలపై విచారణలో ప్రాసిక్యూషన్ నుంచి ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టంచేసింది. సుదీర్ఘకాలంగా నలుగుతున్న ఈ వ్యవహారానికి సుప్రీం ధర్మాసనం ముగింపు చెప్పింది. రాజ్యాంగంలోని 105, 194 అధికరణ లు అవినీతి కేసుల్లో మాత్రం ప్రజాప్రతినిధులకు ఎలాంటి రక్షణ కల్పించవని స్పష్టంచేసింది. ఇప్పటివరకూ ఈ అధికరణలను అనుసరించి ఎంపికానీ, ఎమ్మెల్యేకాని ఎలాంటి పరువునష్టంకేసును ఎదుర్కొనే అవకాశం లేదు. ఎవరైనా ప్రజాప్రతినిధి అభ్యంతరకరమైన వ్యాఖ్యలుచేసినా స్పీకర్ తప్ప కోర్టులు ఎలాంటి చర్యలు తీసుకోలేవని ఈ అధికరణలు స్పష్టంచేస్తున్నాయి. సోమవారం సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పు పాతతరం కోర్టు తీర్పును అనుసరించి భవిష్యత్తులో తీర్పులిచ్చే అవకాశం లేకుండా ఆ తీర్పును పక్కనపెట్టింది. 1998లో సుప్రీం కోర్టు పివి నరసింహారావు కేసులో సుప్రీం ఇచ్చిన మినహాయింపు పరిగణనలోనికి తీసుకోవడంలేదని వెల్లడించింది. 1993 జులైలో మాజీ ప్రధాని పివీ ఉన్న మైనార్టీ ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో ఓటు వేసేందుకు లంచాలు తీసుకున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఆయన ప్రభుత్వానికి 265 ఓట్లు రావాల్సి ఉండగా 251 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. ఏడాది తర్వాత జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రజాప్రతినిధులు ఓటువేసేందుకు లంచం తీసుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. సీతాసోరెన్ మరో నలుగురు లంచం తీసుకుని ఓట్లువేసారని సిబిఐ కేసులు నమోదుచేసింది. 1998లో ఈ కేసులో ఐదుగురు సభ్యుల ధర్మాసనం 3:2 మెజార్టీతో తీర్పు ఇచ్చింది. ఇలాంటి కేసుల్లో ఎంపి ఎమ్మెల్మేలకు చట్టపరమైన రక్షణ ఉందని ఆనాడు స్పష్టం చేసిన సుప్రీం నేటికేసులో ఎంపిలు, ఎమ్మెల్యేలు ఏమీ అతీతులు కారని స్పష్టంచేసింది. లంచం అనేది వ్యక్తిగత నేరం కిందకు వస్తుందని, ప్రజాప్రతినిధి లేదా ఎవ్వరైనా సరే అది వ్యక్తిగత నేరపూరిత వైఖరికి పాల్పడినట్లే అవుతుందని, రాజ్యాంగపరంగా ఉన్న రక్షణ ఇలాంటి కేసులకు వర్తింప చేయలేమని తెలిపింది. వాస్తవానికి 105, 194 అధికరణాలు లంచం కేసులనుంచి మినహాయింపు ఇవ్వలేదని, ఇలాంటి కేసుల్లో చట్టసభ్యులుగా వారి విధులకు సంబంధం ఉండదని అభిప్రాయం వ్యక్తంచేసింది. ఇలాంటి రక్షణవల్ల అవినీతి ప్రజాప్రతినిధులకు అప్రకటిత మినహాయింపును ఇచ్చినట్లవుతుందని, దీనితో మరింతగా రెచ్చిపోయే ప్రమాదం ఉందని వెల్లడించింది. అవినీతికర ప్రజాప్రతినిధులు ఉంటే భారతీయ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ చెడిపోతుందని స్పష్టంచేసారు. దీనితో ఇప్పుడు కేసులు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధుల గొంతుల్లో పచ్చివెలక్కాయ పడినట్లయింది. ఈతీర్పుప్రకారం ఇప్పుడు కేసులు విచారణచేస్తే దేశంలోని 60శాతానికి పైగా ప్రజాప్రతినిధులందరూ అవినీతికేసుల విచారణను ఎదుర్కోనాల్సిందే. సుదీర్ఘ కాలం తర్వాత ఎట్టకేలకు భారత ప్రజాస్వామ్య వ్యవస్థలు చరిత్రాత్మక తీర్పు వెలువడిందనే చెప్పాలి. కొన్ని దశాబ్దాలుగా ఓటుకు నోటు వ్యవస్థ నిరాఘాటంగా నడుస్తున్న సంగతితెలిసిందే. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన పవిత్రమైన తీర్పులకు ఈ వ్యవస్థ భంగం కలిగిస్తోంది. ఇప్పటివరకూ ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపును పొందేహక్కు ఉన్న ప్రజాప్రతి నిధులకు ఇప్పుడు ఈతీర్పుతో ఎలాంటి మినహాయింపు లేకుండా పోయింది. ఐదుగురు సభ్యులున్న ధర్మాసనం ఏకగ్రీవ అభిప్రాయంతో ఈతీర్పును వెలువరించి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల తీర్పుకు విలువఇంకా ఉందనే భావనను స్ఫూరింపచేసిందనే చెప్పాలి. ఎన్నికైన మరుసటిరోజు నుంచే ఎంతమేర సంపాదించాలి? ఎన్ని ఆస్తులు కూడబెట్టుకోవాలి అనే ధ్యాసతోనే ఉంటున్న ప్రజాప్రతి నిధులు సామాజిక ఆర్థిక అభివృద్ధికంటే, వ్యక్తిగత అభి వృద్ధి శ్రేయస్సు పైనే దృష్టిపెడుతున్నారు. అంతేకాకుండా చిత్తశుద్ధి, నిజాయితీ, అంకితభావం, రాజ్యాంగ పరిరక్షణతోను, దేశభక్తితోపనిచేసినా ఎంపిలకు రాజకీయ ప్రతీకారాలతో ఎదురయ్యే తీర్పులకు కూడా ఇలాంటి కేసుల్లో రక్షణ లభిస్తుందనే చెప్పుకోవచ్చు. ఇప్పటికే దేశంలో లెక్కలేనన్ని కేసులు ఎంపి, ఎమ్మెల్యేలపై నమోదైన సంగతి తెలిసిందే. కొందరు ఇప్పటికే జైళ్లలో కొనసాగుతుంటే మరికొందరు ముందస్తు బెయిల్‌తో కొనసాగుతున్నారు. ఇకపై భవిష్యత్తులో ఏప్రజాప్రతినిధికైనా ఇక లంచంతీసుకోవాలంటేనే వణుకుపుట్టించేదిగా వెలువరించిన ఈ తీర్పు రానున్నకాలంలో అయినా ప్రజాస్వామ్య వ్యవస్థలో అవినీతిని ప్రక్షాళనచేస్తుందని నిస్సంకోచంగా భావించవచ్చు.

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.



ఎడ్వర్డ్

ఎక్కువగా చదవడం కాదు. ఉపయోగకరమైన పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి శ్రేష్టతను సాధించగలడు.



వర్డ్స్‌వర్త్

# ఎరువుల కొరత ఎవరి పాపం!

సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ డిమాండ్‌కు తగ్గ సప్లయ్ లేక ప్రైవేట్ డీలర్లను రైతులు ఆశ్రయించి ఎక్కువ డబ్బులుపెట్టి రసాయన ఎరువులను కొంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్నటువంటి ప్రైవేట్ డీలర్లు సైతం జింక్ బస్తా లేదా ఘంట గోలీలు కొంటేనే యూరియా ఇస్తామని పెట్టడం, లేనిచో ఎక్కువ ధరకు యూరియాను మార్కెట్లో అమ్ముకోవడం చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో యూరియాకు లైన్లు కట్టి నిలుచునేటువంటి పరిస్థితి దాపురించింది. కేంద్రం పెట్టినటువంటి ఆదేశాలతో రాష్ట్ర వ్యవసాయశాఖ రసాయన ఎరువులలో చర్యలు చేపట్టాలని నిర్ణయించి, పచ్చరొట్ట, కంపోస్ట్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని భావించింది. ఇప్పుడు ఏర్పడినటువంటి ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి, సకాలంలో రైతులకు ఎరువులు అందించి, రైతులకు అన్యాయం జరగకుండా అధిక దిగుబడి వచ్చేలా ఎరువుల కొరతను అధిగమించాలని ఆశిద్దాం.



మోటె చిరంజీవి

రాష్ట్రంలో ఎరువుల కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించినటువంటి రైతుల కష్టాలు స్వరాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ మొదలయ్యాయని చెప్పకనే చెప్పవచ్చు. యూరియా కోసం రైతులు బారులు తీరుతున్న పరిస్థితి రాష్ట్రంలో రానేవచ్చింది. సరిపడినంత యూరియా లేదని ఒక్కొక్కరికి కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు అధికారులు. రైతులు చేసేది ఏమీ లేక ప్రైవేట్ డీలర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపురించింది. రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ఎరువుల్లో కేంద్రం భారీగా కోత పెట్టింది. ఎంత తక్కువ ఎరువులు వాడితే అంత ప్రోత్సాహకాలు ఇస్తామంటూ స్పష్టంచేసింది. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని భారీగా తగ్గించింది. నత్రజని, భాస్వరం, పొటాషియం, సల్ఫర్‌లకు కిలో గ్రాముకు ఇప్పుడు ఇస్తున్న సబ్సిడీకి భారీగా కోతలు పెట్టింది. 2023-24లో సబ్సిడీని తగ్గించడంతోపాటు 2023 జనవరి నుంచి ఏప్రిల్ కాలానికి సబ్సిడీని సైతం సవరించింది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా ఎరువుల తయారీకి ఉపయోగించే ముడిపదార్థాలు, ఇంధన ధరలు గణనీయంగా తగ్గడమే సబ్సిడీ కోతకు కారణమని పేర్కొంది. గత యేడాది యూరియా ధర టన్నుకు 627 డాలర్లు ఉంటే ప్రస్తుతం 339 డాలర్లుగా ఉంది. అదే విధంగా డిఎపి గత యేడాది 925 డాలర్లు కాగా, ఈ సంవత్సరం 450 డాలర్లకు తగ్గింది. నిరుడు కంటే ఈ యేడు 42 శాతం మేర తగ్గిందని చెప్పవచ్చు. డిఎపి ధర నిరుడు టన్నుకు 1030 డాలర్లకు పెరిగింది. ఫాస్ఫరిక్ యాసిడ్, అమోనియా ధరలు యేడాది వ్యవధిలో 35 శాతం తగ్గాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ యేడాది ఎరువులపై ఇచ్చే సబ్సిడీ నిధుల్లో కేంద్రం 22.25శాతం కోత విధించింది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రాలకు ఎరువుల కోటాను కుదించిన కేంద్రం రసాయనాల వాడకం తగ్గించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. ఎంత తగ్గిస్తే అంత ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తామని తెలిపింది. అందుకే అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రైతులను మోసం చేస్తుందని చెప్పొచ్చు. గత యాసంగి పంట సీజన్‌కు నత్రజని, భాస్వరం, పొటాష్, సల్ఫర్ వంటి ఎరువులకు అక్టోబరు 1, 2022 నుండి మార్చి 31, 2023 వరకు సబ్సిడీ కింద రూ. 51,875 కోట్లను కేటాయిస్తే ఈసారి రూ. 22,303 కోట్లు కేటాయించింది. అనగా 57 శాతం కోత విధించింది. ఒకవైపు అంతర్జాతీయంగా ఎరువుల ధరలు తగ్గుతున్నప్పటికీ ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతున్నది. రైతుల్లో 95 శాతం చిన్న, సన్నకారు రైతులే ఉంటారు. వీరిపై ఎరువుల భారం పడకుండా చూసేందుకు ప్రభుత్వాలు ఎరువులను సబ్సిడీపై అందించాలి. కానీ కొన్ని సంవత్సరాలు పాలించినటువంటి కాంగ్రెస్ ఇప్పుడు పాలిస్తున్నటువంటి బిజెపి రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు. సబ్సిడీలను ఎత్తివేయడం జరిగింది. కొన్ని యేళ్లుగా దేశంలో సాగుభూమి విస్తీర్ణం పెరగడంతో వాణిజ్య పంటల సాగు కూడా పెరగడంతో రసాయన ఎరువుల వాడకం కూడా పెరిగింది. సేంద్రీయ సాగును ప్రోత్సహించే పిఎం ప్రణామ్ పథకాన్ని తీసుకువచ్చి ఇందులో యాసంగి సీజన్‌కు 57 శాతం కోత విధించడం మూలాన రైతులు ఇబ్బందిపడుతున్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఎరువులపై మొత్తంగా సబ్సిడీ రూ. 2.54 లక్షల కోట్లు ఉండగా, ఆర్థిక సంవత్సరం రూ.



1.75 లక్షల కోట్లకు తగ్గించినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కూడా సబ్సిడీని భారీగా తగ్గించింది. పి.ఎం ప్రణామ్ పథకం అమలు ద్వారా క్రమంగా ఎరువుల పంపిణీకి కోత పెట్టేందుకు ప్రోత్సాహిస్తుందనే ఆరోపణలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పరోక్షంగా సంకేతాలు ఇచ్చి ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సబ్సిడీ మొత్తాన్ని ఇతర అవసరాల కోసం కేటాయిస్తామని ఆశచూపింది. ఎక్కువ రాష్ట్రాలతో పోల్చినప్పుడు తెలంగాణలో భూగర్భ జలాలు పెరగడంతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు కెసిఆర్ ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ చర్యలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తి బాగా పెరిగింది. గత ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, వ్యవసాయానికి 24గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్, రైతు వేదికలు, రైతుబంధు సమితిలను ఏర్పాటు చేసి 75 సంవత్సరాల భారతదేశ చరిత్రలో 65 లక్షల మంది రైతులకు 65వేల కోట్ల రూపాయల భారీ మొత్తాన్ని పంట పెట్టుబడి సాయంగా అందించిన ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం. కాబట్టి రైతులకు కావలసినటువంటి ఎరువులను, విత్తనాలను సకాలంలో అందించి రైతులకు అన్ని విధాలుగా తోడుగా నిలిచింది. అందుకే పంట విస్తీర్ణం ఎప్పుడూ లేని విధంగా గణనీయంగా పెరిగింది. అలాగే రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రభుత్వం ముందస్తుగా మేలుకోలేదు. ముందుగానే ఎరువుల గురించి ఆలోచిస్తే రైతులకు ఈ ఇబ్బంది వచ్చేదికాదు. ఏదిఏమైనప్పటికీ కూడా లైన్లో నిలవడం గాని, చెప్పులు పెట్టి ఎరువుల కోసం ఎదురుచూడడం గత ప్రభుత్వ హయాంలో చూడలేదు. కానీ ఇప్పుడు రైతులు ఇబ్బందిపడుతున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వ హాయంలో బారులు తీరడం జరుగుతుంది. అందుకే అనుకూలంగా ఎరువుల వినియోగం కూడా పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పిఎం ప్రణామ్ పథకాన్ని అమలు చేస్తున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ఎరువుల ధరలు పెరుగుతున్నప్పటికీ ఆ భారాన్ని రైతులపై మోపట్లేదని, ఎరువుల ధరలు ఎంత మాత్రం పెంచట్లేదని అంటుంది కేంద్ర ప్రభుత్వం. గత యేడాదిలో ఎరువుల సబ్సిడీ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1.05 లక్షల కోట్లు కేటాయించగా రూ. 2.25 లక్షల కోట్లు సబ్సిడీ ఇవ్వాల్సి వచ్చింది. ఈ ఆర్థిక భారాన్ని తగ్గించుకునే ప్రయత్నంలో భాగంగానే పిఎం ప్రణామ్‌ను తెరపైకి తీసుకొచ్చిందని వాదనలు వినిపిస్తున్నాయి. ఫలితంగా ఎరువుల ధరలు తగ్గడంతో రైతులకు చేరాల్సిన ఆర్థిక ప్రయోజనం కేంద్ర ఖజానాకు మల్లుతున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారతీయ రైతులకు ఎరువుల ఉత్పత్తులు ప్రభావితం చేస్తున్న సమయంలో ఈ కోతలు వచ్చాయి. సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ డిమాండ్‌కు తగ్గ సప్లయ్ లేక ప్రైవేట్ డీలర్లను రైతులు ఆశ్రయించి ఎక్కువ డబ్బులుపెట్టి రసాయన ఎరువులను కొంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్నటువంటి ప్రైవేట్ డీలర్లు సైతం జింక్ బస్తా లేదా ఘంట గోలీలు కొంటేనే యూరియా ఇస్తామని పెట్టడం, లేనిచో ఎక్కువ ధరకు యూరియాను మార్కెట్లో అమ్ముకోవడం చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో యూరియాకు లైన్లు కట్టి నిలుచునేటువంటి పరిస్థితి దాపురించింది. కేంద్రం పెట్టినటువంటి ఆదేశాలతో రాష్ట్ర వ్యవసాయశాఖ రసాయన ఎరువులలో చర్యలు చేపట్టాలని నిర్ణయించి, పచ్చరొట్ట, కంపోస్ట్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని భావించింది. ఇప్పుడు ఏర్పడినటువంటి ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి, సకాలంలో రైతులకు ఎరువులు అందించి, రైతులకు అన్యాయం జరగకుండా అధిక దిగుబడి వచ్చేలా ఎరువుల కొరతను అధిగమించాలని ఆశిద్దాం. ●

# వినికిడి పట్ల అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

మాట్లాడడానికి, వినికిడికి అవినాభావ సంబంధముంది. చెవులు వినిపిస్తేనే మాటలు వస్తాయి. మనకు వినిపించే శబ్దాలు మెదడులోకి వెళ్లి నిక్షిప్తం అవుతాయి. ఆయా మాటలను వినటం, వాటిని అనుకరించడం ద్వారానే మాటలు నేర్చుకుంటామనే సంగతి చాలా మందికి తెలియదు. పుట్టిన వెంటనే ఏడుపుతోపాటు చుట్టుపక్కల శబ్దాలనూ వినటం జరుగుతుంది. తద్వారా పరిసరాలను, ప్రపంచాన్ని అర్థం చేసుకోవటం మొదలెడతాం. మాటలు రావడానికి వినికిడి అత్యంత కీలకం. అన్నింటికీ వినికిడే మూలం. వినికిడి లేకపోతే జీవితమే నిశ్శబ్ధంగా మారిపోతుంది. దీన్ని సకాలంలో గుర్తించలేకపోవడం మూలంగానే ఎంతోమందిచెవిటి, మూగ పిల్లలుగా మిగిలిపోతుండటం విషాదం. పిల్లలు తల్లి కడుపులో ఉండగానే 16 వారాల గర్భం సమయంలోనే శబ్దాలను వినగలుగుతారు. పుట్టిన వెంటనే తల్లి గొంతును గుర్తించగలుగుతారు కూడా. అయితే కొందరుపిల్లలకు పుట్టుకతోనే వినికిడి లోపం ఉంటుంది. కొందరికి మాటలు వచ్చిన తర్వాత రకరకాల సమస్యలతో వినికిడి దెబ్బతినొచ్చు. దురదృష్టవశాత్తు మనదేశంలో ప్రతివెయ్యి శిశువుల్లో 5-6మంది వినికిడి లోపంతో పుడుతున్నారని వీరిలో తీవ్ర వినికిడి లోపం గలవారు 1-2 మంది ఉంటున్నారని అంచనా. గర్భిణులు వేసుకొనే కొన్నిరకాల యాంటీబయాటిక్ మందులతోనూ పిల్లల్లో వినికిడి లోపం తలెత్తొచ్చు. పుట్టిన వెంటనే ఏడ్వకపోవటం వల్ల మెదడుకు తగినంత ఆక్సిజన్ అందక మాటలు, వినికిడికి సంబంధించిన భాగాలు దెబ్బతినవచ్చు. వినికిడి లోపానికి దారితీయొచ్చు. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 46.6 కోట్ల మంది పిల్లలు, పెద్దలు 110కోట్ల మంది యువత వినికిడి లోపంతో బాధపడుతున్నారు. దీంతో ఎంతో మంది శారీరకంగా, మానసికంగా సామాజికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. వినికిడి లోపాన్ని సరిదిద్దడానికి ఇప్పుడు మంచి చికిత్సలు, సాధనాలు అందుబాటులో ఉంటున్నాయి. సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే చాలావరకు ఇబ్బందుల పాలుకాకుండా చూసుకోవచ్చు. అందువల్ల వినికిడి లోపం గురించి తెలుసుకొని ఉండటం, అవగాహన కలిగుండడం ప్రతి ఒక్కరిబాధ్యత. పుట్టిన వెంటనే శ్రవణ పరీక్ష చేయడం ద్వారా సమస్యను ముందే గుర్తించే వీలుంది. అవసరమైన చికిత్స చేయడానికి వీలుంటుంది. ప్రతి శిశువుకూ పుట్టిన వెంటనే వినికిడి పరీక్ష చేయించాలి. ప్రతి బిడ్డకూ పుట్టగానే ఆటోఎకోస్టిక్ ఎమిషన్ పరీక్ష చేసి, వినికిడి సామర్థ్యాన్ని గుర్తించడం తప్పనిసరి. సమస్య 30డెసిబెల్స్ కన్నా ఎక్కువ ఉంటే వినికిడి లోపం ముప్పు ఉందనే అర్థం. ఇలాంటి వారికి బ్రెయిన్‌స్టెమ్ ఎవకోడ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ పరీక్ష ద్వారా వినికిడి లోపం ఎంతఉందని తెలుసుకోవాల్సి ఉంటుంది. తీవ్రతను బట్టి చికిత్సతీరు తెన్నులను నిర్ధారిస్తారు. వినికిడి లోపాన్ని ముందే గుర్తించి వినికిడి సాధనాలను, కాక్లియర్ ఇంప్లాంట్లను అమర్చగలిగితే వీరిని అందరి పిల్లలా ఎదిగేలా చేయొచ్చు. చక్కటి జీవితాన్ని అందించవచ్చు. వినికిడి లోపం ఒక మాదిరిగా ఉన్న పిల్లలకు వినికిడి సాధనాలు బాగా ఉపయోగపడతాయి. ఇవి శబ్దాలు పెద్దగా వినిపించేలా చేస్తాయి. అనంతరం పిల్లలకుస్పీచ్ థెరపీ చేయడం ద్వారా మాటలు బాగా వచ్చేలా చేయొచ్చు సమస్యనుఎంత త్వరగాగుర్తించి చికిత్సచేస్తే అంత త్వరగామాటలు వస్తాయి. తీవ్రం, మరీ తీవ్ర సమస్య గలవారికి కాక్లియర్ ఇంప్లాంట్‌ను అమర్చాల్సి ఉంటుంది. వీరికి ఆడిటర్ వెర్బల్ థెరపీ కూడా అవసరం. శబ్దాలు వినిపించడం, అవి మెదడులో నిక్షిప్తమయ్యేలా చూడడం, తిరిగి మాట్లాడేలా చేయడం దీనిలోని ముఖ్యాంశం. దీన్ని కూడా వీలైనంత త్వరగానే చేయాలి. ఆలస్యమైనకొద్దీ మాటల స్పష్టత దెబ్బతినే ప్రమాదముంది. వయసు తోపాటు వచ్చే మార్పుల్లో ఎలాంటి తేడా కనిపించినా వినికిడి లోపాన్ని అనుమానించాల్సి ఉంటుంది. మళ్లీ మళ్లీ చెప్పమని అడుగుతుండడం, టీవీసౌండ్ పెంచుతుండటం, చదువులో వెనుకబడిపోతుండడం, ప్రవర్తన సమస్యలు కనిపిస్తుండటం, చెవిలో చీము కారుతుండటం, చెవి నొప్పితో జ్వరం వంటివి ఉన్నా వినికిడి లోపాన్ని అనుమానించాలి. భారత ప్రభుత్వం 2000 ఫిబ్రవరి 14న శబ్దకాలుష్యం చట్టం తీసుకువచ్చింది. నిశ్శబ్దప్రాంతాల్లో వైద్యశాలలు, విద్యా సంస్థలు, న్యాయస్థానాల వద్ద వాటికి వంద మీటర్ల దూరం వరకూ నిశ్శబ్ద జోన్లుగా ప్రభుత్వం తీర్మానించింది. ●

# ప్రజావాక్కు



## చారిత్రక కట్టడాలను గుర్తించాలి

తెలంగాణలోని ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తించింది. దీంతో ఈ దేవాలయానికి అంతర్జాతీయ గుర్తింపు లభించి, సందర్శకులు పెరిగారు. ఇటువంటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న కట్టడాలు ఆంధ్రప్రదేశ్‌లో 129 ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోని గుడిమల్లం దేవాలయానికి దాదాపు రెండువేల సంవత్సరాల చరిత్ర ఉందని చరిత్రకారులు చెప్తున్నారు. దీంతోపాటు గండికోట, లేపాక్షి, నాగార్జున కొండ తదితర కట్టడాలు, దేవాలయాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఇంకా ఉత్తరాంధ్రలో బొర్రాగుహలతోపాటు, పలుచారిత్రక కట్టడాలున్నాయి. వీటిలోకొన్నిశిథిలావస్థలోఉన్నాయి. అమరావతిలో వీటి గురించి తెలియాలంటే వీటినిరక్షించుకోవాలి. యునెస్కో వీటలోకొన్నింటినైనా ప్రపంచవారసత్వ సంపదగాగుర్తించాలి.

-యం.రాం.ప్రదీప్, తిరువూరు

## దీక్ష వినియోగంలో ఏపి టాప్

విద్యాసంబంధిత అంశాల పోర్టల్‌దీక్ష వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో నిలిచింది. రాష్ట్రం నుంచి 67 లక్షల మందిఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ పోర్టల్ వినియోగించారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్, కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ సంయుక్తంగా రూపొందించిన డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ నాలెడ్జ్ షేరింగ్ దీక్ష యాప్ రూపొందించింది. ఇందులో అన్నితరగతులు, అన్నిపాఠ్యాంశాలకు సంబంధించి ఇ-కంటెంట్ అందుబాటులో ఉంచారు. వీడియో, ఆడియో, పిడిఎఫ్ రూపంలో పాఠాలు అందుబాటులో ఉన్నాయి. అలాగే దీక్ష ఫ్లాట్‌ఫామ్ ద్వారా ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ శిక్షణ అందిస్తున్నారు. లక్షలాది ఉపాధ్యాయులు దీక్షపోర్టల్ ద్వారా తమబోధనను మెరుగుపరుచుకున్నారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## సమయం ఇవ్వండి

డిఎస్సీ పరీక్షల సిలబస్ ఎక్కువ, పోస్టులు తక్కువ, పోటీ ఎక్కువ, సమయం తక్కువ. దీని కారణంగా అభ్యర్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వమూ టెట్, డిఎస్సీ వెంట వెంటనే సమయం ఇవ్వకుండా నిర్వహించలేదు. అభ్యర్థులకు న్యాయం చేసేలా సమయం పెంచండి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## ఒంటిపూట బడులు నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఈ యేడాది వేసవిలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణశాఖ తెలిపింది. అంతేగాక అనేక ప్రాంతాల్లో వడగాలులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అంచనా వేసి, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా ముందుగానే స్కూళ్లకు ఒంటిపూట బడులు ప్రకటించాలి. అంతేగాక స్కూళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాడు, నేడు విడత నిర్మాణపు పనులు చేపడుతున్నది. తరగతి గదుల్లో మరమ్మత్తులు చేస్తుండటం వల్ల విద్యార్థులు ఆరుబయట కూర్చోవడం జరుగుతున్నది. కొన్ని పాఠశాలల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల ఎండ తీవ్రతకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహించేలా చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## ఏం చేసినా ప్రజలే

కాంగ్రెస్ ముక్త్ భారతే తన లక్ష్యమని నరేంద్రమోడీ 2014 నుంచి అంటూనే ఉన్నారు. అయితే ఆయన లక్ష్యం ఇంతవరకు నెరవేరలేదు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అవలేదు. అయితే ఏ పార్టీ అయినా ముక్త్‌భారత్ చేసేవారు. ఓడించేవారు తుడిచి పెట్టేసేవారు నరేంద్రమోడీనో, రాహుల్‌గాంధీనో లేక మరో నాయకుడోకాదు ప్రజలు. ప్రజలే ఈ పనులు చేయగలరు. రాజకీయ పార్టీల భవిష్యత్తు మొత్తం ప్రజల చేతుల్లోనే ఉంటుంది. ప్రజాస్వామ్యదేశంలో ప్రజలే కర్త, కర్మ, క్రియ.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## బాండ్ల వివరాలు బయటపెట్టాలి

ఎన్నికల బాండ్ల వివరాలు బయటపెట్టాలి అని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సంతోషకరం అయితే అసలు బాండ్ల వివరాలు బయటపెడతారా అనేది అసలు ప్రశ్న. ఇటీవల రిజర్వుబ్యాంకు స్వయానా సమాచార కమిషనర్ ఇచ్చిన తీర్పుని బుట్టదాఖలు చేసి సమాచారం తొక్కిపెడుతున్న తరుణంలో ఈ బాండ్ల వ్యవహారం బయటకు వస్తే సంతోషంతోపాటు రాజకీయ పార్టీల్లో పారదర్శకత కొంతవరకు అయిన వచ్చే అవకాశం ఉంది.


-భారత అవినాష్, జనగామ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# గాజాలో నరమేధాన్ని నిలువరించాలి

జె.జె.సి.పి బాబూరావు

గత ఐదు నెలలుగా ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజానీకంపై నరమేధాన్ని నిరాటంకంగా కొనసాగిస్తూనే ఉంది. గాజాలో భీకరపోరు సాగిస్తూ భారీగా పౌర మరణాలకు ఇజ్రాయిల్ కారణమవుతూనే ఉంది. యుద్ధ నేరాలకు పాల్పడుతోంది. యావత్ ప్రపంచం ఆక్షేపిస్తున్నా కూడా ఏకపక్షంగా ముందుకెళుతోంది. హమాస్ అంతమే లక్ష్యమని మారణహోమాన్ని సమర్థించుకుంటోంది. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద బాంబుదాడులతో నేడు గాజా ఒక 'మృత్యుకూపం'గా మారిపోయింది. లక్షలాది మంది ప్రజానీకం అనేక సమస్యలతో విలవిల్లాడుతుండడం హృదయవిదారకం. శాంతిభద్రత పరిస్థితులు రోజురోజుకు మరింతగా క్షీణిస్తుండడంతో నేడు గాజా అంతటా అమానవీయ విషమ పరిస్థితులు నెలకొని ఉండడం కడు విషాదకరం. గాజాలో 2023, అక్టోబరు7 నుండి నేటి వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 30వేల మందికిపైగా పాలస్తీనియన్ ప్రజలు చనిపోగా 70వేల మందికిపైగా ప్రజలు గాయపడడం ఇజ్రాయిల్ నరహంతక యుద్ధోన్మాదానికి నిదర్శనంగా నిలుస్తుంది. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు, బాలలు ఉండడం గమనార్హం. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద క్రూరత్వాలకు గాజా ప్రజలు బలికావడం కడు విషాదకరం. గాజాలో చాలా మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అనేకం మంది ప్రజలు తప్పిపోయారు. గాజా స్ట్రిప్ అంతటా తీవ్రమైన పోషకాహార లోప సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి. గాజా భూభాగం చాలావరకు నాశనం చేయబడింది. ఇప్పుడు అంతిమంగా గాజా డెత్‌జోన్‌గాను మారింది అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఆవేదనను వ్యక్తం చేయడం గమనార్హం. అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ మరింతగా పేట్రేగిపోయి గాజాను 'డెత్‌జోన్'గా మార్చడం అత్యంత హేయమైన చర్యగా పేర్కొనవచ్చు. ఈ రకంగా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో రగిలిపోతూ గాజాను 'డెత్‌జోన్'గాను మార్చడం ఏమాత్రం సహేతుకం కాదు. ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధం మూలంగా నేడు గాజాలో పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉన్నాయి. అక్కడ సాగుతున్న విధ్వంసకాండ వల్ల మరణాలు ప్రపంచాన్ని నివ్వెరపరుస్తున్నాయి. ఈ యుద్ధం సరిహద్దులు దాటి కూడా విస్తరిస్తోంది. అంతిమంగా గాజాలో సాగుతున్న నరమేధం చిన్నాభిన్నమైన ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్తుంది అని ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటానియో గుటెరస్ మ్యునిక్ భద్రతా సమావేశంలో ప్రస్తావించడం గాజా కడు దుర్భర పరిస్థితులకు అద్దం పడుతుంది అని చెప్పవచ్చు. ఇజ్రాయిల్ యుద్ధం నుండి వెనక్కు తగ్గకపో



వడంతో మిలియన్ల మంది శరణార్థులు తీవ్ర విపత్తుకర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావడం కడువిచారకరం. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలి అని కోరుతూ ఇటీవల అరబ్ దేశాల మద్దతుతో అల్జీరియా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మండలిలోని మెజార్టీ దేశాలు బలపరచగా అమెరికా తన వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకోవడం అంతర్జాతీయ సమాజాన్ని తీవ్ర నిరాశకు గురి చేసింది అని చెప్పవచ్చు. ఈ రకంగా అమెరికా వైఖరి అంతిమంగా అంతర్జాతీయ వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బకొట్టింది అని చెప్పవచ్చు. ఒక రకంగా ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధంలో అమెరికా కూడా ఒక పాత్రధారి అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అమెరికా వీటో చర్యను ఫ్రాన్స్, నార్వే, రష్యా, ఖతార్, సౌదీ అరేబియా, ఈజిప్టు, సిరియా, జోర్డాన్, తదితర దేశాలు తీవ్రంగా విమర్శించడానికి స్పష్టంగా గమనించవచ్చు. యుద్ధోన్మాదాన్ని నరనరాన జీర్ణించుకున్న బైడెన్ ప్రభుత్వం. భద్రతా మండలిలో ఈ తీర్మానాన్ని అడ్డుకోవడం ద్వారా తన యుద్ధోన్మాద రక్కసిని బహిర్గతపరచుకుంది అని చెప్పవచ్చు. గాజాపై ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధం ప్రకటించినప్పటి నుండి కాల్పుల విరమణ తీర్మానాన్ని అమెరికా ఇలా అడ్డుకోవడం ఇది మూడవసారి కావడం గమనార్హం. ఐక్యరాజ్యసమితి 1945లో స్థాపించబడినప్పటి నుండి భద్రతామండలి నుండి ఇజ్రాయిల్‌ను రక్షించడానికి యునైటెడ్ స్టేట్స్ 40కంటే ఎక్కువసార్లు వీటోను ఉపయోగించడాన్ని సైతం సునిశితంగా గమనించవచ్చు. కాల్పుల విరమణని పాటించి నరమేధాన్ని ఆపాలి అని అంతర్జాతీయంగాను ఒత్తిడి వస్తున్ననూ కూడా వాటన్నింటిని తోసిపుచ్చుతూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు దుందుడుకుగా వ్యవహరించడం ఏమాత్రం సరైనది కాదు. ఆవిధంగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు ఒకపక్క యుద్ధాన్ని కొనసాగిస్తూనే మరోపక్క యుద్ధానంతర ప్రణాళిక ప్రతిపాదించి వెస్ట్‌బ్యాంక్, గాజా, జోర్డాన్ పశ్చిమ భాగం తమ ఆధీనంలోకి వస్తాయి అని, గాజా-ఈజిప్టు సరిహద్దులోనూ ఇజ్రాయెల్ ఉనికిఉంటుంది అని, ఐరాస నేతృత్వంలోని పాలస్తీనా శరణార్థి ఏజెన్సీని కూడా మూసివేయాలి అని ప్రతిపాదించడం తద్వారా పాలస్తీనాను ప్రత్యక్ష దేశంగా గుర్తించేందుకు నిరాకరిస్తున్నాడు అని చాలా స్పష్టంగా వెల్లడి అవుతుంది అని చెప్పవచ్చు. పాలస్తీనా రాజ్యం ఏర్పాటును అడ్డుకునేందుకే నెతన్యాహు ప్లాన్‌చేసినట్లు పాలస్తీనాఆథారిటీ సైతంపేర్కొనడాన్ని స్పష్టంగా గమనించవచ్చు. గాజాలో మానవ హననానికి స్వస్తిపలకాలి అని అంతర్జాతీయ న్యాయస్థానం ఇజ్రాయిల్‌ను ఆదేశించిననూ ఆ దేశాన్ని పెడచెవిన పెట్టడం ఏమాత్రం సరైనదికాదు. పాలస్తీనా ప్రజలపై అన్యాయంగా నరమేధానికి పాల్పడుతూ దురాక్రమిస్తున్న ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని నిలువరించే లక్ష్యంగా ఇజ్రాయిల్‌కు మద్దతిచ్చే పశ్చిమ దేశాలపై ఒత్తిడిని పెంచేవిధంగా అంతర్జాతీయస్థాయిలో నిరసనలు చేపట్టడం యుద్ధ విరమణకు ఒక గొప్ప ముందడుగుగా చెప్పవచ్చు. ఏదిఏమైననూ అంతిమంగా గాజాలో నరమేధాన్ని నిలువరించేంత వరకు అంతర్జాతీయంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు నిరవధికంగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. ●

# 'బొల్లా' నీ స్థాయి తెలుసుకో.!

## జిల్లా తెదేపా అధ్యక్షుడు జీవి, 'మక్కెన' ఆగ్రహం

వినుకొండ,మార్చి4,ప్రభాతవార్త: ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన స్థాయి తెలుసుకొని మాట్లాడాలని తెదేపా జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. సోమవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జీ.వీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావులు మాట్లాడారు. బొల్లా బ్రహ్మనాయుడు ఒళ్ళు బలిసి



మాట్లాడుతున్నాడని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువన్నట్లుగా బొల్లా వ్యవహరిస్తున్నారని రెండు నెలల్లో ఇంటి దారి పట్టడం ఖాయమని జీ.వీ జోస్యం చెప్పారు. తెదేపా అధినేత చంద్రబాబును విమర్శించే స్థాయి బొల్లాకు లేదన్నారు. చంద్రబాబుకు క్షమాపనలు చెప్పాలన్నారు. 1999 నుంచి ఎమ్మెల్యే సీటు కోసం కోడెల, చంద్రబాబు చుట్టూ బొల్లా తిరిగాడని, పార్టీలు మారడం బొల్లా నైజమని గుర్తు చేశారు. నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. భూ కబ్జాలు, రౌడీయిజం చేసిన బొల్లాకు ప్రజా కోర్టులో శిక్ష పడుతుందన్నారు. 175 ఎకరాలు పేదల భూములు ఆక్రమంచి అభివృద్ధి చేశానని డప్పు కొట్టుకుంటున్నాడని విమర్శించారు. బొల్లా తన భూములకు ధరలు పెంచుకోవడం కోసం రోడ్లు వేసి డ్రామాలు ఆడుతున్నాడని దుయ్యబట్టారు. గిరి ప్రదక్షణ రోడ్డు రింగ్ రోడ్డు అంటూ ప్రజలను మోసం చేస్తున్న దురా ృర్గుడు బొల్లాకి గుణపాఠం ప్రజలే నేర్పుతారన్నారు. మక్కెన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్న బొల్లా సభ్యతగా మాట్లాడటం నేరు ్చకోవాలన్నారు. తెదేపా అధినేత, మాజీ సీఎం చంద్రబాబును, ఎంపి కృష్ణదేవరాయులును అగౌరవంగా మాట్లడం మంచి పద్దతి కాదన్నారు. సమావేశంలో పలువురు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నారీ శక్తి వందన్.. మారథాన్

గుంటూరు విద్య, మార్చి 4,ప్రభాతవార్త : నారీ శక్తి వందన్ మారథాన్ కార్యక్రమంలో రన్ ఫర్ నేషన్ రన్ ఫర్ మోడీ 2కె వాక్ కార్యక్రమాన్ని "బిజేపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నడ్డి నాగమల్లేశ్వరీ యాదవ్" ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం నుంచి ప్రారంభమై లక్ష్మీ ్మపురం మీదుగా లాడ్జిసెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు పార్టీ నాయకులు,కార్యకర్తలు కళాశాల




విద్యార్థులతో 2కె వాక్ కార్యక్రమం జరిగింది.నడ్డి నాగమల్లేశ్వరీ యాదవ్ మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయని దగ్గర నుంచి అన్ని రంగాల్లో మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని,మహిళలు ఆర్థికంగా నిలబడడం కోసం అనేక సంక్షేమ పథకాలు అందుబాటులో తీసుకొచ్చారని పేర్కొన్నారు.ముస్లీం మహిళలకు త్రిబుల్ తలాక్ చట్టాన్ని ఎత్తివేసి మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారని,మహిళలకు 33శాతం రిజర్వేషన్ తీసుకొచ్చిన ఘనత కూడా మోడీదేనని అన్నారు.జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ మహిళల యొక్క అభ్యున్నతిని,ఆర్థిక విధానాన్ని,విద్యారంగాన్ని,బలోపేతం చేయడం కొరకు నరేంద్రమోడీ అనేక చట్టాలను రూపొందించారన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర హెడ్ క్వార్టర్ ఇన్‌చార్జీ మకుటం శివ,నారీ శక్తివందన్ కార్యక్రమం ఇన్‌చార్జి విజయశ్రీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపారాణి,మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీకళ్యాణి,ఉపాధ్యక్షులు నాగమల్లేశ్వరీ,మహాలక్ష్మీ,స్రవంతి,మౌనిక,బిజేపి జిల్లా కార్యదర్శులు కత్తి మేరీ సరోజిని,ఏలూరి లక్ష్మీ,దుర్గాభవాని,సుకన్య,పాలపాటి రవికుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శులు చరక కుమార్‌గౌడ్,చెరుకూరి తిరుపతిరావు,ఆవుల నాగేంద్ర,పద్మనాభం,దారా అంబేద్కర్,దర్శనమ్ శ్రీనివాస్,యస్వంత్,నాగమోహన్,వెంకటేష్,దర్శి నరసింహారావు,కృష్ణచైతన ్య,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ సీ ఫుడ్ వాచ్ అడ్వైజర్‌గా సరస్వతి రాజు అయ్యర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 4,ప్రభాతవార్త : వర్సిటీలోని సోషియాలజీ సోషల్ వర్క్ విభాగం ప్రొఫెసర్ ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్ ప్రతిష్టాత్మక గ్లోబల్ సీ ఫుడ్ వాచ్ సోషల్ సస్టైనబుల్ అడ్వైజరీ గ్రూపులో సభ్యులుగా నియమితులయ్యారు.అమెరికాలోని లాభాపేక్ష లేని సంస్థగా పేరొందిన మాంటేరీ బే అక్వేరియం సి ఫుడ్ వాచ్ నాణ్యమైన సముద్ర ఉత్పత్తులు,అక్వా కల్చర్,ఫిషింగ్ పద్ధతులను మెరుగుపరచడంలో ఈ సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తుంది.అంతర్జాతీయ



స్థాయిలో ఈ సంస్థకు దక్షిణాఫ్రికా,స్పెయిన్,చైనా,ఇటలీ, స్కాట్లాండ్, ఇండోనేషియా,వియత్నం,చీలి వంటి దేశాల సహాయ సహకారాలునా ్నయి.ఈ సంస్థ తరుపున అకడమిక్ కార్యక్రమాలు నిర్వహణ ,పరిశోధనలు నిర్వహించేందుకు సోషల్ సైన్సెస్ విభాగం నుంచి ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్ కొనసాగనున్నారు.ఇప్పటికే సభ్యత్వం ఉన్న ఆమెకు మరోరెండేళ్ళు తన హోదాను కొనసాగించడం విశేషం,ఈ మేరకు సంస్థ ప్రతినిధులు సరస్వతి రాజు అయ్యర్‌కు ధృవపత్రాలు పంపారు.గ్లోబల్ డిస్టింక్షన్‌లో సరస్వతి రాజు అయ్యర్ మరొకసారి స్థానం పొందడంతో విశ్వవిద్యాలయ ఉపకులపతి అచార్య పి.రాజశేఖర్ అభినందించారు.ఇలాంటి హోదాలు,బాధ్యతలు భవిష్యత్తులో మరిన్ని పొందాలని అక్షాంక్షించారు.అంతర్జాతీయ సంస్థలో ప్రాతినిధ్యం వహించడం వర్సిటీకి గర్వకారణంగా పేర్కొన్నారు.సిడిసి డిన్ ప్రొఫెసర్ కె.మధుబాబు,దూరవిద్య కేంద్రం డైరెక ్టర్ డాక్టర్ బి.నాగరాజు,అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.అబ్రహం లింకన్,ఆంధ్ర యూనివర్సిటీ విశ్రాంత అచార్యులు ఆచార్య ఎన్‌ఏడి పాల్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర,సాంకేతిక రంగాల అభివృద్ధే దేశాభివృద్ధి

గుంటూరు కల్చరల్, మార్చి 4,ప్రభాతవార్త : 21వ శతాబ్ధంలో ప్రపంచంలో అగ్రదేశాల్లో ఒకటిగా మారబోతున్న భారతదేశం వైజ్ఞానిక శాస్త్ర సాంకేతిక రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు రేపటి పౌరులైన విద్యార్థుల పైనే ఉందని నవీన విద్యాసంస్థల చైర ృన్ ఏరువ చిన ్నపరెడ్డి పేర్కొన్నారు.స్థానిక



నగరాలు నవీన హైస్కూల్లో విద్యార్థులచే రూపుదిద్ద కున్న ఫిజిక్స్ కెమిస్ట్రీ మ్యాథమెటిక్స్ బోటనీ జువాలజీ కి సంబంధించిన 100కుపైగా ప్రదర్శనలు సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా ప్రదర్శించారు. రాకెట్సు,లాంచింగ్ స్టేషన్స్, ఉపగ్రహాలు, రోబోటిక్స్, డ్రోన్స్ సోలార్,ఏకో ఫ్రెండ్లీ హౌసెస్ తోటి విద్యార్థులను, తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా చిన ్నపరెడ్డి మాట్లాడుతూ గత 44సంవత్సరాలుగా పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్ కలలకు విద్య ద్వారా సాకారం చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏరువ చిన్నమ్మ,డైరెక్టర్లు నవీన్‌రెడ్డి,ఆనంద్‌రెడ్డి, మాధవి, సునతీ,ప్రధానోపాధ్యాయులు,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టెన్నిస్ క్రీడాకారునికి ఆర్థికసాయం

గుంటూరు స్పోర్ట్స్,మార్చి 4,ప్రభాతవార్త : వి.వి.వి.హెల్త్ హబ్ డైరెక్టర్,రేమాండ్స్ షోరూమ్ అధినేత టి.అరుణ్‌కుమార్ గుంటూరుకు చెందిన జాతీయ టెని ్నస్ క్రీడాకారుడు కె.విన్సెంట్‌కు రూ.17వేలు ఆర్థికసాయం అందజేశారు.విన్సెంట్ ఇటీవల జరిగిన టెన్నిస్ పోటీల్లో రాణిస్తూ జిల్లాకు కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపచేసున్నారని తెలిపారు.వి.వి.వి.హెల్త్ హబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్థికసాయాన్ని అందజేశారు.కార్యక్రమంలో డాక్టర్ ఎం.శివకుమార్,డాక్టర్ వి.వి.రామ్‌కుమార్,టెన్నిస్ కోచ్ జి.వి.ఎస్.ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వార్త

# అరాచక పాలనను అంతమొందిద్దాం: 'పెమ్మసాని'

తెనాలి, మార్చి 4, ప్రభాత వార్త : రాష్ట్రంలో అరాచక పాలనను ప్రజాస్వామ్య పద్దతిలో అంతమొందించడమే లక్ష్యంగా జనసేన, తెలుగుదేశం శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని గుంటూరు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలవనున్న పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.




సోమవారం స్థానిక జనసేన కార్యాలయంలో తెనాలి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా ఎన్నికలకు సిద్ధమవుతున్న నాదెండ్ల మనోహర్‌తో పెమ్మసాని చంద్రశేఖర్ వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఎన్నికల ప్రచార శైలిపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాజుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెనాలి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

### -కాకాని ఆలయ ఉపకమీషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదు

పెదకాకాని,మార్చి4,ప్రభాతవార్త: పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామివారి దేవస్థానమునందు మహాశివరాత్రిబ్రహ్మోత్సవలు మార్చి6తేదినుంచి మార్చి12వతేది వరకు జరుగునాని,మార్చి8వతేదిన రాత్రికి శివకళ్యాణముమార్చి13వతేదిన రథోత్సవము,మార్చి11తేదిన శివాలయం పక్కనవున్న చెరువు



నందు తెప్పొత్సవము అత్యంతవైభవంగా జరుగునని దేవస్థాన ఉపకమీషనరు దాసరి శ్రీరామవరప్రసాదు, పాలకమండలి ఛైర్మన్,అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు.ఈసందర్భంగా ఉపకమీషనర్ మాట్లాడుతూ



అధికసంఖ్యలో భక్తులు కాకాని శివాలయంనికి వస్తారాని,మహశివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లలో భాగంగా దేవాలయ ప్రాంగణము అంతయుప్రత్యేక విద్యుత్‌దీపా లంకరణ,30అడుగుల భారీవిద్యుత కౌట్‌ఆవుట్‌లను దేవాలయప్రాంగణములోను పెదకాకాని మెయిన్‌సెంటర్ నందు ఏర్పాటు చేసినట్లు విశేషపూల అలంకరణతో స్వామి,అమ్మవార్లనిఅందముగా తీర్చిదిద్దుట,శివరాత్రి రోజు శ్రీస్వామివార్ల కళ్యాణమును అత్యంతవైభోపేతముగా నిర్వహించుటంకు ఆలయంలో ప్రత్యేకస్టేజీ ఏర్పాట్లు చేయటజరిగిదాని తెలిపారు.రాష్ట్రనలుమూల నుండి శివాలయంకువచ్చు భక్తులకు ఉచిత అన్నప్రసాదము ఏర్పాటు చేసామని అన్నారు.శివరాత్రి రోజున దాతల ద్వారా భక్తులకు ఉచితపాల పంపీణీ,పెదకాకాని వర్తక సంఘము,వారిచే ఉదయం 11.00గం॥నుండి అన్నప్రసాదవితరణ జరుగునాని,శివాలయం నందు శానిటేషన్‌పై ప్రత్యేక శద్దవహించి అలయమును పరిశుభ్రముగా ఉంచి భక్తులకు ఎటువంటి అసౌకర్యము లేకుండా తగిన ఏర్పాటు చేయుట,వివిధ రకములైన సాంస్కతిక కార్యక్రమములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీభ్రమరాంబసమేతశ్రీ మల్లేశ్వరస్వామి వార్ల కృపాకటాక్షములకు ప్రాతులు కావలసినదిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు: కమిషనర్

గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 4,ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే స్పందనలో అందే ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు అధికప్రాధాన్యత ఇవ్వాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి స్పష్టంచేశారు.సోమవారం నగరపాలక సంస్థ కౌని ్సల్ హాల్లో స్పందన జరిగింది.తొలుత గతవారం స్పందనలో అందిన అర్జీల పరిష్కారంపై సమీక్షించి,స్పందన అర్జీలను విభాగాధిపతే నేరుగా పరిశీలించి పరిష్కరించాలని,సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటే చర్యలకు సిఫార్సు చేయాలని



ఆదేశించారు.ఫిర్యాదులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌ను ఆయా విభాగాధిపతులు పరిశీలించాలని,విభాగాల వారిగా జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంకై ప్రత్యేక సిబ ్బందిని కేటాయించుకోవాలని తెలిపారు.స్పందన అర్జీల అప్‌డేట్స్‌ని ప్రత్యేకంగా విభాగాధిపతులతో ఏర్పాటుచేసిన గ్రూప్‌లో పోస్టు చేసి,పరిష్కారాలపై సమీక్షా చేయాలని అదనపు కమీషనర్‌ను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన స్పందనలో 47ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 8, ఇంజినీరింగ్ విభాగం 14,రెవెన్యూ విభాగం 7, ప్రజారోగ్య విభాగం 4, అకౌంట్స్ విభాగం 1, ఉపాసెల్ విభాగం 13 ఫిర్యాదులు అందాయని,ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# పికిల్‌బాల్ కోర్టు ప్రారంభం

గుంటూరు స్పోర్ట్స్, మార్చి 4,ప్రభాతవార్త : స్థానిక హనుమయ్యనగర్ 1వలైన్‌లోని వివివి హెల్త్ హబ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన పికిల్‌బాల్ కోర్టును ప్రముఖ వైద్యులు డాక్టర్ శివకుమార్,డాక్టర్ రామ్‌కుమార్,ఏపి పికిల్‌బాల్ సంఘం కార్యదర్శి టి.అరుణ్‌కుమార్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ క్రీడాకారులకు క్రీడా గాయాలపట్ల అవగాహన ఎంతో అవసరమన్నారు.వాటిపై సరైన శిక్షణా తరగతులు నిర్వహించాలని కోరారు.సభలో డాక్టర్ ప్రముఖ దయాబెటిక్ వైద్యులు వి.వి.రామ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చాలా అవసరమని,ఇలాంటి క్రీడా సదుపాయాలను ప్రతిఒక్కరూ వినియోగించుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని తెలిపారు.సభలో ఏపి పికిల్‌బాల్ సంఘ కార్యదర్శి ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ ఇండియాలో ఇప్పుడిప్పుడే పికిల్‌బాల్ క్రీడ బాగా ప్రాచుర్యం చెందుతుందని తెలిపారు.గుంటూరులో వివివి హెల్త్‌హబ్ ఆద్వర్యంలో పికిల్‌బాల్ కోర్టును ఏర్పాటుచేయడం విశేషమని,రాబోయే రోజుల్లో గుంటూరు వాసులు దీన్ని వినియోగించుకొని మేటి క్రీడాకారులుగా తయారు కావాలని ఆయన కోరారు.సభలో తొలుత రేమాండ్స్ షోరూం అధినేత,వివివి హెల్త్‌హబ్ డైరెక్టర్ టి.అరుణ్‌కుమార్ అధ్యక్షత వహించి ప్రసంగించారు.అనంతరం ముఖ్యఅతిధులు కోర్టును ప్రారంభించి కొద్దిసేపు ఆడి ఆహుతులను అలరించారు.కార్యక్రమంలో న్యాయవాది చిగురుపాటి రవీంద్రబాబు,డాక్టర్ డి.వి.కోటేశ్వరరావు,సుష్మా చౌదరిలు అతిధులుగా విచే ్చసి ప్రసంగించారు.టెన్నిస్‌కోచ్ జివిఎస్ ప్రసాద్,బి.కృష్ణారావు,పిఈటీలు జి.జె.కిషోర్,చక్రీ,తిరుపతిరావు,పిడీలు నాగరాజు పాల్గొనా ్నరు.

## 'సిద్ధం' సభలు చూసి తెదేపా యుద్ధం విరమించి

# పారిపోతుంది : మంత్రి 'అంబటి'

సత్తెనపల్లి, మార్చి 4 ప్రభాతవార్త : సిద్ధం సభలు చూసి టిడిపి యుద్ధం విరమించి పారిపోతుందని రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సోమవారం బూత్ కమిటీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బూత్ కన్వీనర్ల విధులు, బాధ్యతలు విజయవంతంగా నిర్వహిస్తే గెలుపు




సులభంగా ఉంటుందన్నారు. పట్టణం, రూరల్, ముప్పాళ్ళ మండలాల పోలింగ్‌బూత్ కన్వీనర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతిపక్షం వైపు నుండి తీసుకువచ్చే ఒక్క ఓటు రెండు ఓట్లతో సమానమన్నారు. గ్రామాలలో చిన్నచిన్న విభేదాలు వీడి ఐక్యంగా పని చేయాలన్నారు. రూ.2.75 లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జమ చేశారని తెలిపారు. పవన్‌కళ్యాణ్ ఎక్కడి నుండి పోటీచేస్తారో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. ప్రజల ఆదరణతోనే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వం..రైతు ప్రభుత్వం...: కిలారి

పొన్నూరు, మార్చి 4,ప్రభాతవార్త: రైతు ప్రభుత్వం జగన్ ప్రభుత్వమని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం అక్కడ జరిగిన సభలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రైతు ప్రయోజనం కోసం అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతులకు వ్యవసాయంలో సాయం చేసేందుకు కొంత మొత్తాన్ని రైతు ఖాతాల్లో వేసి ఆదుకొంటున్నారన్నారు. గత ప్రభుత్వాల



హయంలో నకిలి పురుగుమందులు, నకిలి విత్తనాలు ఈ విధంగా రైతులు ఎంతో దగా పడ్డారన్నారు. జగన్మోహనరెడ్డి వచ్చాక రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు సరఫరా చేస్తున్నారన్నారు. వేసిన పంటలకు ప్రారంభంలోనే గిట్టుబాటు ధరను కూడా ప్రకటిస్తున్నారన్నారు. గిట్టుబాట ధరను ప్రకటించి అమలు చేస్తున్న ఘనత దేశంలోనే జగన్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వాన్ని మళ్ళీ గెలిపించుకోవాల్సి న బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'పఠనంతో విషయ పరిజ్ఞానం'

గుంటూరు విద్య, మార్చి 4,ప్రభాతవార్త : గ్రంథాలయాలు విజా ్ఞన భాండాగారాలని,గ్రంథాలయ పుస్తక పఠనం వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని,విషయ పరిజ్ఞానం పెరుగుతుందని విద్యార్థు లందరూ పుస్తక పఠనాన్ని అలవర్చు కోవాలని, గ్రంథాలయ పుస్తక పఠనం వలన ప్రపంచ



జ్ఞానం కలుగుతుందని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు.శాఖాగ్రంధాలయంలో "చదవడం అంటే మాకిష్టం" కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంథాలయ నిరా ్వహకురాలు పి.సుభాషిణి అధ్యక్షతన ఏర్పాటుచేయబడిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మోహనరావు పాల్గొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.శివయ ్య,గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి,విశ్రాంత ఉపాధ్యాయులు గుగ్గిలం సాయిబాబు,మంజుల,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'సామాజిక న్యాయానికి అధిక ప్రాధాన్యత'

గుంటూరు విద్య, మార్చి 4,ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ ప్రకటించిన పార్లమెంట్ సభ్యుల తొలి జాబితాలో సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇవ్వడం గమనించదగ్గ విషయమని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భాజపా గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి వి.పాండురంగ విఠల్ తెలిపారు.దేశంలో కుల,మత,వర్గాలకు సమన్యాయం ఒక్క బిజేపి తోనే సాధ్యం మహిళలకు,బిసీలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి సీట్లను కేటాయించడం ద్వారా దేశంలో సామాజిక న్యాయం బిజేపి తోనే సాద్యం అని రుజువైందని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.పాండురంగ విఠల్ అన్నారు.ముఖ్యంగా బిసీలకు సుమారు 30శాతం సీట్లను కేటాయించడం ద్వారా బిసీల అభ్యున్నతికి బిజేపి కట్టుబడి ఉందని మరోసారి రుజువైందని ఆయన వెల్లడించారు.

# ఉత్తమ మహిళా ప్రిన్సిపాల్‌గా ప్రమీలరాణి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 4,ప్రభాతవార్త : వర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆవుల ప్రమీలారాణి ఉత్తమ మహిళా ప్రిన్సిపాల్‌గా అవార్డును పొందారు.అసోసియేషన్ ఆఫ్ ఫార్మసీ టీచర్స్ ఆఫ్ ఇండియా (ఏపిటిఐ) ఏపి స్టేట్ బ్రాంచ్ ఉమెన్ ఫారం ఈ మేరకు అవార్డును ప్రకటించింది.సుదీర్ఘకాలం నుంచి ఫార్మసీ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రమీలరాణి కళాశాల అభివృద్ధిలో తన ముద్రను వేసుకున్నారని చెప్పవచ్చు.భారత ప్రభుత్వం అందించే ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకుల సాధనలో ఫార్మసీ కళాశాల జాతీయస్థాయిలో




నిలవడం గమనార్హం.బోధన,పరిశోధన రంగాల్లో కళాశాలను దినదినాభివృద్ధి చెందిస్తూ ముందుకు నడిపిస్తున్నారు.ఈ సేవలను గుర్తించిన ఏపిటిఐ ప్రమీలరాణికి అవార్డు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ ప్రమీలరాణిని అభినందించారు.తను సాధించిన ఈ ఘనత వర్సిటీకి గర్వకారణంగా పేర్కొన్నారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర ్భంగా రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ,సిడిసి డీన్ ప్రొఫెసర్ కె.మధుబాబు,ఓఎస్‌డి ప్రొఫెసర్ కె.సునీత,దూరవిద్య డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు,పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఉదయ్‌కుమార్,ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రవిశంకర్‌రెడ్డి,తదితరులు ప్రమీలరాణికి అభినందనలు తెలిపారు.

# మంగళగిరిలో భారీగా రేషన్ బియ్యం పట్టివేత

మంగళగిరి, మార్చి 4,ప్రభాతవార్త : మంగళగిరి నగరంలో సోమవారం నూజివీడు నుంచి నెల్లూరు వెళ్తున్న అక్రమ రేషన్ బియ్యం లోడు కలిగిన లారీని అధికారులు పట్టుకున్నారు.పౌర



సరఫరాల శాఖ,విజిలెన్స్ శాఖాధికారుల సంయుక్తాధ్వర్యంలో దాడులు నిర్వహించి కాజ టోల్‌గేట్ వద్ద లారీని ఆపి తనిఖీలు చేయగా భారీగా రేషన్ బియ్యం రవాణా జరుగుతున్నట్లు తేలింది.310కి ్వంటాళ్ళు,620బస్తాలుకలిగిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్థార్ దుర్గారావు తెలిపారు. విజిలెన్స్ సిఐ శ్రీహరి,ఎస్పీ ఈశ్వర్ పాల్గొన్నారు.

**ఆ రైస్ మిల్లు నుండి భారీస్థాయిలో అక్రమ రవాణా:**

మంగళగిరి నుండి తెనాలి వెళ్ళే రహదారిలో గుంటూరు చానల్ ప్రక ్కన ఉన ్న ఓరైస్ మిల్లు అక్రమ రేషన్ రవాణాకు వేదిక గా నిలుస్తుందని చెబుతున్నారు.సదరు రైస్‌మిల్లు నిర్వాహకుడి ఆధీనంలో ఎర్రబాలెంలో ఓ గోడౌన్‌ను తీసుకొని భారీగా రేషన్ బియ్యాన్ని నిల్వ చేస్తున్నట్లు సమాచారం.అక్కడ నుంచి విజయవాడతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు రేషన్ అక్రమంగా సరఫరా చేస్తున ్నట్లు తెలుసు ్తుంది.సదరు రైస్ మిలు ్ల యజమానిపై ఇప్పటికే పలుమారు ్ల పెద్దఎత్తున ఫిర్యాదులు వచి ్చనప్పటికీ యధేచ్ఛగా రేషన్ అక్రమ రవాణా కొనసాగుతుందంటే అధికారుల అండదండలు ఏ మేరకు ఉనా ్నయో అర్థం చేసుకోవచ్చు.మిగిలిన రేషన్ మాఫియా ను కేసుల్లో ఇరికించి సదరు రైస్ మిల్లు యజమానిని మాత్రం ఎందుకు కాపాడుతున్నారో వారికే తెలియాలని పలువురు పేర్కొంటున్నారు.ఏదేమైనా మంగళగిరి కేంద్రంగా కొనసాగే రేషన్ అక్రమ రవాణాకు ఎప్పుడు అడ్డుకట్ట పడుతుందో వేచిచూడాలి.

## మహాశివరాత్రికి ముస్తాబవుతున్న ఉప్పలపాడు విద్యుత్ ప్రభ



నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో తెలగ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న విద్యుత్ ప్రభ సిద్ధమైంది. ప్రభకు అలంకరణ చేసేందుకు సంఘీయులు సిద్ధమయ్యారు. 80 అడుగుల మేరకు విద్యుత్ ప్రభను నిర్మించారు. కుల, మత అనే భేదం లేకుండా గ్రామంలో ప్రతి ఏడాది సాంప్రదాయంగా విద్యుత్ ప్రభను నిర్మించి త్రికోటేశ్వరస్వామి చెంతకు తరలిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో ఈ ఏడాది కూడా భారీ విద్యుత్ ప్రభ నిర్మాణం వేగంగా జరుగుతుందని తెలియజేశారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నట్లు పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, గ్రామోత్సవం ప్రభ నిర్మాణ కార్యక్రమంలో ఉంటాయని తెలిపారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ ప్రభ నిర్మాణంలో భాగస్వాములు అవుతారని ఆచారంగా ఈ కార్యక్రమం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలియజేశారు.

## సెయింట్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త : సెయింట్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, శ్రీకృష్ణచైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ కొల్లి బ్రహ్మయ్య పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వృద్ధురాలికి నాలుగు చక్రాల సైకిల్‌ను కొల్లి బ్రహ్మయ్య అందజేశారు. అదే విధంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించిన సన్నిహితులకు, స్నేహితులకు అభినందనలు తెలిపారు. సమాజ సేవా కార్యక్రమాల్లో భవిష్యత్తులోనూ ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా కొల్లి బ్రహ్మయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నార్ల మారుతీబాబు, జియా, గోదా రమేష్, ఎన్.హనుమంత్‌ప్రసాద్, మంజూర్‌వలి, డి.మల్లికార్జున, బసవేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'జయహో బిసి' ని విజయవంతం చేయండి : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త : జయహో బిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బిసి నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ స్థానిక కార్యాలయం నుండి మధ్యాహ్నం 1 గంటకు ర్యాలీగా బిసి గర్జనకు బయల్దేరి వెళ్తామన్నారు. బిసిలతో పెట్టుకుంటే ఏ రాజకీయ పార్టీ అయినా భూస్థాపితం అవుతుందన్నారు. బిసి కార్పోరేషన్‌లను వైకాపా నిర్వీర్యం చేసిందన్నారు. అధికారపార్టీని రానున్న ఎన్నికల్లో బిసిలు ఓడించాలన్నారు. బిసిలు ఐక్యంగా ఉండి తమ బలాన్ని నిరూపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బిసి గర్జనతో అధికారపార్టీకి గుబులు పుట్టాలని డాక్టర్ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, మాజీ ఎంపిపి కడియం కోటి సుబ్బారావు, నరసింహారావు, కొక్కెర గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో 7177 ఇళ్ళ పట్టాల పంపిణీ : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త : పట్టణంలో 7177 మందికి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మొత్తం 150 ఎకరాలలో లబ్దిదారులకు ప్లాట్‌లను ఏర్పాటు చేసి అందించడం జరిగిందని ఆయన తెలియజేశారు. సోమవారం స్థానిక టౌన్‌హాల్లో లబ్దిదారులకు ఎమ్మెల్యే గోపిరెడ్డి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పేదలపక్షాన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం నిలిచిందన్నారు. రాష్ట్రం మొత్తం 22 లక్షల పట్టాలను చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. 70 సంవత్సరాల రాష్ట్ర చరిత్రలో కనివిని ఎరుగని విధంగా ప్రజలకు మంచి జరిగిందన్నారు. పట్టణంలోని లబ్దిదారులకు 157 ఎకరాలలో వెంచర్లు ఏర్పాటు చేశామన్నారు. పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఒక సెంటు స్థలం కావాలంటే రూ.15 నుండి రూ.25 లక్షలు అవుతుందన్నారు. అటువంటిది పట్టణానికి అతి సమీపంలో జగనన్న కాలనీని నిర్మించామన్నారు. అవసరమైనటువంటి వీధి దీపాలు, రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేశామన్నారు. పేదలు ఇబ్బంది పడకుండా రిజిస్ట్రేషన్ సైతం పేదలకు ఉచితంగా ప్రభుత్వం చేసి ఇచ్చిందన్నారు. రొంపిచర్ల, చింతలపాలెం, గోగులపాడు గ్రామాలలో టిడిపి పేదలకు స్థలాలు రాకుండా కోర్టుకు వెళ్ళారని తెలిపారు. వాలంటీర్ వ్యవస్థను నాశనం చేసేందుకు చంద్రబాబు, టిడిపి నాయకులు కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ



నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త : మండలంలోని గోనెపూడి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం పర్యటించారు. గ్రామంలోని పరుచూరి రామయ్య కుటుంబాన్ని ఈ సందర్భంగా ఆయన పరామర్శించారు. రామయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామయ్య మృతిపట్ల ఆయన సంతాపాన్ని తెలియజేశారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా అంత్యక్రియలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రామయ్య మృతి బాధాకరమన్నారు. వారి కుటుంబానికి వ్యక్తిగతంగానూ, పార్టీపరంగా అండగా నిలుస్తామని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో మాక్ పార్లమెంట్

నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త : తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో మాక్ పార్లమెంట్‌ను నిర్వహించారు. వివరాలను ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ సోమవారం తెలియజేశారు. నవభారత నిర్మాణానికి యువత సహకారం ఎంతో విలువైందని ఆయన తెలిపారు. యువతో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కేంద్ర యువజన వ్యవహారాలు, కేంద్ర మంత్రిత్వశాఖ, నెహ్రూయువకేంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యూ ఇండియా, న్యూ ఇన్షియేటివ్స్, నారీశక్తి, గరీబ్ కళ్యాణ్, మన్‌కీబాత్, ఎంపవరింగ్, స్పోర్ట్స్, సాఫ్ట్‌పవర్, చిరుధాన్యాల ఉత్పత్తి తదితర అంశాలపై విద్యార్థులు చర్చించారు. జిల్లా అధికారి దేవిరెడ్డి కిరణ్మయి అధ్యక్షత వహించారు. యువత రాజకీయాల్లోకి వస్తే ప్రపంచంలోనే ఇండియాను అగ్రగామిగా నిలపవచ్చని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ మాట్లాడుతూ యువత ప్రజా సమస్యలతో నిమగ్నమయ్యేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఓ ఎం.సాంబశివరావు, అధికారులు డాక్టర్ కె.క్రాంతికుమార్, డి.హనుమంతరావు, జగదీష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించాలి : కలెక్టర్

నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌ను సోమవారం పల్నాడు జిల్లా



ఐసిపిఎస్ డిసిపియు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహిళలకు, చిన్నారులకు ప్రభుత్వ పథకాలను, మెరుగైన సేవలను అందించాలని కలెక్టర్ వారికి సూచించారు. అక్షరాస్యత పెంచేందుకు, మహిళల రక్షణకు ప్రభుత్వ చట్టాలపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు అమలు చేయాలని కలెక్టర్ ఎల్.శివశంకర్ వారికి ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఎన్‌పవర్‌మెంట్ ఆఫీసర్ కె.ఉమారాణితో పాటు అధికారులు జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ డి.శౌరిరాజు, పిఓ వై.ప్రశాంత్‌కుమార్, లీగల్ ఆఫీసర్ జె.ప్రశాంతి, కౌన్సిలర్ కనిగిరి శ్రీనివాసరావు, ఎస్‌డబ్ల్యు కందుల శైలజా, డేటా ఎనలిస్ట్ ఎం.విజయ్, ఔట్‌రీచ్ వర్కర్ బిందు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## శరత్‌బాబు అరెస్ట్‌కు నిరసనగా ప్లకార్డులతో ప్రదర్శన

నాదెండ్ల, మార్చి4, ప్రభాతవార్త: రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌బాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మండలంలోని అమీన్‌సాహెబ్ పాలెం గ్రామంలో



ఉన్న ఎన్టీఆర్ విగ్రహం ముందు సోమవారం పార్టీనాయకులు ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రతిపక్ష నాయకులమీద, వారి కుటుంబసభ్యుల మీద అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందిపెడుతున్న ముఖ్యమంత్రి జగన్‌ను, వైసిపిని రానున్న ఎన్నికలలో ప్రజలు గద్దెదించటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రత్తిపాటి పుల్లారావును చంద్రబాబునాయుడు ప్రకటించిన కొద్ది గంటలలోనే వారి కుమారుడు శరత్‌బాబున అక్రమంగా అరెస్ట్ చేశారని వారు ఆరోపించారు. రానున్న ఎన్నికలలో చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రత్తిపాటి భారీ మెజారిటీతో గెలవనున్నారని తెలుసుకున్న ముఖ్యమంత్రి ఏ విధంగానైనా ప్రత్తిపాటిని ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో ప్రత్తిపాటి కుటుంబసభ్యులపై అక్రమకేసులు పెట్టారని వారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు, గ్రామ టిడిపి నాయకులు గుర్రం రామారావు, పూనాటి జగన్నాథం, గుర్రం సింగయ్య, కామినేని రత్తయ్య, పూనాటి సుబ్బారావు, పూనాటి మోహన్‌రావు, తొండపు గురవయ్య, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## శరత్ అక్రమ కేసునుంచి బయటపడాలని త్రికోటేశ్వరునికి పూజలు



చిలకలూరిపేట, మార్చి4, ప్రభాతవార్త: మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌బాబుపై జగన్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులనుంచి బయటపడాలని సోమవారం కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని రాష్ట్ర తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, నియోజకవర్గ తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి, పలువురు మహిళా కార్యకర్తలు దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఇలాంటి కేసులు ప్రత్తిపాటి కుటుంబంపై ఎన్నిపెట్టినా రానున్న ఎన్నికలలో చిలకలూరిపేట నియోజకవర్గంనుంచి ప్రత్తిపాటి అఖండమెజారిటీతో గెలవనున్నారని వారు తెలిపారు.

## రోటరీ ,వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

చిలకలూరిపేట, మార్చి4, ప్రభాతవార్త: విద్యార్థులు సరైన లక్ష్యాన్ని ఏర్పరుచుకొని అందుకు తగిన విధంగా చిత్తశుద్ధితో కష్టపడి చదువుకున్నట్లయితే వారు విజయపథంలో పయనించగలరని



చిలకలూరిపేట రోటరిక్లబ్ అధ్యక్షుడు కాపు వెంకట్రావు అన్నారు. సోమవారం చిలకలూరిపేట రొటరిక్లబ్, వివేకానంద సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో సాంఘీక, సంక్షేమ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు, మురికిపూడి హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు వారికి కావలసిన స్టేషనరీని అందచేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి కార్యదర్శి వలేటి వెంకట సత్యనారాయణ, సేవా సమితి సభ్యులు బ్రహ్మం, కొప్పురావూరి సాంబశివరావు, వాసుదేవరావు, కె ప్రసాదరావు, మద్ది శ్రీనివాసరావు, చిలకలూరిపేట రోటరిక్లబ్ కార్యదర్శి ఆళ్ల వేమనరెడ్డి, కొల్లా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

### షేక్ ఆలీమాబి మృతికి 'మల్లెల' సంతాపం



చిలకలూరిపేట, మార్చి4, ప్రభాతవార్త: పసుమర్రు ముస్లీం బజారుకు చెందిన షేక్ అలీమాబి అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆమె మృతికి సంతాపాన్ని వెలిబుచ్చారు. కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించి వైసిపి నాయకులు మల్లెల కోటేశ్వరరావు ద్వారా ఆలీమాబి కుటుంబసభ్యులకు రూ10వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. కాగా వైసిపి నాయకులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ మస్తాన్‌వలి, పార్టీ నాయకులు మైలా రాజేష్, షేక్ అల్లాభక్షు, షేక్ సలాం, షేక్ దరియాహుస్సేన్, షేక్ సుభాని, షేక్ పార్దుల్లా, షేక్ ఖాదర్‌వలి, బొంతా రమణయ్య, పల్లెపోగు చంటి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.


## మృతుల కుటుంబాలకు 'కన్నా' పరామర్శ



సత్తెనపల్లి, మార్చి 4 ప్రభాతవార్త : మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సోమవారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. ముప్పాళ్ల మండలంలోని ఇరుకుపాలెం గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలోని బొమ్మిశెట్టి చౌడయ్య మృతి వార్త తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళారు. ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా రాజుపాలెం మండలం అంచులవారిపాలెం గ్రామంలో వెంకటసుబ్బమ్మ కనుమూశారు. ఆమె భౌతికకాయానికి కన్నా లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కన్నా వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గీతమ్స్ లో ఉత్సాహంగా వీడ్కోలు వేడుక

వినుకొండ, మార్చి4, ప్రభాతవార్త: గీతమ్స్ విద్యా సంస్థల ఫేర్వేల్ డే వేడుకలు స్థానిక నర్సరావుపేట రోడ్డులోని గంగినేని కళ్యాణ మండపం నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరయ్యారు. ముందుగా జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పూర్వ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గత ఏడాది 10వ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి



సన్మానించారు. అలాగే వివిధ పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు షీల్డ్, ప్రశంసా పత్రాలు ఎమ్మెల్యే బహుకరించారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ గీతమ్స్‌లో విద్య అభ్యసించిన విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. యాజమాన్య బృందం, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే బొల్లాను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి, రవీం ద్ర సుభాని, మార్కెట్‌యార్డు ఛైర్మన్ చిన్నబ్బాయి, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానానికి రూ.20వేలు అందజేసిన మల్లెల



చిలకలూరిపేట, మార్చి4, ప్రభాత వార్త: పట్టణంలోని పెదనందిపాడు రోడ్డులో ఉన్న మారుతీనగర్‌లో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ 4వ వార్షికోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు, ఆకుపూజ, వడమాలసేవ, సింధూరపూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా అన్నదానానికి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు రూ20వేలు విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మల్లెల కోటేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



చిలకలూరిపేట, మార్చి 4, ప్రభాత వార్త: మున్సిపల్ పారిశుధ్య కార్మికులు దీర్ఘకాలంగా అనేక సమస్యలతో బాధపడుతున్నారని, తక్షణమే వాటిని పరిష్కరించాలని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ అన్నారు. ఈమేరకు సోమవారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, నాయకులతో కలసి మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావును కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సుబ్బాయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల జీతాలను రూ21వేలకు పెంచుతూ జారీచేసిన జిఓను వెంటనే అమలుచేయాలని, బకాయిఉన్న జనవరి, ఫిబ్రవరి నెలల జీతాలను వెంటనే అందచేయాలని కమీషనర్‌ను కోరారు. సమ్మెసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 100 శాతం పండుగ అడ్వాన్స్ జిఓను అమలుచేయాలని, పూర్తిగా శిధిలమైన పుష్‌కార్టుల స్థానంలో కొత్తవి కొనుగోలుచేయాలని ఆమె కోరారు. ట్రాక్టర్లు, పెద్దవాహనాల డ్రైవర్లకు రూ24,500 ఇవ్వాలని ఆమె డిమాండ్‌చేశారు. ఈ అంశాలపై కమీషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, బొంతా భగత్‌సింగ్, వర్కర్స్ యూనియన్ నాయకులు చెంచయ్య, రామాంజనేయులు, నారాయణ, సురేష్, నాగేశ్వరరావు, జయరావు తదితరులు పాల్గొన్నారు.

## వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తిచేయలేని వైసిపికి ఎస్టీలను ఓటు అడిగే హక్కులేదు

చిలకలూరిపేట, మార్చి4, ప్రభాతవార్త: వేసవికాలం రాకముందే ఎస్‌టి తండావాసులు నీటికష్టాలను ఎదుర్కొంటున్నారని ఎపి గిరిజనసంఘల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి శ్రీనునాయక్ అన్నారు.



సోమవారం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి, రేమిడిచర్ల, చక్రాయపాలెం, రావులా పురం, దోమలగూడెం, సోలాయపాలెం, హనుమాపురంతోపాటు అయా గ్రామాలలోని ఎస్‌టి ప్రజలు భూగర్భ జలాలపై ఆధారపడుతున్నారని అన్నారు. వేసవికాలం రాకముందే బోర్లు ఇంకిపోతున్నాయని అన్నారు. కొద్ది రోజుల క్రితం మాచర్ల నియోజకవర్గంలో మల్లవరం తండాలో మంచినీటి సమస్యపై బాణావతు సామినిబాయి అనే మహిళ మృతి చెందిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వినుకొండ పర్యటన సందర్భంగా పల్నాడుజిల్లాకు రూ 10కోట్లు విడుదల చేస్తున్నామని చెప్పడంతో కొంత వరకైనా నీటి కష్టాలు తప్పుతాయని ఆశించిన తండావాసులు ఆశలు అడియాసలయ్యాయని దుయ్యబట్టారు. ఎన్నికలమందు వరికశెల ప్రాజెక్ట్ పూర్తిచేస్తామని చెప్పి పల్నాడు ప్రజల చేత ఓట్లు వేయించుకొని గెలిచాక వుత్తిత్తి శంఖుస్థాపనలే చేశారని అన్నారు. వారి మంచినీటి కష్టాలు తీర్చలేని వైసిపి నాయకులు, ముఖ్యమంత్రి, ఎస్‌టీల ఓట్లు అడిగే హక్కు కోల్పోయారని అన్నారు. ఇప్పటికైనా వారి సమస్య తీర్చకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘాల నాయకులు బి చిననాయక్, దేవరడేవిడ్‌లు పాల్గొన్నారు.

## గణపవరంలో పట్టపగలు ఇంట్లో చోరీ



నాదెండ్ల, మార్చి4, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామంలో సోమవారం పట్టపగలు దొంగలు పడ్డారు. గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాసరావు కుటుంబసభ్యులు పనుల మీద బయటకు వెళ్లగా దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువా పగులగొట్టి బీరువాలోని 4 సెవర్ల బంగారు అభరణాలు, 40వేలు నగదును దోచుకున్నారు. కాగా ఇంటికి తిరిగివచ్చిన శ్రీనివాసరావు కుటుంబసభ్యులు బీరువా తెరిచి ఉండటం, బీరువాలోని దుస్తులన్నీ చెల్లాచెదురుగా పడవేసి ఉండటాన్ని గమనించారు. దొంగతనం జరిగిందని భావించి బీరువాలో ఉంచిన బంగారు వస్తువులు, నగదుకోసం వెతికారు. అవి కనిపించకపోవడంతో శ్రీనివాసరావు నాదెండ్ల పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదుచేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### జిల్లా మహిళా - శిశు సంక్షేమశాఖలో దరఖాస్తుల స్వీకరణ

నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త : జిల్లా మహిళా - శిశు సంక్షేమశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, పి.డి. ఉమారాణిలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జిల్లా కార్యాలయంలో దరఖాస్తులను అందించాలన్నారు. జిల్లా వన్‌స్టాఫ్ సెంటర్ నందు కాంట్రాక్ట్ పద్ధతిపై అభ్యర్థులు పని చేసేందుకు సిద్ధమవ్వాలన్నారు. ఆసక్తి కలిగినవారు హెచ్‌టిటిపిపి//పల్నాడుడాట్‌ఏపిడాట్‌జిఓవిడాట్‌ఇన్ అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకొని పూర్తి చేయాలన్నారు. నాల్గవ తేదీ నుండి దరఖాస్తులను స్వీకరిస్తామని, 22వతేదీలోపు కార్యాలయ పని దినాలలో దరఖాస్తులను అందించాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌తో పాటు పి.డి.ఉమారాణి తెలిపారు.

### జాతీయ మానవహక్కుల మండలి రాష్ట్ర సెక్రటరీగా కమలాకర్‌రెడ్డి



నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త : జాతీయ మానవహక్కుల మండలి రాష్ట్ర జనరల్ సెక్రటరీగా (ఇంజనీరింగ్ విభాగం) పట్టణానికి చెందిన ప్రముఖ ఇంజనీర్ అండ్ ప్లానర్ కొమ్మసాని కమలాకరరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వివరాలను వారు తెలియజేశారు. ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన జాతీయ మానవహక్కుల మండలి జాతీయస్థాయి సెమినార్‌లో రాష్ట్ర సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రామన్నకు జాతీయ ఛైర్మన్ డాక్టర్ సంపత్‌కుమార్ సత్కరించారన్నారు. ఆయా జిల్లాలకు సంబంధించి కుమార మంగళం, ప్రకాష్, ఎన్‌ఎన్‌వివిఎస్‌ఎస్ మూర్తి, ఆర్.సతీష్‌కుమార్, వి.సంతోష్, అబ్దుల్ రహీం, జిలానీ, ప్రసాద్‌రెడ్డి, బొందిలి శంకర్, ఎం.శ్రీనివాస్, రామ్మోహన్, వేణుగోపాల్ తదితరులు ఎంపికైనట్లు రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొమ్మసాని కమలాకరరెడ్డి తెలియజేశారు.

## ఘనంగా కలశ ప్రతిష్ఠ మహోత్సవం



నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త : స్థానిక వినుకొండ రోడ్డులోని బైపాస్ జంక్షన్‌లో వేంచేసియున్న శ్రీ జ్ఞాన సరస్వతీ దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. కలశ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అన్నపూర్ణయ్య సిద్ధాంతి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డాక్టర్ కె.జె.మోహన్‌రెడ్డి, సెక్రటరీ గుంటూరు వెంకట సీతారామాంజనేయులు (రాము), జి.ఆదినారాయణ, బ్రహ్మయ్య, హనుమంతరావులు ప్రత్యేక కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆలయ గోపురాలపై కలశ స్థాపన వైభవంగా జరిగిందని కమిటీ తెలియజేసింది. ఏడు దేవతామూర్తుల గోపురముల ప్రతిష్ఠ సాంప్రదాయంగా నిర్వహించినట్లు అన్నపూర్ణయ్య సిద్ధాంతి తెలియజేశారు. అదే విధంగా జ్ఞాన సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## నేడు శ్రీ అభయాంజనేయస్వామి తిరునాళ్ల

నరసరావుపేట, మార్చి 4 ప్రభాతవార్త : స్థానిక వినుకొండ రోడ్డులోని శ్రీనివాసా గిరిజన కాలనీలో



వేంచేసియున్న శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ 26వ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు పరుచూరి ఉదయ్‌కిషోర్ సోమవారం తెలియజేశారు. వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి వివిధ రకాల విశేష పూజలు, అలంకరణలు జరుగుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు. సాయంత్రం ఆలయ ఆవరణలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని భక్త బృందం పేర్కొంది.

# ఎన్నికలను నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి: కలెక్టర్

బాపట్ల,మార్చి 4,ప్రభాతవార్త: ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.స్థానిక స్పందన సమావేశపు మందిరంలో సోమవారం ఎం.సిసి కమిటి అధికారులకు శిక్షణా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రాగానే అధికారులు అప్రమత్తం కావాలన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి మండల స్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత ఎంసిసి కమిటి పై ఉందన్నారు.అధికారిక సమావేశాలు నిర్వహించరాదన్నారు.ఏదైనా ప్రారంబించే కార్యక్రమాలకు నిషేదం వర్తిస్తుందన్నారు. ఎన్నికలలో పోటీ చేసే పార్టీలు అయా అభ్యర్థులకు సమాన అవకాశాలు ఎన్నికల కమీషన్ కల్పిస్తుందన్నారు. అభ్యర్థుల ప్రచారాలు,సభలు,సమావేశాలపై నిశిత పరిశీలన నిఘా ఉండాలన్నారు.ఆ పార్టీలు వెచ్చిస్తున్న వాటిని అభ్యర్థుల ఖర్చులను ఎప్పటికప్పుడు పరిశీలించి నమోదు చేయాలన్నారు. విభిన్న రీతిలోప్రచారాలు ఉంటాయని వాటిని గుర్తించాలన్నారు. ముఖ్యంగా నగదు,వస్తువలు,ఇతర బహుమతులతో ఓటర్లను ప్రబావితం చేయడం నిబందనలను ఉల్లంఘించడమేనన్నారు.అధ్యాత్మిక ప్రార్థన మందిరాలలో అభ్యర్థులు సమావేశాలు నిర్వహించరాదన్నారు.ఇలాంటి వాటితో ప్రజలను ప్రలోబపెట్టే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిబందనలను పకడ్బందిగా అమలు చేయాల్సిన బాధ్యత ఎంసిసి అధికారులపై ఉందన్నారు.మండల స్థాయిలోని ఇతర కమిటి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనియేయాలని అయన పలు సూచనలు చేశారు.ముందుగా జిల్లా ప్రణాళిక అధికారి కె.శ్రీనివాసరావు ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య,తదితరులు పాల్గొన్నారు.



## స్పందన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

బాపట్ల,మార్చి 4,ప్రభాతవార్త: స్పందన అర్జీలను నిర్ణిత గడువులోగా అధికారులు పరిష్కారం చూపాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి శ్రీధర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పునరావృతం అవుతున్నాయన్నారు.ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి ప్రజలకు మేలు జరిగేలా చూడాలన్నారు. రెపల్లె అర్డీవో వద్ద మూడు,సర్వే ల్యాండ్స్ రికార్డ్సు శాఖలో రెండు,చీరాల అర్డీవో వద్ద రెండు,సిపిడిసిఎల్ వద్ద రెండు,పోలీస్‌శాఖలో ఏడు అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. చుక్కల భూమి నుంచి తొలగించాలంటూ వచ్చిన దరఖాస్తులు 19 పెండ్డింగ్‌లో ఉండటం పై ఆయన అరా తీసారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల పంపిణి కొరకు కొన్ని మండలాలలో నేటికి భూమి గుర్తించకపోవడం ఏమిటని తహశీల్దాలను నిలదీశారు.ప్రత్యేక దృష్టి సారించి భూమి గుర్తించాలని,సత్వరమే అభూమిని కేటాయిండానికి చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు సమర్థంగా నిర్వహించాలని సూచించారు.ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణిలో మండల స్థాయి అధికారుల జాప్యం పై ఆయన అసహనం వ్యక్తం చేశారు.మిగ్ జాం తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు ఈ నెల ఆరో తేదిన నష్ట పరిహారం పంపిణి జరగనుందన్నారు. పల్స్‌పోలియో చుక్కల మందు కార్యక్రమం నూరుశాతం లక్ష్యాలు చేరుకునేలా పర్యవేక్షించాలన్నారు. నిర్మాణాలు పూర్తి చేసిన 18 గ్రామ సచివాలయాలు,10 రైతు భరోసా కేంద్రాలు,7 ఆరోగ్య కేంద్రాల భవనాలను వారంలోగా ప్రారంబించాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు లక్ష్యం మేరకు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,బాపట్ల ఆర్డీవో జి.రవీందర్,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వాన్ని చాటుకున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

### వికలాంగురాలి పట్ల సహృదయ భావంతో సమస్యను అడిగి తెలుసుకున్న ఎస్పీ

బాపట్ల, మార్చి 4,ప్రభాతవార్త: బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మానవత్వాన్ని చాటుకున్నారు.స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చీరాల మండలం పిట్టువారిపాలెంకు చెందిన పిట్టు మల్లేశ్వరి పుట్టుకతోనే వికలాంగురాలు ,తల్లిదండ్రులు చనిపోవడంతో ప్రభుత్వంఇచ్చే ఫించన్ పై అదారపడి జీవనాన్ని సాగిస్తుంది.అమె తన సమస్యను తెలియజేయడానికి జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి హాజరయింది.అయితే అమె వికలాంగురాలు కావడంతో అమె పడుతున్న ఇబ్బందిని తెలుసుకున్న జిల్లా ఎస్పీ స్వయంగా అమె వద్దకు వెళ్ళి ఆప్యాయంగా పలకరించి అమె సమస్యలను అడిగితెలుసుకున్నారు.సమస్యను తెలుసుకోవడమే కాకుండా సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి వేగవంతంగా చట్ట పరిధిలో విచారణ జరిపి ఆమె సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ జిందాల్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చు ఫిర్యాదుదారులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రతి ఫిర్యాదితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. పోలీస్ అధికారులు,సిబ్బంది ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్పందన కార్యక్రమానికి కుటుంబ కలహాలు ,ఆస్తి తగాదాలు , భూ వివాదాలు ,ఆర్థికపరమైన అంశాలు,ఇతర సమస్యలతో మొత్తం 56 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలను అర్జీల రూపంలో ఎస్పీకి విన్నవించుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి.మహేష్,స్పందన సెల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సింగయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నియమావళిని పాటించాల్సిందే '

పొన్నూరు, మార్చి 4,ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వారం, పది రోజుల్లో నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశం ఉందని,అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాల్సిందేనని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే పలుమార్లు ఓటర్ల జాబితాలను వడపోయడం జరిగిందన్నారు. చాలా వరకు జాబితాను పక్కాగా, పారదర్శకంగా తయారు చేయడం జరిగిందన్నారు. తుది జాబితా విడుదల పూర్తి అయిందన్నారు. జాబితా విడుదలయ్యాక వచ్చే క్లెయిములను పరిశీలన చేసి అందుకు సంబంధించిన సమాచార్ని ప్రత్యేకంగా రూపొందించి తుది జాబితాకు యాడ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పొన్నూరు, పెదకాకాని తహశీల్దార్లు రసపుత్ర సూర్యనారాయణసింగ్, రమాదేవి, మునిసిపల్ కమిషనర్ సీఎంఏ నయీం అహ్మద్, పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్య, డిప్యూటీ తహశీల్దార్లు సివిల్ ఫణికుమార్, ఐనుకొల్లు ప్రశాంత్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి.రామకృష్ణ, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, గోవాద వెంకట్రామస్వామి, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, గోపిశెట్టి వాసు తదితరులున్నారు.



## సేవా కార్యక్రమాలకు సహకరిస్తా : అర్బన్ సిఐ

పొన్నూరు, మార్చి 4,ప్రభాతవార్త: పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న సేవలను ఇటీవల కాలంలో తెలుసుకున్నానని, వారు చేసే సేవా కార్యక్రమాలకు సహకరిస్తానని అర్బన్ సిఐ పొన్నూరు భాస్కర్ సూచించారు. అసోసియేషన్ నిర్వాహకులు సోమవారం మర్యాద పూర్వకంగా సిఐ భాస్కర్‌ను కలిసి అసోసియేషన్ తరుపున నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. తాము చేసే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సిఐ భాస్కర్‌ను వారు కోరారు. అందుకు సిఐ భాస్కర్ సేవా కార్యక్రమాలకు తన వంతు సహకరిస్తానన్నారు. అనంతరం సిఐని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్, గుడివాడ పవన్, చిలకపాటి సింహాద్రి తదితరులున్నారు.



## మినరల్ వాటర్ ఆర్వోప్లాంట్ ప్రారంభం



సత్తెనపల్లి, మార్చి 4 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రిలో మినరల్ వాటర్ మిని ఆర్వోప్లాంట్‌ను హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ సోమవారం ప్రారంభించారు. గర్భిణీ స్త్రీలు వేసవికాలంలో మంచినీటి కొరకు ఇబ్బంది పడకుండా ఈ ఆర్వోప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. అవసరం ఉన్న ప్రతి చోట తగిన వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డాక్టర్ ఒద్దుల ఆనందరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంచినీటి కొరత లేకుండా చేస్తామని హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత, విజయలక్ష్మి, భవాని, రాధ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మునిసిపల్ కమీషనర్ శ్రీకాంత్



బాపట్ల,మార్చి 4,ప్రభాతవార్త: బాపట్ల మున్సిపల్ కమీషనర్‌గా బ్యాధతలు చేపట్టిన బొజ్జ శ్రీకాంత్ సోమవారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషాను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ ను కమీషనర్ విదులు చెపట్టిన తరువాత ఆయనను కలిసి పూలమొక్కను అందించారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



తెనాలి, మార్చి 4, ప్రభాత వార్త : మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా సంరక్షించడం ద్వారా మెరుగైన పర్యావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చునని చావావారిపాలెం గ్రామ సర్పంచ్ గాలి కిరణ్ అన్నారు. జెఎంజె కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం మండలంలోని చావావారిపాలెంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కలు నాటి గ్రామంలోని మురుగు కాల్వలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాలి కిరణ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత వాలంటీర్లు మొక్కలు చెట్లుగా పెంచుకోవడం ద్వారా వనగూరే ప్రయోజనాలను ప్లేకార్డుల ద్వారా వివరించారు. కార్యక్రమంలో నిమ్మగడ్డ లక్ష్మీ, చావా శివకుమారి, ఎన్ఎస్ఎస్ ఫ్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె.అరుణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ జనరేషన్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్‌కు అరుదైన గౌరవం

తెనాలి, మార్చి 4, ప్రభాత వార్త : పట్టణానికి చెందిన షేక్ సాధిక్ నిర్వహణలో విభిన్న అంశాల పట్ల ఆసక్తితో ఏర్పాటు చేసిన యంగ్ జనరేషన్ వెల్ఫేర్ సొసైటీ సేవలను గుర్తించిన హైదరాబాద్‌కు చెందిన మెగా ఎంటర్ ప్రైజెస్ సంస్థ ఏర్పాటు చేసిన సైన్సు మ్యూజియంలో సాధిక్‌ను నంది అవార్డుతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధులుగా బలగం మూవీ ఫేమ్ సంజయ్‌గౌడ్, సినీ పరిశ్రమలోని పలువురు నటీనటులు, పుష్పమూవీ క్యారెక్టర్ ఆర్టిస్టు రాజశేఖర్ సాధిక్ సేవా దృక్పదాన్ని అభినందించారు. ఇప్పటి వరకు షుమారు 900లకు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించి 40వేల మందికి సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమని రానున్న రోజుల్లో సమాజానికి మరింత సేవ చేయాలనే సంకల్పాన్ని అవార్డు తనకు కల్పించిందని సాధిక్ అన్నారు.



## కొలవరం కరాటే విద్యార్థుల ప్రతిభ



తెనాలి, మార్చి 4, ప్రభాత వార్త : ఈనెల 3వ తేదిన చిలకలూరిపేటలో జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో కొలవరం గ్రామానికి చెందిన నివాస్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీల్లో 12మంది విద్యార్థులు పాల్గొనగా 10మందికి గోల్డ్ మెడల్స్, ఒకరికి సిల్వర్ మెడల్, ఒకరికి బ్రౌంజ్ మెడల్ లభించడం పట్ల సోమవారం ఏర్పాటు చేసిన అబినందన కార్యక్రమంలో 34వ వార్డు కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి, విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎం సుధాకర్, గ్రామంలోని ప్రముఖులు విజేతలకు అభినందనలు తెలిపారు.

## మాల, మాదిగలపై దాడులు దారుణం



కొల్లిపర,మార్చి 4 ప్రభాతవార్త: మాల మాదిగలపై దాడులు చేయటం దారుణ మని..పోలీసులు పేద ప్రజలకు అండగా నిలబడాలేగాని వివక్షత చూపకూడదని ఏపీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని తూములూరులో ఇటీవల హత్యకు గురైన సాంబశివరావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.ఈ విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ సాంబశివరావు కుటుంబసభ్యులకు రూ.4 లక్షల 12 వేలు తక్షణమే ఇవ్వాల్సి ఉందన్నారు.5 ఎకరాల పొలంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.మృతుడు నాలాది సాంబశివరావు ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసినప్పుడు ముందస్తుగా అరెస్టు చేసి ఉంటే ఈ హత్య జరిగేది కాదన్నారు.ఏపీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ వెంట తహశీల్ధార్ శ్రీనివాసులు,డిఎస్పీ రమేష్‌బాబు,సిఐ ,సుధాకర్,ఎస్ఐ రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

## 'ప్రకృతి సేద్యంతో మెరుగైన దిగుబడి'



కొల్లిపర,మార్చి 4 ప్రభాతవార్త: ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని డిఆర్‌డిప ఏపీఎం ప్రియదర్శిని అన్నారు.సీసీ శోభారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండిస్తే మార్కెట్‌లో మంచి ధరలు పలికే అవకాశం ఉందన్నారు.ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు.సమావేశంలో డీఆర్‌డిప అధికారులు మాధవి,సుధ,మోడల్ మేకర్ వసంత తదితరులు పాల్గొన్నారు.

# గోవాడ తిరునాళ్లలో భక్తులకు అసౌకర్యం కల్గించొద్దు: డిఎస్పీ



అమృతలూరు, మార్చి 4, ప్రభాత వార్త: ఈ నెల 8వ తేది మహాశివరాత్రి సందర్భంగా గోవాడ శ్రీ బాలకోటేశ్వరస్వామి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేయాలని రేపల్లె డిఎస్‌పి టి.మురళీకృష్ణ తెలిపారు. సోమవారం శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రికి గోవాడలో జరిగే తిరునాళ్ల ఏర్పాట్లపై రేపల్లె ఆర్‌డిఓ హేలా షారోన్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఆర్‌డిఓ వివిధశాఖల అధికారులతో శివరాత్రికి చేస్తున్న ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డిఎస్‌పి మురళీకృష్ణ మాట్లాడుతూ మహాశివరాత్రికి గోవాడలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సుమారు 200మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో సిసి కెమెరాల నిఘా ఉంటుందని పేర్కొన్నారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శివరాత్రికి గోవాడకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తెనాలి నుండి 22, పొన్నూరు నుండి 10, బాపట్ల నుండి 10, రేపల్లె నుండి 20 ఆర్‌టిసి బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయా డిపోమేనేజర్లు తెలిపారు. ఉత్సవ ప్రత్యేకాధికారి అమర్నాథ్, సర్పంచ్ మండవ విజయలక్ష్మి, తహశీల్ధార్ కవిత, చుండూరు సిఐ శ్రీనివాసరావు, డిఎల్‌పిఓ తాతా శివ శంకరరావు, ఇఓపిఆర్‌డి నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి కోమలి, వివిధ శాఖల అధికారులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

---




## వాహనదారులు పత్రాలు కలిగి ఉండాలి

పొన్నూరు, మార్చి 4,ప్రభాతవార్త: వాహనదారులు అన్ని పత్రాలను కలిగి ఉండాలని రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్ హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు అడ్డరోడ్డు వద్ద ఆదివారం రాత్రి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం తరలించడం, అక్రమంగా నగదును తరలించడం వంటివి చేయకూడదన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచుకోవాల్సిందేన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలన్నారు.

---

## 'సిద్ధం' సభను జయప్రదం చేయాలి

పొన్నూరు, మార్చి 4,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల 10వ తేదీన బాపట్ల జిల్లా మేదరమెట్లలో నిర్వహించి సిద్ధం మహాసభను జయప్రదం చేసేందుకు వేలాదిగా కార్యకర్తలు, నాయకులు తరలి రావాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పిలుపు నిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఐదేళ్ళలో చేసిన అభివృద్ధితో మనం ముందుకు వెళ్తాన్నామన్నారు.ప్రతిపక్షాలు అసత్యారోపణలు, అబద్దాలతో ఎన్నికలకు వెళ్తున్నారన్నారు. చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని చూపి ఓటెయ్యండని మన ముఖ్యమంత్రి అడుగుతున్నాడు. ప్రతిపక్షాలు వారు చేసిన అభివృద్ధి ఏమీ లేక ప్రభుత్వంపై బురదజల్లే విధంగా విష ప్రచారం చేస్తూ ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ పేదవాడికి, పత్తందారికి జరిగే ఎన్నికల్లో జగన్మోహనరెడ్డి పేదల పక్షాన ఉన్నారని, ఆ పేదలంతా ఆలోచన చేసి పెత్తందారులను ఓడించాలని కోరారు. సిద్ధం సభకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఆకుల వెంకటేశ్వరరావు, కోటా శ్రీనివాసరావు, షేక్ సైపుల్లా, భవనం వంశీరెడ్డి, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, నూతలపాటి మనోహరప్రసాద్, రావిపాటి మురళీ, అమిరినేని సాంబశివరావు తదితరులున్నారు.



## గోపిరెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే పీఆర్కే ఆర్థికసాయం



మాచర్ల, మార్చి 4 ప్రభాతవార్తః ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వ్యక్తిగత గన్‌మెన్ ఆదివారం బాపట్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పీఆర్కే, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు సోమవారం గోపిరెడ్డి స్వగ్రామమైన బాపట్ల మండలం ఉప్పరపాలెంకు చేరుకున్నారు. గోపిరెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి రూ. 5 లక్షల ఆర్థికసాయం అందించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

మాచర్ల, మార్చి 4 ప్రభాతవార్తః రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతిచెందిన సంఘటన వెల్దుర్తి మండలం మండాది వద్ద ఆదివారం రాత్రి జరిగింది. మండాది గ్రామానికి చెందిన శీలం శివారెడ్డి (55), శీలం కోటిరెడ్డి (35)లు గ్రామంలోని మిరపకల్లంకు కాపలాగా వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. జాతీయ హైవే దాటుతుండగా ఎదురుగా వచ్చిన టాటా మ్యాక్సీ ఢీకొనడంతో కిందపడిపోయారు. శివారెడ్డి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కోటిరెడ్డిని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొస్తుండగా మార్గ మధ్యంలో మృతిచెందారు. వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సెబ్ అధికారుల దాడులు



మాచర్ల, మార్చి 4 ప్రభాతవార్తః వెల్దుర్తి మండలం కొత్తపుల్లారెడ్డిగూడెంలో సోమవారం మాచర్ల సెబ్ అధికారులు దాడులు నిర్వమించారు. రామాలయం వద్ద బాణావత్ హేమ్లానాయక్ అనే వ్యక్తి 13 అక్రమ మద్యం బాటిళ్లు కలిగి ఉండడాన్ని గుర్తించారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేశారు.

## మాచర్ల తెదేపా వాణిజ్య విభాగ కమిటీ కార్యదర్శిగా పుల్లయ్య



కారంపూడి, మార్చి 4 ప్రభాతవార్త: జాతీయ టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మాచర్ల టీడీపీ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి సూచన మేరకు మాచర్ల నియోజకవర్గ టిడిపి వాణిజ్య విభాగం కార్యదర్శిగా సోమవారం ఒప్పిచర్ల గ్రామానికి చెందిన పంగులూరి పుల్లయ్యను రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు నియమించారు. ఈ సందర్భంగా పంగులూరి పుల్లయ్య మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గెలుపునకు తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం చంద్రబాబునాయుడికి, మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డికి మాచర్ల నియోజకవర్గ కార్యదర్శిగా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే పీఆర్కే

కారంపూడి, మార్చి 4 ప్రభాతవార్త: మండలంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం పాల్గొననున్నట్లు వైకాపా నేతలు సోమవారం తెలిపారు. మండలంలోని మిరియాల గ్రామంలో రూ.4.5 కోట్లతో నిర్మించిన విద్యుత్తు సబ్‌స్టేషన్ ప్రారంభించి కారంపూడిలో లెఫ్ట్‌వింగ్ ఎక్స్‌టామిస్ పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి వైకాపా నేతలు పాల్గొనాలని కోరారు.

## గాదెవారిపల్లె పీహెచ్‌సీ పరిధిలో ఇంటింటి సర్వే



కారంపూడి, మార్చి 4 ప్రభాతవార్త: గాదెవారిపల్లె పీహెచ్‌సీ పరిధిలోని చింతపల్లి, వేపకంపల్లె, కాకానివారిపాలెం గ్రామాల్లో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది సోమవారం చేపట్టారు. గ్రామంలో మలేరియా, విషజ్వరాలు, పల్స్‌పోలియో తదితర వాటిపై సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డీ సరళ, శ్రీనివాసరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## జయహో బీసీ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



కారంపూడి, మార్చి 4 ప్రభాతవార్త: జయహో బీసీ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెదేపా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్‌యాదవ్ అన్నారు. సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం గుంటూరు సమీపంలోని నాగార్జున యూనివర్సిటీలో టీడీపీ ఆధ్వర్యంలో జరిగే జయహో బీసీ గర్జన కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతుందని బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమానికి తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, బీసీ సెల్ అధ్యక్షుడు కొల్లు రవీంద్ర, తదితర నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. సమావేశంలో బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, డిక్లరేషన్ ప్రకటిస్తారని తెలిపారు. బీసీలకు న్యాయం చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన తెలిపారు. 54 సాధికార కమిటీలు, డిక్లరేషన్‌ను ప్రకటిస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీను, కటికల బాలకృష్ణ, తుపాకుల రత్తయ్య, నాగారపు రామకృష్ణ, సైదులు, బత్తుల హరి, బాలవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలోనే సామాజిక సాధికారత



దుర్గి, మార్చి 4, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే సామాజిక సాధికారిత సాధ్యమైందని వైసిపి పల్నాడు జిల్లా కార్యదర్శి కొమ్ము చంద్రశేఖర్ అన్నారు. సోమవారం దుర్గి మార్కెట్‌యార్డులో నూతన మార్కెట్‌యార్డు పాలక మండలి సభ్యులతో విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బాటలోనే మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పదవులు కట్టబెట్టారన్నారు. అభివృద్ధిలో వెనుకబడిన పల్నాడు ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నాయకత్వాన్ని బలపరచాలన్నారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అబూత కల్పనలు మాట్లాడుతున్నారన్నారు. ప్రశాంతంగా ఉన్న పల్నాడు ప్రాంతంలో బ్రహ్మారెడ్డి గ్రూపు రాజకీయాలు చేస్తూ గ్రామాల్లో అలజడులు సృష్టిస్తున్నారన్నారు. పద్ధతి మార్చుకోవాలన్నారు. బ్రహ్మారెడ్డి వికృత చేష్టలు ఎక్కువయ్యాయని, బలహీన వర్గాలపై దాడులు ప్రోత్సహిస్తున్నారన్నారు. రాష్ట్రం, నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా, రామకృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. అరాచక శక్తులను వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపాల్సిన అవసరం ఉందన్నారు. మార్కెట్‌యార్డు నూతన కమిటి ప్రమాణ స్వీకారం ఈ నెల 12వ తేదీన జరుగుతుందని, వైసిపి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో పాలక మండలి సభ్యులు మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు గురజాల రామారావు,కమిటి సభ్యులు కపలవాయి సూర్యనారాయణ,చింతా నరసింహరావు, కె. వెంకటరెడ్డి, రామావత్ లక్ష్మీభాయికృష్ణానాయక్, కందుకూరి కాశమ్మశ్రీనివాసరావు, చింత లక్ష్మీనర్సయ్య, బొల్లెదుల ఇన్నయ్య, దేవరకొండ సామ్రాజ్యం, శివారెడ్డి, బత్తుల రాజమ్మ, మైనబోయిన గోపమ్మ, షేక్.సన్నాయి జానమ్మ తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధే మా ఎజెండా:ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు, మార్చి 4,ప్రభాతవార్త: ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధే ధ్యేయంగా, ఎజెండాగా పనిచేస్తామని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో పట్టణ, మండల పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. పొన్నూరు సమన్వయకర్తగా నియమించిన అంబటి మురళీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులకు, కార్యకర్తలకు పరిచయం చేశారు. తాను పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం జగన్మోహనరెడ్డి ప్రకటించారని,2019లో పొన్నూరు అభ్యర్థిగా ప్రకటిస్తే తాను గెలిచి జగన్మోహనరెడ్డికి పొన్నూరు గడ్డను బహుమతిగా ఇచ్చానన్నారు. తన సత్తా ఏమిటో సీఎం జగన్మోహనరెడ్డికి తెలుసని అందుకే ఈసారి పార్లమెంట్ అభ్యర్థిగా నియమించారన్నారు. మరో రెండు నెలల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరు పార్లమెంట్‌తో పాటు, పార్లమెంట్‌లోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో విజయం సాధించి జగన్మోహనరెడ్డికి గిఫ్ట్‌గా ఇస్తామన్నారు. పొన్నూరు అభ్యర్థి అంబటి మురళీకృష్ణను గెలిపించాలని, ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని కోరారు. తాను పార్లమెంట్‌కు వెళ్ళినప్పటికీ తనతో నడిచే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి అందుబాటులో ఉంటానన్నారు. పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి, కిలారికి రాజకీయాలేమి కొత్త కాదన్నారు. ఎమ్మెల్యేగా రోశయ్య ఈ ప్రాంత ప్రజల మన్నను పొందడంతోపాటు, ఈ ప్రాంతంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారన్నారు. పరిచయ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి యందేటి వెంకట సుబ్బయ్య, సొసైటీ ఛైర్మన్లు రావిపాటి మురళీ, కోట శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు కర్లపూడి రమేష్, సర్పంచి భవనం వంశీరెడ్డి, మాజీ కౌన్సిలర్ మూకిరి అనీల్‌కుమారి, బిసి నాయకుడు కొల్లేరు శ్రీనివాసరావు, దేవరకొండ గోపి తదితరులున్నారు.







ఆకాష్ అంబానీ ప్రీవెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో బాలీవుడ్, టాలీవుడ్ స్టార్స్ సందడి. చిత్రంలో ముఖేష్ అంబానీ

# నార్నే నితిన్, నయన్ సారిక జంటగా...అయ్...

ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటా రూపొందుతున్న చిత్రం అయ్.. జిఎ2 పిక్చర్స్ ప్రొడక్షన్స్ నెం9గా హిలేరియస్ ఎంటర్‌టైనర్ టైటిల్‌ను వినూత్నంగా ప్రకటించారు.. వరుస విజయవంతమైన చిత్రాలను రూపొందిస్తున్న నిర్మాణ సంస్థ జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెంబర్ 9 చిత్రం 'అయ్'. త్వరలోనే ఈమూవీ ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవు తోంది.. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, హీరోయిన్ నయన్ సారిక జంటగానటిస్తున్నారు.



అంజి కంచిపల్లి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బన్నీవాస్‌తో విద్య కొప్పినీడి నిర్మిస్తున్నారు. అయ్ చిత్రీకరణ పూర్తయ్యింది.. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగు తున్నాయి.ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు. అందులో భాగంగానే టైటిల్‌ను అనౌన్స్‌చేశారు. మేకర్స్ మధ్య జరిగే సరదా సంభాషణలతో టైటిల్‌ను వినూత్నంగా ప్రకటించటంవిశేషం ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో ఈ ప్రతిష్టాత్మక చిత్రం కోసం అత్యున్నత నటీనటులు, సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నారు. త్వరలో వివరాలను ప్రకటించనున్నారు.

**పాన్‌ఇండియా మూవీ రికార్డు బ్రేక్... మార్చి 8న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా హీరో నిహిర్‌కపూర్ మీడియాతో ముచ్చటిస్తూ, సినిమా గురించి ఎన్నో విషయాలు తెలిపారు.. ఆయన మాటల్లోనే.**

నేను ముందు గ్యాంగ్‌స్టర్ గంగరాజు సినిమా చేశాను.. ఆ సినిమా చేస్తున్న సమయంలో చదలవాడ శ్రీనివాసరావుగారు చాలా బాగాచేశావు.. ఒక కథ ఉంది ఆ కథకు నువ్వు యాప్ట్ అవుతావు అని అన్నారు.. కథ వినగానే చాలా ఎక్సయిట్ అయ్యాను.. చేస్తానని ఒప్పుకున్నాను.. హీరోగా అని కాకుండా క్యారెక్టరైజేషన్ చాలా బాగుండటంతో ఈ కథ ఒప్పుకున్నాను. ఇద్దరు అనాథలు అడవిలో పెరుగుతూ ఉంటారు.. మేం ట్విన్స్. అడవినుంచి కుస్తీ పోటీలు నేర్చుకుని సిటీకి వచ్చి ఇంటర్నేషనల్ లెవల్‌లో డబ్ల్యూడబ్ల్యూ ఈ దాకా వెళ్లటం ఆ ప్రయాణాన్ని చాలా బాగా చూపించారు.. ఇది కూడ కమర్షియల్ సినిమానే . దంగల్‌తో కంపారిజన్ ఉండదు..అందులోకుస్తీ పోటీలు ఇవన్నీ డిటెయిల్‌గా



ఉంటాయి... ఇందులో కుస్తీ పోటీల గురించి చెబుతూ, ఇద్దరు అనాథల జర్నీ ఇంటర్నేషనల్ లెవల్ దాకా వెళ్లింది.. అలాగే సెంటిమెంట్ ఎమోషనల్ అన్ని కలగలిపిన ఒక కమర్షియల్ సినిమాగా ఉంటుంది.. మంచి మదర్ సెంటి మెంట్ సాంగ్స్, ఫైట్స్ అన్ని ఎలిమెంట్స్ సినిమాలో ఉంటాయి. ఇందులో డబ్ల్యూడబ్ల్యూ పోటీలు చూపిస్తు న్నాము.. కుస్తీ పోటీల నుంచి డబ్ల్యూడబ్ల్యూకి దాకా జరిగే ట్రాన్స్‌ఫర్మేషన్ ఎలా ఉంటుంది.. అనేది మీకు సినిమా చూస్తే అర్థమవుతుంది. రాజస్థాన్ హర్యానా లాంటి ప్రాంతాల్లో కుస్తీ పోటీలు ఎక్కువగా జరుగుతాయి... ఆ డిటైలింగ్ మీద నార్త్‌వాళ్లు ఎక్కువ సినిమాలు తీస్తరు కాబట్టి మన సినిమాలో కుస్తీపోటీలతో పాటు మిగతా ఎలిమెంట్స్ కూడ ఉంటాయి... ఇది తెలుగు సినిమా అయినా ప్రతి భారతీయుడు చూసి గర్వించదగ్గ సినిమా. ఇలాంటి సినిమా తెలుగుతోనే ఆగిపోకూడదు.. అందుకే ఎనిమిది భాషల్లో వరల్డ్‌వైడ్‌గా సినిమా రిలీజ్ చేస్తున్నాం.. రీసెంట్‌గా కన్నడ చెన్నై వెళ్లి అక్కడ ప్రమోట్ చేయటం జరిగింది.. కన్నడలో స్పందన చాలా బాగుంది.. ముంబైలో కూడ ఇలాంటి కథలు ఎక్కువగా చూస్తారు అక్కడ కూడా చాలా మంచి స్పందన వస్తోంది.. ఇంకా మలయాళం ఒడియాలో కూడ నెక్స్ట్ ప్రమోట్ చేస్తున్నాం. కచ్చితంగా కంటిన్యూగా ఇంక సినిమాలు చేస్తూ ఉంటాను.. డైరెక్షన్ చేస్తాను కాకపోతే దానికి కొంచెం టైం ఉంది.. స్క్రిప్టులు రాసుకున్నాను. ఒటిటికి ఫ్యూచర్ ఫిలింకి రెండింటికీ ట్రైల చేస్తన్నాను.. టైం సెట్ అయితే కచ్చితంగా చేస్తాను.

## ప్రతి భారతీయుడు చూసి గర్వించదగ్గ సినిమా.

# 'పారిజాత పర్వం' నుంచి పాట విడుదల

చైతన్యరావు, సునీల్, శ్రద్ధాదాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్‌రెడ్డి దినేష్ నిర్మిస్తున్న హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ పారిజాత పర్వం.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం కాన్సెప్ట్ టీజర్, ఫస్ట్‌సింగిల్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా రంగ్ రంగ్ రంగీలా పాటను విడుదల చేశారు. కంపోజర్ రీ పాటను ఫ్యాషినేటింగ్ క్యాచీ క్లచ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు ఈ పాలో నటించిన శ్రద్ధాదాస్ స్వయంగా పాటను ఆలపించటం విశేషం. ఈచిత్రానికి రీ సంగీతం అందిస్తున్నారు. అనంతసాయి సహనిర్మాత..

**మాచో హీరో గోపీచంద్ మోస్ట్ అవైటెడ్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా... ఈసినిమాకు ఎహర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పతాకంపై కెకె రాధామోహన్ లావిష్‌గా నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్‌గా నటించారు. టీజర్, ట్రైలర్ పాటలు ఇలా సినిమాకు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కుమంచి స్పందన వస్తోంది.. మార్చి 8న మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో నిర్మాత కెకె రాధామోహన్ మీడియాతో మాట్లాడారు.**

**భీమా ప్రాజెక్టు ఎలా మొదలైంది?**

మా సహనిర్మాత శ్రీధర్‌గారు, దర్శకుడు హర్ష ఈ కథతో గోపీచంద్‌గారి దగ్గరికి వెళ్లారు. గోపీచంద్‌గారికి కథ చాలా బాగా నచ్చింది.. ఇంతకుముందు ఆయనతో పనిచేశాం... ఆ అనుబంధంతో ఆయన నన్ను సజెస్ట్‌చేశారు. .తర్వాత నేనూ కథ విన్నాను. కొత్తదనం కన్పించింది.. కొత్త ఎలిమెంట్స్ ఉన్నాయి.. గోపీచంద్‌గారు ఇంతుకుముందు పోలీసు పాత్రలు చేశారు కానీ, ఈ పాత్ర చాలా డిఫరెంట్... చాలా కొత్త జోనర్‌లో ఉండే కథ ఇది.. ఈ జోనర్ గోపీగారు గతంలో చేయలేదు... ప్రస్తుతం ప్రేక్షకులు ఇలాంటి గొప్ప కథలను ఆదరిస్తున్నారు...

## 'భీమా' మూవీ డిఫరెంట్ జోనర్



తప్పకుండా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుందనే నమ్మకంతో ఈ ప్రాజెక్టును స్టార్ట్‌చేశాం.. కథలో చాలా సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి... ట్రైలర్‌లో పోలీసు కాకుండా గోపీచంద్‌గారు మరో గెటప్‌లో కన్పిస్తారు.. ఇది చూసి ప్రేక్షకులు థ్రిల్ అవుతున్నారు.

**ఫాంటసీ ఎలిమెంట్స్ గోపీచంద్‌గారి సెకండ్ లుక్ చూస్తుంటే అఖండతో పోలిక వస్తుంది... ఈ స్టయిల్‌లో ఉంటుందా?**

లేదు.. అఖండ కి భీమాకి మాత్రం పోలిక లేదు.. భీమాలో చూపించిన పరశురామక్షేత్రం బెంగళూరు, బాదామి పరిసర ప్రాంతాల్లో ఉంటుంది... అక్కడ జరిగే కథ.. శివాలయం , అఘోరాలను యాంబియన్స్ కోసం చూపించాం.. అఘోరాలకు కథతో సంబంధం లేదు.. కథ జోనర్ పరంగా ఇది చాలా డిఫరెంట్ మూవీ.

**భీమా సినిమా మీ బ్యానర్‌లో భారీ బడ్జెట్ మూవీ కదా?**

ఈసినిమా మంగుళూరు, బాదామి, ఉడిపి ,మారేడుమిల్లి, వైజాగ్ ఇలా చాలా డిఫరెంట్ లొకేషన్స్ లో షూట్ చేశాం... అన్నపూర్ణలో ఒక భారీ టెంపుల్ సెట్‌ను క్రియేట్ చేశాం... కథకు తగ్గట్టుగా ఎక్కడా రాజీపడకుండా తీశాం... మేం అనుకున్న క్వాలిటీ ఇవ్వగలిగాం... దాని కారణంగా బడ్జెట్ పెరిగింది.. భీమా బిజినెస్ పరంగా హ్యాపీగా ఉన్నాం.. టీజర్ ట్రైలర్ చాలా మంచి బజ్ క్రియేట్ చేశాయి.. అన్ని ఏరియాల నుంచి డిస్ట్రిబ్యూటర్ సినిమాపై చాలా ఆసక్తి చూపించారు.. పెద్దసంఖ్యలో రిలీజ్ చేస్తున్నారు.. గోపీచంద్‌గారి కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్ రిలీజ్,, శాటిలైట్ బిజినెస్ కూడ క్లోజ్ చేశాం.

**హీరోయిన్స్ పాత్రలు ఎలా ఉంటాయి?**

ప్రియాభవానీ శంకర్, మాళవిక శర్మ పాత్రలు డిఫరెంట్‌గా ఉంటాయి.. పోలీసు క్యారెక్టర్, మాళవిక శర్మ పాత్రల మధ్య ఓ ప్రేమకథ ఉంటుంది.. ప్రియాభవానీ శంకర్‌ది పూర్తిగా భిన్నమైన పాత్ర.. అది ఇపుడు రివీల్ చేయకూడదు... చాలా పవర్‌ఫుల్ క్యారెక్టర్ ఇది.

**కొత్త సినిమాల గురించి?**

ఆయుష్ శర్మ హీరోగా ఒక హిందీ సినిమా జరుగుతోంది... ఏప్రిల్ 26న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, విజయ్ కనకమేడల కాంబినేషన్‌లో ఓ సినిమా ప్రీప్రొడక్షన్ దశలో ఉంది.



## సుదీర్ఘ విరామం తర్వాత పార్టీలో మీటైన

# 'మన్మథుడు' జోడీ

కింగ్ నాగార్జున కెరీర్‌లో ఎంతో స్పెషల్ మూవీగా మన్మథుడు నిలిచింది... విజయభాస్కర్ దర్శకత్వం వహించారు.. త్రివిక్రమ్ కథ, మాటలు అందించారు.. ఈ కూల్ లవ్,ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ తెరపైకి వచ్చి 22 ఏళ్లుపూర్తవుతోంది.. మన్మథుడు సినిమాలో అభిగా నాగార్జున,



మహి క్యారెక్టర్‌లో అన్షు జోడీ ప్రేక్షకులను ఆకట్టుకుంది... అన్షు పెళ్లయ్యాక కుటుంబంతో లండన్‌లో స్థిరపడిపోయింది.. ఇటీవల ఆమె ఇండియాకు వచ్చింది.. హైదరాబాద్‌లోని తన స్నేహితులను మీట్ అవుతోంది.. ఈ సందర్భంగా అన్షు ఫ్రెండ్ ఇచ్చిన పార్టీకి నాగార్జున , అమల హాజరయ్యారు.. ఇన్నేళ్ల తర్వాత ఈ పార్టీలో మన్మథుడు జంట నాగార్జున, అన్షు మీట్ అయ్యారు.. తాము కలిసి నటించిన మెమరీస్‌ను షేర్‌చేసుకున్నారు. నాగార్జున, అన్షు మీట్ అయిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి

# 'కన్నప్ప' కోసం లెజెండరీ కొరియోగ్రాఫర్ ప్రభుదేవా

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప... రెండో షెడ్యూల్‌ను ఇటీవల ప్రారంభించారు.. కన్నప్ప సినిమా కోసం ఇండియాలోని స్టార్ క్యాస్ట్ అంతా రాబోతోంది.. టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.. ఈ మూవీకి కొరియోగ్రాఫర్‌గా ప్రభుదేవా రంగంలోకి దిగారు.. కన్నప్ప సినిమాలోని పాటలకు ప్రభుదేవా కొరియోగ్రఫీ చేయబోతు న్నారు.. ఈ మేరకు ప్రస్తుతం న్యూజిలాం డ్‌లో ప్రభుదేవాకు కన్నప్ప టీం స్వాగతం పలికింది.. ప్రభుదేవా రాకతో ఈ ప్రాజెక్టు మరో లెవల్‌కు వెళ్లింది.. రెండో షెడ్యూల్ న్యూజిలాండ్‌లో ప్రారంభమైందని టీం ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.. న్యూజిలాండ్, థాయ్‌లాండ్, ఇండియాకు చెందిన అత్యంత ప్రతిభా వంతులైన ఆర్టిస్టులు, టెక్నీషియన ్లతో షూటింగ్ జరుగుతోంది.. అందమైన ప్రదేశాల్లో షూటింగ్ నిర్వహిస్తున్నారు. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు.. మోహన్ బాబు, మోహన్ లాల్, ప్రభాస్ వంటి వారు నటిస్తున్నారు.. ముఖేష్ కుమార్ సింగ్ తెరకెక్కిస్తున్నారు. పాన్‌ఇండియా వైడ్‌గా రాబోతున్న ఈచిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటరటైన్‌మెంట్స్ బ్యానర్లపై మోహన్ బాబు నిర్మిస్తున్నారు.



**విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు గామి. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించారు. ఈచిత్రంలో చాందినీ చౌదరి హీరోయిన్... ఈసినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు.. వి.సెల్యులాయిడ్ సమర్పిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం మార్చి 8న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరోయిన్ చాందినీ చౌదరి మీడియాతో మాట్లాడారు.**

**గామి సుదీర్ఘ ప్రయాణం కదా.. మీరు ప్రాజెక్టులోకి ఎపుడు వచ్చారు?**

గామి ప్రాజెక్టులో మొదటి నుంచి ఉన్నా ను.. మను సినిమా చేసినపుడు దర్శకుడు విద్యాధర్‌గారు పరిచయం అయ్యారు.. గామి అంటే సీకర్... తాను అనుకున్న గమ్యాన్ని గమనించేవాడు గామి.. వారణాసి, కుంభమేళ, కాశ్మీర్ ఇలా రియల్ లొకేషన్స్‌లో ఈసినిమా అద్భుతంగా చిత్రీకరించారు.. మాటీంలో నేను ఒక్కర్తే అమ్మాయిని... అందరం ఒక బస్‌లో వెళ్లి సూర్యాస్తమయం వరకు షూటింగ్‌చేసి వచ్చేవాళ్లం.. చాలా సవాల్‌తో కూడిన పరిస్థితులు కన్పించాయి..

## ఆడియెన్స్‌కు నచ్చేలా ఉంటుంది



**మీరు ఇంతగా ఈ ఛాలెంజింగ్ రూట్‌ను ఎంపిక చేసుకోవటానికి కారణం?**

కమర్షియల్ సినిమాలు చేయొచ్చు... నేను చేశానుకూడా.. అయితే సినిమా పరిశ్రమలోకి వచ్చిందే ఒక పాషన్‌తో కొన్ని కథలు విన్నపుడు నన్ను నేను నియంత్రించుకోలేను.. గామి కథ విన్నపుడు కూడ కచ్చితంగా అందులో భాగంకావాలని అన్పించింది.. నామనసుకుచాలా తృప్తినిచ్చిన సినిమా ఇది..

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నాది , విశ్వక్ పాత్రల కథలు ఒకదాంతో ఒకటి మెర్జ్ అయ్యేలా ఉంటాయి.. ఎలా మెర్జ్ అవుతాయనేది తెరపై చూడాల్సిందే.. క్లైమాక్స్ చాలా బాగుంటుంది.. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది.. గామి లాంటి సినిమా తెలుగులో ఇప్పటివరకూ రాలేదు..

**విశ్వక్‌సేన్‌తో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

విశ్వక్‌సేన్ కో యాక్టర్.. ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారు. తనతో వర్క్‌చేయటం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్.

**పరిశ్రమలో మీ పదేళ్ల ప్రయాణం ఎలా గడిచింది?**

పరిశ్రమలు పదేళ్లు పూర్తి చేసుకోవటం నిజంగా అన్‌బిలీవబుల్. పరిశ్రమలోకి వచ్చినపుడు ఎలా మట్లాడాలో కూడ తెలియదు.. ఈ ప్రయాణంలో చాలా విషయాలు నేర్చుకున్నాను.. ఇక్కడ ఆపకుండా ఏదో ఒకటి చేయాలి.. కొన్నిసార్లు మనకి ఆప్షన్స్ వచ్చింది చేయాలి.. కొన్నిసార్లు అప్షన్ ఉండదు.. అపుడు ఉన్నది చేయాలి.. ఏదేమైనా పనిచేస్తూ ఉండాలి. పదేళ్లు పనిచేయటం నా దృష్టిలో చాలా పెద్ద డీల్

**కొత్త ప్రాజెక్టులు?**

ఈఏడాది నేను నటించిన నాలుగు సినిమాలు విడుదల కానున్నాయి. నిర్మాతలు వివరాలు చెబుతారు.. అలాగే ఝాన్సీ వెబ్‌సిరీస్ మరో సీజన్ కూడ రాబోతోంది.

5-3pg5.qxd:5-3pg5.qxd 01/01/01 6:22 AM Page 1



# అంతటా 'మోడీకా పరివార్' ప్రచారం

## తామంతా ప్రధాని కుటుంబమే అన్న కేంద్రమంత్రులు

**న్యూఢిల్లీ, మార్చి 4:** ప్రధాని మోడీని ఉద్దేశించి ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి నేతలంతా ఏకమయ్యారు. సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు అండగా నిలిచారు. బిజెపి నేతల ఎక్స్ (ట్విటర్) ఖాతాల్లో ఇప్పుడు 'మోడీ కా పరివార్' అనే పదం ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఆర్జేడి అధినేత, బిహార్ మాజీ సిఎం లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణమయ్యాయి. ఇంతకీ ఏం జరిగిదంటే..? బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్ చేపట్టిన 'జన విశ్వాస యాత్ర'లో ఆయన తండ్రి లాలూ మాట్లాడుతూ ప్రధాని మోడీపై అనుచిత




వ్యాఖ్యలు చేశారు. 'ప్రధానికి కుటుంబం లేదు. అందుకే వారసత్వ, కుటుంబ రాజకీయాలపై విమర్శలు చేస్తున్నారు' అని అన్నారు. దీనికి బిజెపి నేతలు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ వంటి అగ్రనేతలతో సహా పలువురు తమ ఖాతాల్లో 'మోడీ కా పరివార్' అనే పదాన్ని జోడించారు. తామంతా మోడీ కుటుంబమే అంటూ ఆయనకు అండగా నిలిచారు.

2019 ఎన్నికల ముందు కూడా ఈ తరహాలో బిజెపి నేతలు స్పందించారు. అప్పట్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ.. 'కాపలాదారు ఓ దొంగ' అంటూ ప్రధాని మోడీని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దానికి కౌంటర్‌గా కమలం పార్టీ నేతలంతా 'మై భీ చౌకీదార్' (మేం కూడా కాపలాదారులం) అంటూ తమ సోషల్ మీడియా బయోల్లో మార్పులు చేశారు.

ఇదిలా ఉంటే.. లాలూ ప్రసాద్‌యాదవ్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోడీ స్పందించిన సంగతి విదితమే. '140 కోట్ల మంది భారతీయులు నా కుటుంబే. కోట్లాది మంది తల్లులు, కుమార్తెలు, సోదరీమణులు.. వీరంతా నా కుటుంబసభ్యులే. దేశంలోని ప్రతీ పేదవ్యక్తి నా కుటుంబమే. ఎవరూ లేనివారికి మోడీ ఉన్నారు. మోడీకి వారంతా ఉన్నారు. 'మేరా భారత్ – మేరా పరివార్' అనే భావనతోనే నేను జీవిస్తున్నా' అంటూ దీటుగా బదులిచ్చారు.

## కోర్టులో లొంగిపోయిన సీనియర్ నటి జయప్రద



**లక్నో, మార్చి 4:** సీనియర్ నటి బిజెపి మాజీ ఎంపి జయప్రద ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ కోర్టులో లొంగిపోయారు. గత ఎన్నికల సమయంలో ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించారంటూ జయప్రదపై రెండు కేసులు నమోదయ్యాయి. అయితే ఈ కేసుల విచారణకు ఆమె హాజరు కాలేదు. పలుమార్లు ఆమెకు కోర్టు నోటీసులు, నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినప్పటికీ ఆమె స్పందించలేదు. దీంతో ఫిబ్రవరి 27న ఆమెకు సిఆర్పీసి 82 కింద మరో నాన్ బెయిలబుల్ వారెంట్‌ను రాంపూర్‌లోని ఎంపి, ఎమ్మెల్యే కోర్టు జారీ చేసింది. ఆమె ఎక్కడున్నా వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. జయప్రద పరారీలో ఉన్నట్లు కోర్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో జయప్రద కోర్టులో లొంగిపోయారు.

# ఢిల్లీలో మహిళలకు ప్రతినెలా రూ.వెయ్యి

## బడ్జెట్‌లో ప్రకటన

**న్యూఢిల్లీ, మార్చి 4:** ఢిల్లీ ఆర్థిక మంత్రి ఆతిశీ సోమవారం 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' పథకాన్ని ప్రకటించారు. దీనికింద 18 యేళ్ల నిండిన మహిళలకు ప్రతినెలా రూ.వెయ్యి అందించనున్నట్లు తెలిపారు. దీని కోసం ప్రత్యేకంగా రూ.2వేల కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. 2024-25కుగానూ బడ్జెట్ ప్రవేశపెడుతూ ఈ ప్రకటన చేశారు. మొత్తం రూ.76వేల కోట్ల వార్షిక పద్దును అసెంబ్లీ ముందుంచారు. తమ ప్రభుత్వం రామ రాజ్యం ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొందిం దన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో 'బిజినెస్ బ్లాస్టర్స్' అనే పథకాన్ని విశ్వవిద్యాలయాలు, ఐటిఐలకూ విస్తరిస్తున్నట్లు ఆతిశీ ప్రకటించారు. ఇప్పటివరకు దీన్ని స్కూళ్లలో మాత్రమే అమలు




చేస్తున్నారు. జి20 సన్నాహాల్లో భాగంగా గత యేడాది ప్రభుత్వం మొత్తం తొమ్మిది పథకాలను ప్రవేశపెడుతూ రూ.78,800 కోట్ల బడ్జెట్‌ను ప్రకటించింది. అంతకుముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఈ మొత్తం వరుసగా రూ.75,800 కోట్లు, రూ.69వేల కోట్లుగా ఉంది. గత యేడాది ఆర్థిక శాఖ బాధ్యతలు చేపట్టిన ఆతిశీ తొలిసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె విద్యాశాఖ మాజీ మంత్రి మనీశ్ సిసోడియా, ఆరోగ్య శాఖ మాజీ మంత్రి సత్యేందర్‌జైన్‌ను గుర్తు చేసుకున్నారు. విద్య, ఆరోగ్య రంగాలకు ఒక రూపునివ్వడంలో వారు విశేషంగా కృషి చేసినట్లు తెలిపారు. విద్యారంగానికి తాజా బడ్జెట్‌లో రూ.16,396 కోట్లు కేటాయించారు. ఆరోగ్యశాఖకు రూ.8,685 కోట్లు ప్రకటించారు. సాంఘిక సంక్షేమం, మహిళ-శిశు అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ, ఒబిసి విభాగాలకు రూ.6,216 కోట్లు, ఢిల్లీ జల బోర్డుకు రూ.7,195 కోట్లు కేటాయించారు. ఢిల్లీలో ఓటు ఉండి ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందని మహిళలకు మాత్రమే 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' వర్తిస్తుందని ఆతిశీ స్పష్టం చేశారు. అలాగే ఆదాయ పన్ను చెల్లింపుదారులూ ఈ కొత్త పథకం ద్వారా లబ్ధి పొందలేరని తెలిపారు. ఈ యేడాది జనవరిలో వెలువడిన తుది ఓటర్ల జాబితా ప్రకారం ఢిల్లీలో 67,30,371 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

# హైకోర్టు స్థలంలో ఆప్ కేంద్ర కార్యాలయం

## జూన్ నాటికి ఖాళీచేయాల్సిందేనన్న సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 4:** ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలోని కేంద్ర కార్యాలయాన్ని వెంటనే తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. పార్టీ కేంద్రకార్యాలయం ఉన్న స్థలం హైకోర్టుకు కేటాయించిందని, జూన్15వ తేదీలోపు ఖాళీచేయాలని సూచించింది. ఒకవిధంగా చెప్పాలంటే ఆప్ హైకోర్టు స్థలాన్ని కబ్జాచేసినట్లుగానే భావించాల్సి ఉంటుందని, లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా జూన్‌వరకూ గడువు ఇస్తున్నట్లు వెల్లడించింది. ప్రత్యామ్నాయ స్థలం కోసం ఆమ్ ఆద్మీపార్టీ కేంద్ర భూమి అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరింది. నాలుగువారాల్లోపు ఎల్‌అండ్ డిఒ కార్యాలయం కూడా ఆప్ దరఖాస్తునుపరిశీలించి తన నిర్ణయాన్ని తెలియజేయాలని కూడా చెప్పుతామని జస్టిస్ వైవిచంద్రచూడ్, జెబిపార్డీవాలా, మనోజ్‌మిశ్రాలతోకూడిన బెంచ్ స్పష్టంచేసింది. ఆభూమిలో ఇప్పటికీ కొనసాగేందుకుఆమ్ ఆద్మీపార్టీకి ఎలాంటి హక్కులు లేవని స్పష్టం చేసింది. ఫిబ్రవరిలో కోర్టు ఆప్ తమ భూమిని కబ్జాచేసినట్లు గుర్తించామని ఢిల్లీ హైకోర్టు విస్తరణ ప్రాజెక్టుకోసం ఈ స్థలాన్ని కేటాయించారని, అదనపు కోర్టు గదులు నిర్మించేందుకు నిర్ణయించారు. రౌస్ అవెన్యూ



కోర్టుకోసం కేటాయించిన స్థలం మౌలికవనరుల వేదికలను ఎలా తమ అధీనంలోకి తీసుకుంటారని,దేశవ్యాప్తంగా న్యాయవ్యవస్థ మౌలిక వనరులపైనా పరిశీలన చేస్తామని న్యాయమూర్తులు పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వులతో గతనెల 15వ తేదీ సమావేశం కూడా నిర్వహించింది. రెండునెలల్లోపు ఆ స్థలాన్ని ఖాళీచేస్తామని కూడా ప్రకటించింది. ప్రత్యామ్నాయ స్థలంచూపిస్తే వెంటనే ఖాళీచేస్తామని కూడా పార్టీపరంగా ప్రకటించింది. ఎవ్వరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోలేరని, ఒక రాజకీయ పార్టీ ఎలా ఇలా స్థలంలో కొనసాగుతుందని, అన్ని ఆక్రమణలను కూడా తొలగించాల్సిందేనని స్పష్టంచేసింది. హైకోర్టుకు వెంటనే ఈ స్థలాన్ని అప్పగించాలని, ప్రజాప్రయోజనాలకు ఈస్థలం వినియోగంలోకి రావాలని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. అన్ని సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పిడబ్ల్యుడి కార్యదర్శి, ఆర్థికశాఖ కార్యదర్శులు హైకోర్టు రిజిస్ట్రార్‌జనరల్‌తో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని ఆదేశించారు. సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా ఈ సందర్భంగా ఆప్‌కు ప్రత్యామ్నాయ స్థలం ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. ఖాళీచేయాలంటే చేయమనండి మళ్లీ ఈ షరతులేమిటని ప్రశ్నించారు. దేశ రాజధానిలో ఆరు జాతీయ పార్టీలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించిందని, ఆప్ కూడా స్థలం పొందే హక్కు ఉందని పార్టీ తరపున వాదించిన అభిషేక్‌మనుసింఘ్వి స్పష్టంచేసారు. అంతకుముందు వాదనల్లో సర్వోన్నత న్యాయస్థానం ఢిల్లీప్రభుత్వ వైఖరిని తప్పుపట్టింది. 2021 మార్చినెలలోనే మూడునాలుగుప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసామని, అయితే వీటికి నిధులు విడుదల కావాల్సి ఉందన్నారు.

## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌కు కేన్సర్!

### ఆదిత్యఎల్-1 ప్రయోగించిన రోజునే ఆయన రుగ్మత వెల్లడైనట్లు సమాచారం



**శ్రీహరికోట (తడ), మార్చి 4 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ ఎస్. సోమనాథ్ క్యాన్సర్ బారిన పడ్డారా ? ప్రసార మాధ్యమాలలో సోమవారం ఈ ఆసక్తికర సంఘటన వెలుగులోకి వచ్చింది. గత ఏడాది సెప్టెంబర్ 2న శ్రీహరికోట నుంచి పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని ప్రయోగించిన రోజే సోమనాథ్‌కు క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు చెప్తున్నారు. తొలి సోలార్ మిషన్ చేపట్టిన రోజు సోమనాథ్ ఆరోగ్య సమస్యలతో చెన్నైకి వెళ్లి అక్కడ స్కానింగ్ చేయించుకున్నట్లు సమాచారం. ఆయన కడుపులో కణితి పెరిగినట్లు డాక్టర్లు తెలిపారని, రెండు రోజుల్లో నిర్ధారణ కావడంతో నెలరోజుల వ్యవధిలో ఆపరేషన్ కీమో థెరపి చేయించుకున్నట్లు సోమనాథ్ ఇటీవల తన సొంత మళయాళ ప్రాంతానికి చెందిన తార్మాక మీడియా హౌస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అయితే ఆదిత్య ఎల్1 ప్రయోగం తర్వాత సోమనాథ్ ఆరోగ్యం కొంత దెబ్బతిన్నట్లు ఇస్రో వర్గాల్లో ప్రచారం ఉంది. అధికారికంగా ప్రస్తుతం ఆయనే నిర్ధారించారు. గత ఏడాది ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 ప్రాజెక్టు ప్రారంభం అనంతరం అనేక రోజుల పాటు ఆ పరిశోధనలతో ఒత్తిడికి గురైన సమయంలోనే సోమనాథ్ ఆరోగ్యం దెబ్బతిన్నట్లు పేర్కొంటున్నారు. అప్పట్లో ఆయన అనేక ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. చంద్రయాన్-3 ప్రపంచ రికార్డు సాధించడం, అనంతరం ఆదిత్య ఎల్1, ఇతర రాకెట్ల ప్రయోగాలను విజయవంతంగా చేపట్టిన ఇస్రో ఛైర్మన్ ఈ సంచలన నిజాన్ని ఇప్పుడు ప్రస్తావించారు. తమిళనాడులో మరో రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన అనంతరం భారీ ఇస్రో ప్రాజెక్టులకు శ్రీకారంచుడుతున్న సమయంలో ఇస్రో వర్గాల్లో ఇది కలకలం రేపింది. ఆయన ప్రస్తుతానికి కోలుకున్నారని, అయితే పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతులు కావాలని దేశ ప్రజలు కూడా ఆశిస్తున్నారు.

# ఉదయనిధి స్టాలిన్‌పై సుప్రీం కోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ,మార్చి4:** తమిళనాడు మంత్రి ఉదనియధి స్టాలిన్‌పై సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల కేసుకు సంబంధించిన ఆయన వేసిన ఓ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపింది కోర్టు. ఆ సమయంలో ఆయన తీరును తీవ్రంగా తప్పు బట్టిన సర్వోన్నత న్యాయస్థానం..పరిణామాలు ఎలా ఉంటాయో తెలిసి కూడ అలా మాట్లాడడం ఏంటి? అని ప్రశ్నించింది. తమిళనాడు సహా దేశ వ్యాప్తంగా ఆరు రాష్ట్రాలోలన తన వ్యాఖ్యలపై నమోదైన కేసులన్నింటిని ఒకేచోట విచారించేందుకు అనుమతించాలంటూ ఉదయనిధి స్టాలిన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే స్టాలిన్ పిటిషన్‌పై విచారణ చేపట్టి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన బెంజ్ ఉదనిధి స్టాలిన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది.



'రాజ్యంగం మీకు అందించిన ఆర్టికల్ 19(1)(ఎ)ను మీరే అగౌరవపర్చుకున్నారు. అలాగే.. ఆర్టికల్ 25 మతస్వేచ్ఛను కూడా మీరే ఉల్లంఘించుకు న్నారు. ఇప్పుడు మీ హక్కును రక్షించాలనంటూ మీరు ఆర్టికల్ 32 ప్రకారం హక్కులు భంగం కలిగినే సుప్రీం కోర్టును ఆశ్రయించడం.మీరు చేసిన వ్యాఖ్యలకు ఎలాంటి పరిణామాలు ఉంటాయో మీకు తెలియందా. మీరు సామాన్యులే కాదు. మీకు ఒక మంత్రి జరగబోయే పరిణామాలన్నీ కూడా మీకు తెలిసే ఉంటుంద్ది అని మందలించింది.ఎఫ్‌ఐఆర్‌లను ఒకే చోట విచారించే అంశంపై ఆయా రాష్ట్రాల హైకోర్టులను ఆశ్రయించాలని ఉదయనిది స్టాలిన్ తరఫు వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవారి అభిషేక్ మను సింఘ్వికి బెంచ్ సూచించి. అయితే..సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. ఇప్పటికే ఆయా హైకోర్టులను ఆశ్రయించామని గతంలో అమిష్ దేవగన్, అర్నాబ్ గోస్వామి, సుపూర్‌శర్మ,మొహహమ్మద్ జుబైర్ కేసుల్లో నిందితు న్యాయస్థానాలు ఊరట కలిగించే అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఉదయనిది స్టాలిన్ పిటిషన్ పరిశీలిస్తామని చెబుతూ మార్చి 15కి వాయిదా వేసింది సుప్రీం కోర్టు.

# తమిళనాడులో రెండు స్కూళ్లకు బాంబు బెదరింపులు

**కోయంబత్తూరు, మార్చి 4:** పద్మశేషాద్రి బాలభవన్ మిల్లీనియమ్ స్కూలుకు బాంబు బెదిరింపు వచ్చిందని పోలీసులు తెలిపారు. వాడవల్లి ప్రాంతంలో ఉన్న పిఎస్‌బిబి స్కూలుతోపాటు మదిపక్కమ్‌లో ఉన్న మరో ప్రైవేటు స్కూలుకు కూడా బాంబు బెదిరింపు వచ్చిందని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఆదివారంరాత్రి పిఎస్‌బిబి మిల్లీనియమ్ స్కూలుకు ఈమెయిల్‌ద్వారా ఈ బెదిరింపు వచ్చింది. ఇదే ఈమెయిల్‌లో రెండో పాఠశాల పేరును కూడాప్రకటించింది. పిఎస్‌బిబి స్కూలుకు ఇటీవలి కాలంలో రెండోసారి బాంబు బెదిరింపు హెచ్చరికలు వచ్చాయి. కోయంబత్తూరుపోలీసులు ఇందుకోసం స్కూలు ప్రాంతానికి ఒక ప్రత్యేక బృందాన్ని పంపించారు. తెల్లవారుఝామున రెండు గంటలనుంచి కూడా తనిఖీలుప్రారంభించారు. అయితే ఎలాంటి అనుమానిత వస్తువులు లభించలేదు. ఈ సంఘటనతో విద్యార్థులు, తల్లితండ్రులు కూడా భయాందోళనలకు లోనయ్యారు. ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయి. 11వ తరగతి పరీక్షల సందర్భంగా ఇప్పటికే విస్తృత తనిఖీలుచేస్తున్నారు. గతనెలలో కూడా పరీక్షల సమయంలోనే 13 స్కూళ్లకు బాంబు బెదిరింపులు ఈమెయిళ్లద్వారానే వచ్చాయి. పోలీస్




బృందాలు, బాంబు తనికీ స్క్వాడ్‌లు పోలీస్ జాగిలాలను కూడా పాఠశాలలకు పంపించి తనిఖీలు చేయించారు. తర్వాత ఇది కేవలం బోగస్ బెదిరింపు కాల్ అని తేలింది. అయితే గ్రేటర్‌చెన్నై పోలీస్‌సైబర్‌క్రైమ్ విభాగంలో ఇందుకు సంబంధించి కేసును నమోదు చేసారు.

## అమెరికాలో విచక్షణా రహితంగా కాల్పులు: నలుగురు మృతి

**వాషింగ్టన్,మార్చి 4:** అమెరికాలోని కాలిఫోర్నియాలో బహిరంగంగా జరుపుకుంటున్న వేడుకగుర్తు తెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో నలుగురు మృతి చెందారు.మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసుల వివరాల ప్రకారం సెంట్రల్ కాలిఫోర్నియాలోని కింగ్ సిటీలో ఏర్పాటు చేసిన ఓ అవుట్‌డోర్ పార్టీకి పలువురు హాజరయ్యారు. అంతలోనే ముసుగులు ధరించి, కారులో చేరుకున్న ముగ్గురు దుండగులు ఒక్కసారిగా వారిపై కాల్పులకు తెగబడ్డారు.ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు.తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఓ మహిళ మృతిచెందారు. అనంతరం దుండగులు అదే కారులో పరారయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. నిందులను పట్టుకునే దిశగా గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## తృణమూల్ కాంగ్రెస్‌కు 'తపస్‌రాయ్' గుడ్‌బై!

**కలకత్తా, మార్చి 4:** మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బత గిలింది. ఆ పార్టీ సీనియర్ నేత 'తపస్ రాయ్' ఈ రోజు లోక్‌సభ ఎన్నికల షెడ్యుల్ ప్రకటనకు ముందే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. జనవరిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన నివాసంపై దాడి చేసినప్పుడు పార్టీనాయకత్వం తనకు అండగా నిలవలేదని, పార్టీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.తపస్‌రాయ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, తన రాజీనామాను అసెంబ్లీ స్పీకర్‌కు సమర్పించానని,ఇప్పుడు నేను 'ఫ్రీబర్డ్' అని అన్నారు.తపస్ రాయ్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన బీజేపీలో చేరతారా? లేదా మరేదైనా ప్రతిపక్ష పార్టీలో చేరతారా అనే దానిపై తీవ్రమైన ఉహాగానాలు వస్తున్నాయి.

# నిక్కీ హేలీకి తొలి విజయం

## డిసి ప్రైమరీలో ట్రంప్‌పై గెలుపు


**వాషింగ్టన్, మార్చి 4:** అమెరికాలో రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న భారత సంతతి నాయకురాలు నిక్కీ హేలీ ఎట్టకేలకు తొలి విజయం సొంతం చేసుకున్నారు. డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా ప్రైమరీ ఎన్నికల్లో ఆమె గెలుపొందారు. దీంతో రేసులో దూసుకుపోతున్న డొనాల్ట్‌ట్రంప్ విజయ పరంపరకు బ్రేక్ పడినట్లయింది. అయితే ఆయన్ను అధిగమించడానికి వచ్చే మంగళవారం జరగనున్న పలు ప్రైమరీల్లో నిక్కీ భారీ గెలుపు నమోదు చేయాల్సి ఉంటుంది. సొంత రాష్ట్రమైన దక్షిణ కరోలినాలోనూ నిక్కీ ఓడిపోయిన విషయం తెలిసిందే. అయినప్పటికీ రేసు నుంచి వైదొలగడానికి నిరాకరించారు. ఓ వైపు ట్రంప్ ఆధిపత్యం కొనసాగుతున్నప్పటికీ ఆయనకు ప్రత్యామ్నాయం తానేనంటూ నిక్కీ ప్రచారం చేస్తున్నారు. డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా డెమొక్రాట్లకు కంచుకోట. అక్కడ నమోదిత రిపబ్లికన్ల సంఖ్య 23,000 మాత్రమే. 2020లో అధ్యక్షుడు జో బైడెన్ తమ పార్టీ ప్రైమరీలో 92



శాతం ఓట్లు పొందారు. మరోవైపు ట్రంప్ మసోరి, మిషిగన్, ఐడహో ప్రైమరీల్లోనూ నిక్కీపై ఘన విజయం సాధించారు. ఆయన నెగ్గిన ప్రతినిధుల సంఖ్య 244కు చేరుకుంది. హేలీ ఖాతాలో 24 మంది మాత్రమే ఉన్నారు. నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా నిలవాలంటే 1,215 మంది ప్రతినిధులను సొంతం చేసుకోవాలి. ప్రస్తుతం ట్రంప్ దూకుడు చూస్తుంటే ఈ సంఖ్యను ఆయన మంగళవారం జరిగే 15 రాష్ట్రాల ప్రైమరీల్లో సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## పాకిస్థాన్ 24వ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ పదవీ స్వీకారం

**ఇస్లామాబాద్,మార్చి 4:** పాకిస్థాన్ 24వ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేశాధ్యక్షుడు అరిఫ్ అల్వీ ఆ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి నవాజ్ షరీఫ్, మాజీ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, పీపీపీ ఛైర్మన్ బిలావాల్ భుట్టో హాజరయ్యారు. అధ్యక్ష భవనంలో ఈ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది.



పీఎంఎల్-ఎన్,పీపీపీ మధ్య అధికారం కోసం డీల్ జరిగిన తర్వాతే ప్రధానికిగా షెహబాజ్ ప్రమాణం చేశారు.కొత్తగా దేశాధ్యక్ష బాధ్యతలను అసిఫ్ అలీ జర్దారి చేపట్టనున్నారు. గతంలోనూ షెహబాజ్ పాక్ ప్రధానిగా చేశారు. ఏప్రిల్ 2022 నుంచి ఆగస్టు 2023 వరకు ఆయన తొలిసారి ప్రధాని బాధ్యతలు నిర్వర్తించారు.

గతనెలలో జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు జరిగిన నేపథ్యంలో ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టే ముందు షెహబాజ్‌క గార్డ్ ఆఫ్ హానర్‌ను ఇచ్చారు.

# నితిన్‌గడ్కరీకి తొలిజాబితాలో నో ఛాన్స్

## బిజెపిపై ఉద్ధవ్‌ఠాక్రే మండిపాటు

**ముంబై, మార్చి 4:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే 195 మంది అభ్యర్థుల్లో బిజెపి ప్రకటించిన తొలి జాబితాలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేరు లేకపోవడంతో బిజెపిపై శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్‌ఠాక్రే మండిపడ్డారు. నితిన్ గడ్కరీ 2014 నుంచి నాగపూర్ లోక్‌సభ స్థానానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. తొలిజాబితాలో నితిన్‌గడ్కరీకి చోటు కల్పించకపోవడం పట్ల కాషాయ పార్టీ తీరును ఠాక్రే ఎండగట్టారు. తొలి జాబితాలో గడ్కరీ పేరు లేకపోవడం తనను విస్మయానికి గురిచేసిందని అన్నారు. ఇక తన తండ్రి బాల్‌ఠాక్రే తలపెట్టిన ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం పూర్తి చేయడంలో గతంలో నితిన్ గడ్కరీతో తాను పనిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఉద్ధవ్‌ఠాక్రే గుర్తు చేసుకున్నారు. ప్రతిపక్షాలను అణిచివేసే రాజకీయాలు తగవని ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర



హోంమంత్రి అమిత్‌షా తీరును ఉద్ధవ్‌ఠాక్రే ఎండగట్టారు. నకిలీ హామీలకు గ్యారంటీ అనే పేరు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.

మరోవైపు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి నేత కృపాశంకర్ సింగ్‌ను అందలం ఎక్కించారని, మహారాష్ట్ర ప్రభుత్వం నేతలను ప్రాసిక్యూట్ చేసే తీరును ఇది ఎత్తిచూ పుతున్నదని శివసేన (యుబిటి) ఎంపి సంజయ్‌రౌత్ ఎద్దేవా చేశారు.



# సంక్షోభంలో నేపాల్ ప్రభుత్వం

## మాజీ ప్రధాని ఓలీతో కలిసి కొత్త ప్రభుత్వం: ప్రధాని ప్రచండ

**కాఠ్మండు, మార్చి 4:** భారత్ పొరుగుదేశమైన నేపాల్‌లో రాజకీయ సంక్షోభం కొనసాగుతోంది. ఈ క్రమంలో నేపాల్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. నేపాల్ ప్రధాని ప్రచండ నేపాలీ కాంగ్రెస్ నుంచి విడిపోయిన తర్వాత మాజీ ప్రధాని ఓలీ పార్టీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఓలి నేతృత్వంలోని సిపిఎన్- యుఎంఎల్ పార్టీతోపాటు, రబీ లామిచానే పార్టీ ఆర్‌ఎస్‌పి, జెఎస్‌పి, జన్మత్ పార్టీ ప్రచండ ప్రభుత్వంలో చేరనున్నాయి.

నేపాలీ ప్రధాని ప్రచండ నేపాలీ కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాస్త హెచ్చుతగ్గులు వచ్చినా ప్రభుత్వం పడిపోవచ్చు. ఇప్పటివరకు, నేపాల్‌లో మావోయిస్టు సెంటర్, నేపాలీ కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ఉంది. జాతీయ అసెంబ్లీ ఛైర్మన్ ప్రశ్నపై దేశంలోని రెండు ప్రధాన పార్టీల మధ్య దూరం పెరగడం ప్రారంభమైంది. ఫలితంగా ఈ కూటమిలో కొనసాగడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రధానమంత్రి ప్రచండ నేపాలీ కాంగ్రెస్ నుంచి విడిపోయి మాజీ ప్రధాని ఓలీ పార్టీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారని సమాచారం. నేపాల్‌లో సాధారణ ఎన్నికలను నవంబరు 2022లో నిర్వహించారు. ఆ తర్వాత పుష్ప కమల్ దహల్ 'ప్రచండ' డిసెంబరు 26, 2022న కఠ్మాండులో ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత 2020, 2023 జనవరిలో రెండు కమ్యూనిస్ట్ ప్రార్టీలు విచ్ఛిన్నమైన తర్వాత భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవడం ఇది మూడోసారి కావడం విశేషం.

## రామేశ్వరం కెఫే పేలుడు కేసుపై ఎన్ఐఎ దర్యాప్తు!

**బెంగళూరు, మార్చి 4:** బెంగళూరు బ్రూక్‌ఫీల్డ్‌లోని 'రామేశ్వరం కెఫె పేలుడు' కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. తాజాగా ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)కు హోంశాఖ అప్పగిస్తూ సోమవారం నిర్ణయం తీసుకొంది. మరోవైపు బెంగళూరులో పోలీసు దర్యాప్తు బృందాలు నిందితుడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు. బాంబు అమర్చిన తర్వాత ఎలా వెళ్లిపోయాడు అనే అంశంపై దృష్టి పెట్టాయి. ఇప్పటికే ఆ ప్రాంతంలోని దుకాణాలకు అమర్చిన సిసికెమేరాల రికార్డులను సేకరించాయి. అనుమానితుడు టోపీ పెట్టుకొని, కళ్లజోడు, కర్చీఫ్‌తో ముఖాన్ని కవర్ చేసుకొన్నట్లు గుర్తించారు. అతడు కెఫే సమీపంలోని రూట్ నంబర్ 500-డి బస్సు దిగినట్లు సిసి



కెమేరా దృశ్యాలను సంపాదించారు. పేలుడుకు దాదాపు గంట ముందు 12.56 సమయంలో అతడి కదలికలను గుర్తించారు. శనివారమే కెఫేలోని ఉన్న డిజిటల్ వీడియో రికార్డర్‌ను కూడా స్వాధీనం చేసుకొన్నారు. తాజాగా ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ మాట్లాడుతూ నిందితుడిని గుర్తించినట్లు వెల్లడించారు. అతడి వయస్సు 28-30 మధ్యలో ఉంటుందని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. శివమొగ్గ, మంగళూరు పేలుళ్లకు దీనికి సంబంధం ఉండే అవకాశాలున్నాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

5-3pg6exHMNWJQE.qxd:5-3pg6exHMNWJQE.qxd 01/01/01 7:46 AM Page 1



# ఎన్నికల్లో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి

## ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

## ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటును ఉపయోగించుకోవాలి

## - కలెక్టర్ఎం.గౌతమి




అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం ఓటింగ్ నమోదుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో స్వీప్ యాక్టివిటీల్లో భాగంగా ఓటింగ్ శాతం పెంచడంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనల మేరకు జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఓటింగ్ శాతం పెంచడం అనే అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాలన్నారు. స్వీప్ యాక్టివిటీల్లో భాగంగా కేటాయించిన షెడ్యూల్ మేరకు జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఇంతకు ముందు తక్కువ ఓటింగ్ నమోదైన చోట ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో తక్కువ ఓటింగ్ నమోదైన మొదటి 10 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అధికారులు పరిశీలన చేసి ఓటింగ్ శాతం పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసు కుంటున్నారు అనేది తెలియ జేయాలన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకూడదు అనే అంశంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఓటు హక్కు కల్పించిన ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఓటును ఉపయోగించుకోవాలని తెలపాలన్నారు. డిఆర్‌డిఏ, మెప్మా పరిధిలో మహిళా సంఘాల సభ్యులతో ఏ సమావేశం నిర్వహించినా ఓటు హక్కుపై అవగాహన కల్పించాలన్నారు. విద్యా సంస్థల్లో, పాఠశాలల్లో లిటరసీ క్లబ్‌లు ఏర్పాటు చేశామని, క్యాంపస్ అంబాసిడర్స్ ఏర్పాటు చేసి వారికి జాబ్ చార్ట్ ఇచ్చామని, క్యాంపస్ అబాసిడర్స్ టీచర్లు, వారి కుటుంబాలు, విద్యార్థులు ఓటు హక్కు నమోదు చేసుకున్నారా లేదా అనే చూడాలన్నారు. సంబంధిత రిటర్నింగ్ అధికారులు సోషల్ మీడియా టీంలను ఏర్పాటు చేసుకొని ఇన్‌స్ట్రాగ్రామ్, ఫేస్‌బుక్, ట్విట్టర్ అకౌంట్స్ ప్రారంభించాలని, ఓటింగ్ శాతం పెంచడం, ఓటు వేయడంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఆర్టీసి అధికారులు బస్సుల వెనకాల ఓటు వేయడంపై పోస్టర్లను అతికించాలని, బస్టాండ్‌లో ఆడియో విజువల్స్, స్క్రోలింగ్ ఇవ్వాలన్నారు. జిల్లాలోని గుత్తి, గుంతకల్లు తదితర రైల్వే స్టేషన్లలో టివిలలో ప్రచారంచేయాలని, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ కార్పోరేషన్‌లలో కూడా ఎలక్షన్ హోర్డింగ్స్ పెట్టాలన్నారు. ప్రైవేట్, జూనియర్ కళాశాలల్లో, పాఠశాలల్లో పిల్లల్లో అవగాహన తీసుకురావాలని, వారు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకువచ్చేందుకు అవకాశం ఉంటుందని, స్వీప్ యాక్టివిటీల కింద పోస్టర్లను వేయాలన్నారు. ఆల్ ఇండియా రేడియోలో కూడా ఎన్నికల ఓటింగ్‌పై ప్రచారం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో మాల్‌ప్రాక్టీస్ ఎక్కడైనా జరుగుతున్న సమాచారం అందించాలన్నారు. ట్రాన్స్ జెండర్స్, సెక్సువల్ వర్కర్స్‌ను గుర్తించి వారి చేత ఓటు వేయించాలన్నారు. పోలింగ్‌బూత్ వారీగా అవగాహన కల్పించాలని, అర్బన్ ప్రాంతాల్లో ఓటింగ్ తక్కువ ఉన్న చోట ఓటు వేయడంపై అవగాహన మరింత పెంచాలన్నారు. జిల్లాకు కేటాయించిన ఐకాన్‌తో మాట్లాడి ఓటింగ్ నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే వారిని గుర్తించి వారి చేత ప్రచారం చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలు పాటించి జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడంపై అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ లలితా భాయి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఈఆర్‌ఓలు జి.వెంకటేష్, రాణి సుస్మిత, వి.శ్రీనివాసులురెడ్డి, కరుణకుమారి, రాంభూపాల్‌రెడ్డి, వి.శ్రీను, వసంతబాబు, డివిఈఓ వెంకటరమణనాయక్, డిపిఓ ప్రభాకర్‌రావు, ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రాం అధికారి నాగేశ్వరరెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరదాపురం సూరి-పరిటాల వర్గీయుల మధ్య ఘర్షణ

## - సూరి వర్గానికి చెందిన 15 నుంచి 20 వాహనాలు ధ్వంసం

## - పరిటాల వర్గానికి చెందిన ఐదు వాహనాలు ధ్వంసం

**ధర్మవరం రూరల్, మార్చి 4 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన బత్తలపల్లిలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో ఇరు వర్గాకలు చెందిన 20 నుంచి 25 వాహనాలు ధ్వంసం అయ్యాయి. సోమవారం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అధ్యక్షతన పెనుకొండ సమీపాన జరిగే రా కదలిరా బహిరంగ సభకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పోటాపోటీగా వాహనాలను ఏర్పాటు చేయడంతో ఉద్రిక్తతలకు దారి తీసింది. పరిటాల శ్రీరామ్‌కు ధీటుగా వరదాపురం సూరి కూడా బహిరంగ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా తమ తమ వర్గీయులను తరలించడానికి వందలాది వాహనాలను ఏర్పాటు చేయడంతో ఘర్షణ వాతావరణం తలెత్తింది. ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల నుంచి బత్తలపల్లి మీదుగా చంద్రబాబు బహిరంగ సభకు వెళ్తున్న వరదాపురం సూరికి చెందిన వాహనాలను అడ్డుకునే ప్రయత్నంలో బత్తలపల్లి కూడలిలో ఘర్షణ చోటు చేసుకుంది. వరదాపురం సూరి వర్గీయులకు చెందిన పలు వాహనాలను పరిటాల వర్గీయులు ధ్వంసం చేశారు. పరిటాల వర్గీయుల దౌర్జన్యం నశించాలంటూ వైసీపీ కోవర్ట్ పరిటాల డౌన్‌డౌన్ అంటూ బత్తలపల్లి కూడలిలో వరదాపురం సూరి వర్గీయులు నిరసనకు దిగారు. కూడలిలో అరుపులు, కేరింతలతో, కవ్వింపు చర్యలతో యుద్ధ వాతావరణం నెలకొంది. ఒకానొక సమయంలో టిడిపి కార్యాలయం వద్ద గుమిగూడిన పరిటాల వర్గీయులతో తలపడటానికి ఈలలు వేస్తూ అరుపులతో దూసుకెళ్లడంతో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అదే సమయంలో బత్తలపల్లికి చెందిన పరిటాల వర్గీయుల వాహనం రావడంతో వరదాపురం సూరి వర్గీయులు ధ్వంసం చేశారు. చంద్రబాబునాయుడు బహిరంగ సభకు తాము వెళ్తే తప్పేమిటంటూ సూరి వర్గీయులు ప్రశ్నించారు. ఎవరి అభిమానం వారిదని, గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులమైన మేము ధర్మవరం నియోజకవర్గం నుంచి వందలాది వాహనాల్లో తరలి వెళ్తుండడంతో ఓర్వలేక పరిటాల వర్గీయులు దౌర్జన్యానికి పాల్పడ్డారంటూ విమర్శించారు. అదే సందర్భంలో పరిటాల వర్గీయులు మాట్లాడుతూ.. వరదాపురం సూరి వర్గీయులు ఉద్దేశ పూర్వకంగానే పార్టీ కార్యాలయం వద్దకు రాగానే రెచ్చగొట్టేలా ప్రవర్తించారంటూ విమర్శించారు. ఇరు వర్గాలకు



ఇరు వర్గాల ఘర్షణలో ధ్వంసమైన వాహనాలు

చెందిన దాదాపు ఆరు మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఇరువర్గాలకు చెందిన వాహనాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. బత్తలపల్లి సిఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది చంద్రబాబు బహిరంగ సభ బందోబస్తుకు వెళ్లడంతో ఏఎస్ఐ, ముగ్గురు పోలీస్ సిబ్బందితో ఉద్రిక్తతలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ముదిగుబ్బ, ధర్మవరం టౌన్ సిఐలు యతీంద్ర, సుబ్రహ్మణ్యం తమ సిబ్బందితో బత్తలపల్లికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. విషయం తెలియగానే చంద్రబాబు బందోబస్తుకు వెళ్లిన బత్తలపల్లి ఎస్సై శ్రీనివాసులు తమ సిబ్బందితో టిడిపి కార్యాలయం వద్ద బత్తలపల్లి కూడలిలోను ఇరు వర్గాలు లేకుండా పంపించి వేయడంతో సమస్య సర్దుమణిగింది. ప్రస్తుతానికి ప్రశాంతంగా ఉన్న ఇరు వర్గాల మధ్య నెలకొన్న ఘర్షణ వాతావరణం ఎటు దారి తీస్తుందోనని ఇరు వర్గాలకు చెందిన వర్గీయులు ఆందోళన చెందుతున్నారు.

# మన గ్యాస్ మనకే దక్కాలని అఖిలపక్షం పోరాటం

## - మత్స్యకారులకు నష్టపరిహారం చేయవలసిందే - లేకుంటే పనులు జరగనివ్వం - అఖిలపక్ష నాయకుల డిమాండ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 4, ప్రభాతవార్త :** కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో పడిన చమురు గ్యాస్ మన ఆంధ్రప్రదేశ్‌కే దక్కాలని గ్యాస్ వెలికితీత కారణంగా నష్టపోతున్న మత్స్యకారులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ కాకినాడ జిల్లా అఖిలపక్ష పార్టీల బృందం సోమవారం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం పాత్రికేయులను ఉద్దేశించి కాకినాడ జిల్లా అభివృద్ధి పోరాట కమిటీ చైర్మన్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో ఓఎన్జిసి చమురు గ్యాస్ నిక్షేపాల కోసం సముద్ర గర్భంలో ప్రతిపాదించిన సీసీమిక్ సర్వే కాకినాడ మత్స్యకారులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఈ సర్వే జరిగే సమయంలో కాకినాడ మూడు దిక్కుల 500 చదరపు కిలోమీటర్ల పరిధిలో మత్స్యకారులు వేటకు వెళ్ళనివ్వకుండా నియంత్రించాలని ఇప్పటికే ఓఎన్జిసి సంస్థ మత్స్యకారులకు లేఖ ఇచ్చిందన్నారు. సముద్రన్నే నమ్ముకున్న మత్స్యకారులు వారి జీవన ఉపాధి దెబ్బతింటుందని వారన్నారు. ఇలాంటి సమయంలో మత్స్యకారులకు నష్ట పరిహారం అందజేయాలని వారన్నారు. గంగమ్మ తల్లిని నమ్ముకున్న మత్స్యకారులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించాలని ఆయన అన్నారు. ఓఎన్జిసి ద్వారా చమురు గ్యాస్ తీసి పైప్‌లైన్ ద్వారా తరలిస్తే మరలా తీసుకువెళ్తే ఆంధ్రప్రజలు తీవ్రంగా నష్టపోతారని, ప్రమాదాలు జరిగితే ఆంధ్ర ప్రజలకు నష్టం అని లాభాలు మాత్రం బడా కార్పొరేట్‌లకా అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకార కుటుంబాలకు న్యాయం చేయకపోయనా, ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన వాటా దక్కకపోయినా ఒక్క పైపులైను పనులు ప్రారంభం కాకుండా అఖిలపక్ష ఆధ్వర్యంలో అడ్డుకుంటామని మధు అన్నారు. టిడిపి నగర అధ్యక్షులు వీరేంద్ర, తుమ్మలపల్లి బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లిపూడి రామచంద్రమూర్తి, జనసేన నాయకులు సుంకర రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కృష్ణమోహన్, ఆర్పీఐ జాతీయ కార్యదర్శి పిట్ట వరప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ మాట్లాడుతూ కేజీ బేసిన్ చమురులో 12వ ఆర్థిక సంఘం సిఫార్సు వరకు 50 శాతం వాటా ఇవ్వాలని కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో గ్యాస్ వెలికితీత కారణంగా వేట నిషేదానికి గురై నష్టపోతున్న మత్స్యకారులకు నష్టపరిహారం అందించి ఉపాధి కల్పించాలని కాకినాడ ప్రజలకు అతి తక్కువ ధరకు ఇంటింటా గ్యాస్ సరఫరా చేయాలని వారన్నారు. కాకినాడ 30 కిలోమీటర్ల దూరంలో సముద్ర గర్భం నుండి 2024 జనవరి 7న ముడి చమురు ఉత్పత్తి ప్రారంభమైందని ఈ విలువ సుమారు కొన్ని లక్షల కోట్లు మించి ఉంటుందని వారన్నారు. ఈ చమురు నిక్షేపాలు మన రాష్ట్రానికి 50శాతం వాటా ఇస్తే రాష్ట్రం సర్వముఖాభివృద్ధిగా మారుతుందని ముఖ్యంగా కాకినాడ జిల్లా రూపురేఖలు మారిపోతాయని అదేవిధంగా లీటర్ పెట్రోల్ పది రూపాయలు గ్యాస్ సిలిండర్ వంద రూపాయలకే ఇవ్వచ్చని ఇంటింటికి గ్యాస్ సరఫరా చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మత్స్యకార సంఘం జేఏసీ చైర్మన్ సైకం రాజశేఖర్, పిసిసి మెంబర్ ఆకుల వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాట్ల గాంధీరాజు, తాళ్లూరి రాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, పెద్దిరెడ్ల సత్యనారాయణ, పిఎస్ నారాయణ, టిఎన్‌టియుసి నాయకులు గదుల సాయిబాబా, ఏటిమొగ మత్స్యకార నాయకులు అద్దటి శివ, వలమాటి పెద్ద ధర్మారావు, సంగడి వీరబాబు, ఈ కార్యక్రమానికి పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దుసర్లపూడి రమణ రాజు సంఘీభావం తెలియజేశారు.

# ఐదుగురిని బలిగొన్న అతివేగం

## - మృతుల్లో ముగ్గురు చిన్నారులు

## - వనపర్తి జిల్లా కొత్తకోట జాతీయ రహదారిపై అర్థరాత్రి ఘటన

## - మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన కర్ణాటక వాసులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, కొత్తకోట మార్చి 4, ప్రభాతవార్త :** అతివేగం, నిద్రమత్తు ఐదుగురిని ప్రాణాలను బలిగొన్నది. వివరాల్లోకి వెళ్తే..వనపర్తి జిల్లా కొత్తకోట టెక్కలయ్య దర్గా సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం చెందగా మరో ఏడు మందికి గాయాలయ్యాయి. కర్ణాటక రాష్ట్రంలోని బల్లారి జిల్లా బసవన్నకుంట గ్రామానికి చెందిన ఆలీ కుటుంబ సభ్యులు మొత్తం 12 మంది కారులో హైదారాబాద్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలో తెల్లవారుజామున రెండున్నర గంటల సమయంలో కొత్తకోట బైపాస్ సమీపంలో టెక్కలయ్య దర్గా వద్ద డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి చెట్టుకు ఢీకొట్టడంతో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనలో ఫాతిమాబి (85)అబ్దుల్ రహమాన్(65), బస్ర(2), మర్యాబి,(5), వసిత రఫిల్ (7) నెలల పాప మృతి చెందగా, షాజాహాన్ బేగం, అబీబ్ హసన్, హూస్సేన్ అని, ఖురిమున్నిస, షఫీ వాహనం నడుపుతున్న ఆలీకి తీవ్రగాయాలు కాగా మరోకరు ప్రమాదం నుండి బయటపడ్డారు. సమాచారం అందుకున్న కొత్తకోట పోలీస్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. సోమవారం హైదారాబాద్‌లో పెళ్లిచూపులు జరగవలసి ఉండడంతో వారు తమ వాహనంలో బయలుదేరి మార్గమధ్యంలో ప్రమాదానికి గురయ్యారు. ఘటన స్థలాన్ని ఎస్పీ రక్షత కె మూర్తి సందర్శించి విచారించారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్న డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అనంత రైతులకు చంద్రబాబు హామీలు

## - బత్తలపల్లిలో వరదాపురం సూరి, పరిటాల శ్రీరామ్ మద్దతు దారులు ఘర్షణ - వాహనాలు ధ్వంసం


ప్రసంగిస్తున్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు

**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హామీలు గుప్పించారు. తేదేపా అధికారంలోకి వస్తే ఏం చేస్తాడన్నది కూడా పెనుకొండ సభలో వెల్లడించారు. ఒకవైపు టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రస్తావిస్తూ మళ్లీ టిడిపి అధికారంలోకి వస్తే ఏం చేయబోతానన్నది కూడా ప్రకటించడం గమనార్హం. అనంత రైతులు సోలార్‌ను ఉత్పత్తి చేస్తే సోలార్ పంపు సెట్లను ఉచితంగా ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. సాగునీటి పరంగా టిడిపి హయాంలో హంద్రీనీవాకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చానని, డిటిపి, భైరవాని తిప్ప ప్రాజెక్టు తదితర నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సాగునీటి సౌకర్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సాగునీటి పరంగా రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. పెనుకొండ సభలో వాలెంటీర్లను కొనసాగిస్తామని తాము కూడా ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేస్తామని చంద్రబాబు చెప్పడం విశేషం. పెనుకొండ సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పాల్గొంటున్నాడని భారీ ఎత్తున జన సమీకరణ చేసేందుకు ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణలు పోటీ పడ్డారు. బత్తలపల్లిలోని ధర్మవరం రోడ్డులో ఇటీవల పరిటాల శ్రీరామ్ టిడిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముదిగుబ్బ వైపు నుంచి గోనుగుంట్ల సూర్యనారాయణ మద్దతు దారులు ప్రత్యేక వాహ నాల్లో చంద్ర బాబు సభకు వెళ్తుండగా బత్తల పల్లి ధర్మ వరం రోడ్డులో ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయం వద్ద ఇరు వర్గాలకు చిన్నపాటి సంఘటన జరిగింది. ఇరు వర్గాలు కవ్వింపు చర్యలకు పాల్పడి వాహనాల అద్దాలను ధ్వంసం చేసుకున్నారు. దాదాపు 20 వాహనాల అద్దాలు పగలగా, నాలుగైదు వాహనాలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నట్లు తెలియవచ్చింది. ఈ సంఘటనలో మీది తప్పంటే మీది తప్పని వాదించుకోవడం గమనార్హం. ధర్మవరం స్థానం నుంచి ఎన్నికల బరిలో దిగాలని ఓవైపు గోనుగుంట్ల సూర్యనారాయణ, మరోవైపు పరిటాల శ్రీరామ్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్న సమయంలో ఈ సంఘటన జరగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది ఇదిలా ఉండగా పెనుకొండలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి టిడిపి నాయకులు తరలి వచ్చారు. సభలో జనసేన నాయకుడు చిలకం మధుసూధన్‌రెడ్డి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కాళ్లకు దండం పెట్టడం కనిపించింది. సభలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, చంద్రబాబును శాలువాకప్పి సన్మానించగా, టిడిపి అభ్యర్జిత జస్మిత్‌రెడ్డి వెండి ప్లేటును జ్ఞాపికగా అందజేయడం కనిపించింది. ఈ సభలో పాల్గొన్న వారి పేర్లను పరిశీలిస్తే.. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, కదిరి టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, పెనుకొండ టిడిపి అభ్యర్థి సవిత, జనసేన నాయకులు చిలకం మధుసూదన్‌రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు జెసి దివాకర్‌రెడ్డి, మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, మాజీ ఎ మ్మెల్యేలు జెసి ప్రభాకర్‌రెడ్డి, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, జితేంద్రగౌడ్, ఈరన్న, కందికుంట వెంకట ప్రసాద్, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తాడిపత్రి టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డి, మడకశిర టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్, శింగనమల టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి, కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, టిడిపి నాయకులు శ్రీధర్‌చౌదరి, గడ్డం సుబ్రహ్మణ్యం, విజయ్‌కుమార్, నరసనాయుడు, వెంకట శివుడు యాదవ్ తదితరులు హాజరయ్యారు.

# మానవ మనుగడకు చిత్రకళలు దర్పణం

## రామకృష్ణమిషన్ కార్యదర్శి స్వామి నిశ్చలానంద

**విజయవాడ, మార్చి 4, ప్రభాతవార్త :** మానవమనుగడకు ఎం .ఎస్.మూర్తి చిత్రకళలు దర్పణంగా నిలుస్తాయని రామకృష్ణమిషన్ కార్యదర్శి స్వామి నిశ్చిలానంద పేర్కొన్నారు. ఆంధ్రాఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో విజయావాడ మూత్యాలంపాడులోని లలితకళా ఆర్ట్స్ గ్యాలరీలో సోమవారం ఉదయం ఎం.ఎస్.మూర్తి చిత్రకళాప్రదర్శనను నిశ్చిలానంద ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లలితకళలు మానవ అభ్యుదయానికి శాంతి సహనములకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మానవ సమాజానికి లలితకళల అవశ్యకత ఉందన్నారు. వీటిని సంరక్షించుకోవాల్సిన బాద్యత ప్రభుత్వంతోపాటు ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరిలో కళాకారుడు ఉంటాడని ఆకళను బయటకు తీసుకురావటానికి తగు విధంగా ప్రయత్నించాలని సూచించారు. అకాడమి కార్యదర్శి మంచిరాజు సాయిబాబు మాట్లాడుతూ చిత్రకళకు ఎం.ఎస్.మూర్తి అందించిన సేవలను కొనియాడారు. ప్రముఖ చిత్రకారుడు ఉస్మాన్‌ఖాన్, కార్టూనిస్ట్ 64 కళలకామ్ సంపాదకుడు కళాసాగర్‌ను ఈసందర్భంగా అక్షరమాలతో ఘనంగా సత్కరించారు. వివిద కళాశాలల్లో జరిగిన చిత్రకళల పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేసారు. ఈకార్యక్రమంలో బెజవాడ పాపారావు, యలమంచిలి అంజనీ, సామాజికవేత్త సన్నాలు సత్యన్నారాయణ, అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వహిందీపరిషత్ జాతీయ అధ్యక్షుడుగా యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



**విజయవాడ, మార్చి 4, ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా హిందీ వినియోగంలో అగ్రభాగాన ఉన్న విశ్వహిందీపరిషత్ జాతీయ అధ్యక్షునిగా మన రాష్ట్రానికి చెందిన అచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌ను నియమించారు. ఈసంస్థ వివిధ దేశాల్లో హిందీభాష ద్వారా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను వ్యాపింప చేసేందుకు కృషిచేస్తుంది. మన దేశంలోని ప్రాంతీయ భాషలన్నిటిని సమన్వయం చేస్తూ హిందీ శబ్దశక్తిని పెంచటం ద్వారా భాషాపరంగా జాతీయ సమైఖ్యతను సాధించటం ఈసంస్ద ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాలను నెరవేర్చేందుకు హిందీయే తరుడైన లక్ష్మీ ప్రసాద్‌ను రెండేళ్ళ కాలానికి ఈ పదవిలో నియమించారు. యార్ల గడ్డ మన దేశంలో తెలు గు, హిందీ భాషల వ్యా ప్తికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈపదవి ఆయనకు దక్కింది. యార్లగడ్డను అధ్యక్షునిగా నియమిస్తూ విశ్వ హిందీపరిషత్ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.

# ఇంద్రకీలాద్రిలో శివరాత్రికి ఏర్పాట్లు

**ఇంద్రకీలాద్రి, మార్చి 4, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 8న శివరాత్రి సందర్భంగా ఆలయ ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6 బుధవారం ఉదయం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల ఉత్సవర్లకు మంగళస్నానములు, వధూవరులుగా అలంకరిచుట, సాయంత్రం 4 గంటలకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అంకరార్పణ, కలశస్థాపన, అగ్ని ప్రతిష్టాపన, మండపారాధన, ధ్వజారోహణం, బలిహరణ, హారతి, మంత్రపుష్పం, తీర్ధప్రసాద వినియోగం వుంటాయన్నారు. 7వ తేదీ గురువారం నాడు మండపారాధన, ఔపోసనలు, బలిహరణ, మూలమంత్ర హవనము, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం, 8వ తేదీ శుక్రవారం శివరాత్రి నాడు త్రికాల అభిషేకములు, రాత్రి 9.30 గంటలకు మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 12.30 గటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈనెల 9న ఉదయం 8 గంటలకు మండపారాధన, ఔపోసనలు, బలిహరణ, మూలమంత్ర హవనము, సదస్యం, వేదస్వస్తి, , తీర్థప్రసాద వినియోగం, రథోత్సవం నిర్వహిస్తామన్నారు. 10వ తేదీన ఉదయం పూర్ణాహుతి, ధాన్యకోట్నోత్సవం, వసంతోత్సవం, అనంతరం దుర్గాఘాట్‌నందు అవభృథోత్సవం, సాయంత్రం 6.30 గంటలకు ధ్వజారోహణం, 11వ తేదీ సాయంత్రం 7 గంటలకు ద్వాదశ ప్రదక్షణలు, అనంతరం పవళింపు సేవ, పుష్పయాగ శయనోత్సవం, 12వ తేదీన మంగళవారం నుండి 13వ తేదీ బుధవారం వరకు రాత్రి 8 గంటకు పవళింపు సేవలు నిర్వహిస్తామని కార్యక్రమాల్లో పాల్గొనాలనుకున్న బక్తులు రు.1116 ల టికెట్‌కొనుగోలు చేసి పాల్గొనాలన్నారు. 9వ తేదీ రథోత్సవం సందర్భంగా సాయంత్రం 3.30 గంటలకు శ్రీ మల్లేశ్వర స్వామివారల ఆలయంనుండి శ్రీ స్వామి అమ్మవార్ల ఊరేగింపు రథోత్సవం కనకదుర్గానగర్, రథం సెంటర్, కెనాల్‌రోడ్డు లో నిర్వహిస్తామన్నారు. తిరిగి అక్కడినుండి ఆలయంకు చేరుకున్న తరువాత శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు.


దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన లక్కిరెడ్డి సుదా మరియు కుటుంబ సభ్యులు రు.1లక్షను విరాళంగా సోమవారం చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన పర్వతరెడ్డి తేజదీప్ రు.1,00,001ల విరాళాన్ని అధికారులకు అందజేయగా వారికి దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం లను అందించారు. వేదాశీర్వచనాలను వేదపండితులు వారికి అందించారు.

# బ్రహ్మోత్సవాలలో ఏడు వారాల నగలతో అమ్మవారికి ప్రత్యేకాకర్షణ

**శ్రీకాళహస్తి, మార్చి 4 ప్రభాతవార్త** ఏడాది పొడవునా బ్యాంకు లాకర్లలో కునుకు తీసే స్వామి అమ్మవార్ల ఏడు వారాల నగలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలంటే వెలుగు చూస్తాయి. వాటితో అలంకరించటం విగ్రహాలకే ప్రత్యేకత సంతరించుకుంటుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కైలాసనాధునికి రాజులు చేయించిన విలుక కట్టలలేని, కోట్ల రూపాయల విలువ కల్గిన నగలతో ముస్తాబు చేయనున్నారు.ఈ మేరకు ఆలయ ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు,బాధ్యులు రాజేష్‌గురుకుల్, సూరి గురుకుల్,అకౌంటెంట్ యుగంధర్,బాలాజి బ్యాంకులోంచి ఏడు వారాల నగల్ని బయటకు తీసారు. వాటిని అలంకార గురుకుల్స్‌కు అప్పగించారు. 1999లో అప్పటి ట్రస్టుబోర్డు చైర్మెన్ కొండుగారి శ్రీరామమూర్తి మొదటి సారి లాకర్లలోని నగల్ని బయటికి తీయించి భక్తులకు చూపించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి రాజులు పరిపాలించిన కాలంలో ఏడు వారాల నగలు విలువ కట్టలేనివి అందించారు. ఈ నగలు మిరాసి ఉన్నంత కాలం ఆలయ ప్రధానార్చకుల చేతుల్లో ఉండేవి. 1984 తరువాత ఈ నగల్ని దేవస్థానంకు అప్పగించారు.అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయానికి సంబంధించి కూడా కోట్ల విలువ చేసే ఏడు వారాల నగల్ని రాజులు బహుకరించారు. అయితే మిరాసి విధానం రద్దు అయిన తరువాత వీటిని దేవస్థానం స్వాధీనం చేసుకుంది. వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరచారు. 1998 వరకు ఈ నగలకు సంబంధించి భక్తులకు జనానికి తెలియదు. ఆ సంవత్సరం ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఉన్న కొండుగారి శ్రీరామమూర్తి చొరవ చూపి బ్యాంకు లాకర్లో మూలుగుతున్న కోట్ల విలువ చేసే బంగారు ఆభరనాల్ని బయటకు తీసారు.

5-3pg7exHMNWJQE.qxd:5-3pg7exHMNWJQE.qxd 01/01/01 7:44 AM Page 1



## నేడు ఐసెట్ నోటిఫికేషన్ జారీ

### 7 నుంచి ఏప్రిల్ 30 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్–2024కి సంబంధించిన నోటిఫికేషన్ నేడు(మంగళవారం) జారీ కానుంది. ఇందుకు సంబంధించిన దరఖాస్తు లను మార్చి 7 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఐసెట్- 2024 ను కాకతీయ యూనివర్సిటీ నిర్వహిస్తుంది. టీఎస్ ఐసెట్–2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్ నరసింహాచారి. నేడు నోటిఫికేషన్ జారీ కాగానే ఈ నెల 7 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 250, రూ. 500తో మే 17 నుంచి 27 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. పరీక్షలను జూన్ 4, 5 తేదిల్లో రెండు సెషన్‌లలో నిర్వహి స్తారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు.

## 14 కేంద్రాల్లో ప్రారంభమైన ఇంటర్ సంస్కృతం మూల్యాంకనం

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమై కొనసాగుతున్నాయి. ఐదు రోజులుగా పరీక్షలు కొనసాగుతున్నాయి. పరీక్షలు కొనసాగుతున్నప్పటికీ.. ఎక్కువ జవాబు పత్రాలు ఉన సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం సోమవారం నుంచి ప్రారంభ మైంది. రాష్ట్రంలోని 14 కేంద్రాల్లో సంస్కృతం మూల్యాంకనం ప్రారంభం అయింది. రాష్ట్రంలోని 15 మూల్యాంకన కేంద్రాలు ఉండగా.. వాటిలో హైదరాబాద్‌లోని ఎంఏఎంలో ఒకేషనల్ విద్యార్థులకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం జరుగుతుంది. దీంతో రాష్ట్రంలోని 14 మూల్యాంకన కేంద్రాల్లో సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం సోమవారం ప్రారంభమయింది. సంస్కృతం జవాబు పత్రాలు రాష్ట్రంలో 7.60 లక్షల వరకు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఇక ఈ నెల 16 నుంచి విడతలవారీగా లాంగ్వేజెస్, సబ్జెక్టుల మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు. మొత్తం 4 విడతల్లో మూల్యాంకనాన్ని కొనసాగిస్తారు.

## రాజకీయాలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు

### రామగుండం మేయర్, 20 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరిక

### పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరి వద్దకు అభివృద్ధి సంక్షేమం పథకాలు తీసుకెళతామని ఇప్పటికే నాలుగు గ్యారెంటీలు అమలు పరిచామని మిగితావి కూడా అమలు పరుస్తామని పరిశ్రమలు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో రామగుండం మునిసిపల్ మేయర్ బంగి అనిల్‌కుమార్‌తోపాటు కార్పొరేషన్‌లో 20 మంది బిఆర్‌ఎస్‌కు చెందిన కార్పొరేటర్లు గాంధీభవన్‌లో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఏఐసిసి కార్యదర్శి తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్‌మున్షి, రోహిత్‌చౌదరి, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ చేరిన ప్రజాప్రతినిధులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ వచ్చేఎన్నికలలో ఎంపి సీటు గెలిపించుకోవడానికి పాత కాంగ్రెస్‌వాళ్ళం కొత్తవాళ్ళను కలుపుకొని ముందుకు వెళ్తామని ఆయన చెప్పారు. అభివృద్ధి విషయంలో ఏలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటాం అని తెలిపారు. ప్రజలలో కాంగ్రెస్‌పార్టీ పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తో సాధ్యమన్నారు. ప్రతినియోజకవర్గంకు నిధులు అందిస్తామని ఆయన తెలిపారు.

## ముగ్గురు కుమారులకు ఉరివేసి తండ్రి ఆత్మహత్య

### నలుగురుని మింగిన డబ్బు అత్యాశ

### రంగారెడ్డి జిల్లాలో దారుణం

**శంకర్‌పల్లి, మార్చి 4, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం టంగుటూరులో ఘోరం జరిగింది. స్కీంల పేరుతో ధనం సంపాదించాలనే అత్యాశ ఆ కుటుంబాన్ని మింగేసింది. ముగ్గురు కుమారులకు ఉరివేసి తానూ వ్యవసాయ క్షేత్రంలోని షెడ్డువద్ద ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం టంగుటూరు గ్రామానికి చెందిన నీరటి రవికుమార్ (35) భార్య శ్రీలత, ముగ్గురు కుమారులు సాయికిరణ్ (13), మోహిత్‌కుమార్ (12), ఉదయ్ కిరణ్ (6)తో కలిసి జీవిస్తున్నాడు. రెండేళ్ల కిందట ఎపిలోని విజయనగరం జిల్లా రాజాంలో ఉన్న జిఎస్‌ఎస్ ఫౌండేషన్ నడిపే వ్యక్తులతో రవికుమార్‌కు పరిచయం ఏర్పడింది. ఆ ఫౌండేషన్ ద్వారా స్కీంల పేరిట పలువురుతో పెద్ద మొత్తంలో డబ్బులు కట్టించాడు. లక్ష రూపాయలు కడితే నెల తర్వాత ఆ మొత్తం కట్టిన వ్యక్తికి రూ.50 వేలు ఇవ్వడం, ఇంకా ఇటువంటి పలు ఆకర్షణీయమైన స్కీంల ద్వారా పరిచయాలు ఉన్న ప్రతిచోట డబ్బులు కట్టించాడు. ఇలా రూ.75 కోట్ల వరకు ప్రజల నుంచి ఆ ఫౌండేషన్‌కు అందినట్లు తెలుస్తోంది. కొన్ని రోజులుపాటు తిరిగి చెల్లింపులు బాగానే జరిగినా గత ఏడాది డిసెంబర్ నుంచి డబ్బు కట్టివారికి నగదు చెల్లింపు జరగకపోవడంతో వారు ఒత్తిడి చేయడం ప్రారంభించారు. పైగా గత యేడాది డిసెంబర్‌లో ఫౌండేషన్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ పరిస్థితిలో ఏం చేయాలో తెలియని రవికుమార్ బలవన్మరణానికి ఒడిగట్టాడు. రవికుమార్ కుటుంబంతో కలిసి శంకర్‌పల్లిలో ఇల్లుఅద్దెకు తీసుకుని ఉంటున్నాడు. కుమారులు సాయికిరణ్, మోహిత్‌కుమార్ చిలుకూరులోని గురుకుల రెసిడెన్సియల్ పాఠశాలలో చదువుకుంటున్నారు. మూడో కుమారుడు ఉదయ్‌కిరణ్ శంకర్‌పల్లిలోని రేవతి స్కూల్లో యుకెజి చదువుతున్నాడు. రవికుమార్ భార్య శ్రీలత ఈ నెల 3న తల్లిగారి ఇంటికి బుల్కాపూర్ వెళ్లింది. రవికుమార్ మూడో కుమారుడు ఉదయ్‌కిరణ్‌ను వెంటబెట్టుకుని చిలుకూరు గురుకుల రెసిడెన్సియల్ స్కూల్‌కు వెళ్లి మిగతా ఇద్దరు కుమారులను ఆదివారం సాయంత్రానికి ఇంటికి తీసుకువచ్చాడు. అదే రాత్రి ముగ్గురు పిల్లలకు ఉరివేసి, ఆ తర్వాత రవికుమార్ కూడా అర్ధరాత్రి తన పొలం వద్దకు వెళ్లి ఉరేసుకున్నాడు. సోమవారం ఉదయం పక్కింటి వారు ఇంట్లోకి వెళ్లి గమనించి మోకిల పోలీసులకు సమాచారం అందించారు. నలుగురు మృతదేహాలను పోస్టుమార్టంకు పంపించి క్లూస్ టీంతో దర్యాప్తు చేపట్టారు. నార్సింగ్ ఏసిపి రమణగౌడ్, మోకిల సిఐ వీరబాబు, శంకర్‌పల్లి సిఐ వినాయక్‌రెడ్డి, శంకర్‌పల్లి డిఐ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్‌ఐలు కోటేశ్వరరావు, సంతోష్‌రెడ్డిలు సంఘటన ప్రదేశానికి చేరుకుని వివరాలు సేకరించారు.

## నీటి వాటా తేల్చకుండా ఓట్లడిగే హక్కు ప్రధాని మోడీకి లేదు

### కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై ఎందుకు విచారణ చేయలేదు? :మంత్రి జూపల్లి కృష్ణారావు



సోమవారం సచివాలయంలోని మీడియా సెంటర్‌లో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాన్ని బట్టి తెలంగాణ వాటాను తేల్చడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నీటి వాటా తేల్చకుండా తెలంగాణ ప్రజల ఓట్లడిగే నైతిక హక్కు ప్రధాని నరేంద్ర మోదీకి లేదని వ్యాఖ్యానించారు. సోమవారం తెలంగాణ సచివాలయంలోని మీడియా సెంటర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ హడావుడిగా పార్లమెంటులో బిల్లు పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను ఏపీలో క లిపిన బీజేపీ ప్రభుత్వం కృష్ణా జలాల్లో నీటి వాటాను ఎందుకు తేల్చడం లేదని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఎందకు జాతీయ హోదాను కల్పించడం లేదనీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది అవినీతి, బంధుప్రీతి అని ప్రధాని మోదీ విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కల్వకుంట్ల కుటుంబానిది అవినీతి, బంధుప్రీతి అంటే ఒక అర్థం ఉందనీ, కానీ, గాడిదను గుర్రాన్ని ఒకే గాటన కట్టడం సరికాదని వ్యాఖ్యానించారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణలర్పించారన గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని తెలిసి కూడా ఎందకు దర్యాప్తు చేయించలేదో సమాధానం చెప్పాలని మోదీని డిమాండ్ చేశారు. తెలంగాణపై కక్ష సాధింపు చర్యలలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కేటాయింపులో తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారనీ, రానున్న లోక్‌సభ ఎన్నికలలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీకి రెండు సీట్లు గెలవడం కూడా కష్టమే అని సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు.

## రేపటి నుంచి ఎడ్‌సెట్-2024 దరఖాస్తుల స్వీకరణ

### నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్–2024కి సంబంధించిన దరఖాస్తులను రేపటి(బుధవారం) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించను న్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ సోమవారం విడుదలైంది. ఇందకు సంబంధించిన దరఖాస్తులను రేపటి నుంచి మే 6 వరకు అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 23న పరీక్షను నిర్వహించనున్నారు. ఎడ్‌సెట్–2024 పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. కన్వీనర్‌గా ప్రొఫెసర్ మృణాళిని నియమించారు. ఈ నెల 6 నుంచి ఎడ్‌సెట్ మే 6 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 13 వరకు స్వీకరిస్తారు. మే 23న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు.

### రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసు..

## హైకోర్టులో డైరెక్టర్ క్రిష్ పిటిషన్ ఉపసంహరణ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన గచ్చిబౌలిలోని రాడిసన్ హోటల్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసులో సోమవారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తనను అన్యాయంగా ఇరికిస్తున్నారని ఆరోపిస్తూ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జా గర్లమూడి పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. క్రిష్‌కు పోలీసులు రక్త, మూత్ర పరీక్షలు నిర్వహింగా నెగెటివ్ రిపోర్టు రావడంతో ఆయనకు ఊరట లభించింది. ఆయన పోలీసుల ఎదుట విచారణకు హాజరై నాలుగు గంటలపాటు వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అనంతరం ఆయన తన న్యాయవాదితో చర్చించి హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

## ఇంటర్ పరీక్షల్లో 13 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

### సంగారెడ్డిలోనే 11 కేసులు నమోదు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫిబ్రవరి 29 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం గణితం పేపర్–1ఏ, బోటనీ పేపర్–1, పొలిటికల్ సైన్స్ పేపర్–1 పరీక్షలు జరిగాయి. రాష్ట్రంలో సోమవారం జరిగిన పరీక్షల్లో భారీగా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 13 కేసులు నమోదు కాగా.. ఒక్క సంగారెడ్డిలోనే 11 కేసులు నమోదయ్యాయి.. మరో రెండు కేసులు నిజామాబాద్‌లో నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం జరిగిన పరీక్షలకు 95.60 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రకటనలో తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షలకు 5,32,683 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా వారిలో 5,09,194 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 95.60 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా .. 23,489 మంది గైర్హాజరు అయ్యారు. ఇంటర్ పరీక్షల పరిశీలనకు ఇంటర్ బోర్డు నుంచి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు అబ్జర్వర్స్‌ను పంపించినట్టు బోర్డు కార్యదర్శి తెలిపారు.

## విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

### ముషీరాబాద్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మార్చి 4, ప్రభాతవార్త:** ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా విద్య, వైద్యంకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని బీసీ సంక్షేమం, రవాణాశాఖామంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, భోలక్‌పూర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని ఆయన స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్‌లతో కలసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో మన బస్తీ, మన బడి కార్యక్రమంలో భాగంగా అనేక పాఠశాలలను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కార్పోరేట్ పాఠశాలలో ఉండే విద్య కన్నా మెరుగైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫీజులు కట్టలేని తల్లి తండ్రులకు ఆసరాగా ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఒక విద్యార్థి నాయకునిగా పేదలకు అందించే విద్య, వైద్యంలో ఎటువంటి రాజకీయాలకు తావివ్వబోమని, ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. డాక్టర్ విజయ్‌కుమార్ దాట్ల ఫౌండేషన్, బిఈ కంపెనీ యాజమాన్యం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మానవతా దృక్పధంతో మూడు కోట్ల రూపాయలు నూతన భవన నిర్మాణానికి ఇవ్వటమే కాకుండా ఆసుపత్రిలో ఎక్విమెంట్స్ కోసం మరో 12 లక్షలు ఇవ్వటం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి స్వచ్ఛంధ సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వానికి, ప్రజలకు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా పాఠశాల భవనం, ఆసుపత్రి భవనాలను నిర్మాణం చేసుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు ప్రజల అవసరాలు తీర్చేందుకు సామాజిక బాధ్యతతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్ దాట్ల ఫైండేషన్ కమిటీ చైర్మన్ ఐ.వి.ఆర్.కృష్ణారావు, ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఇంద్ర, భోలక్‌పూర్ కార్పోరేటర్ గౌసుద్దీన్, ఎస్ఆర్‌డి సంస్థ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాళ్‌రెడ్డి, గోరక్‌నాథ్, మాజీ కార్పోరేటర్‌లు కల్పనాయాదవ్, వాజిద్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు పట్నం నాగభూషణం, ఆసుప్రతి ఎస్‌పీహెచ్‌ఓలు డాక్టర్ పద్మజ, హేమలత, వైద్యాధికారులు డాక్టర్ దీప్తి ప్రియాంక, డాక్టర్ అనిల్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**బ్యానర్‌పై ఫొటో లేదని కార్పొరేటర్ ఆగ్రహం:** ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రారంభ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన బ్యానర్‌పై తన ఫొటో లేదని భోలక్‌పూర్ కార్పోరేటర్ గౌసుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొటోకాల్ పాటించరా అంటూ అధికారులను నిలదీశారు. అధికారులు బ్యానర్ తీసివేసి, సర్దిచెప్పటంతో గొడవ సద్దుమణిగింది.

## టెట్, డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

### 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 4, ప్రభాతవార్త:** టెట్ పాస్ కాకపోతే డిఎస్సీకి అర్హత లేదని, తక్షణమే టెట్ పరీక్ష నిర్వహించాలని, డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో టెట్ వేయాలని, 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 25వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పీఆర్‌సీ కమిటీ రిపోర్ట్‌లో ఉన్న తరువాత కేవలం 11 వేల టీచర్ పోస్టుల భర్తీకై డిఎస్సీ ప్రకటించటం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. టెట్ నోటిఫికేషన్ తక్షణమే ప్రకటించాలని, ఎయిడెడ్ పాఠశాలలో సంవత్సరాల తరబడి ఖాళీగా ఉన్న 4,900 పోస్టులు ఇప్పటికైనా భర్తీ చేయాలని సూచించారు. 25 సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయటం లేదని, అదే స్వీపర్లు, అటెండర్లు లేరని, ఆ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో నాయకులు గువ్వల భరత్, నందగోపాల్, సుధాకర్, వేముల రామకృష్ణ, నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

## విత్తనాభివృద్ధి సంస్థ సేకరిస్తున్న ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని లేఖ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కొనుగోలు చేస్తున్న ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో పండిన వరి ధాన్యానికి సంబంధించి బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ధర పలుకుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా సేకరిస్తున్న ధాన్యానికి తక్కువ ధర చెల్లిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ రూ. 3200 చెల్లిస్తుండగా.. పౌరసరఫరాల శాక రూ. 2183 నుంచి రూ. 2203 మాత్రమే చెల్లిస్తున్నారని సీఎంకి రాసిన లేఖలో కూనంనేని పేర్కొన్నారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ వారు విత్తనాల కోసం సేకరిస్తున్న ధాన్యానికి కేవలం రూ. 2140 మాత్రమే చెల్లిస్తున్నారు. 20 శాతం కోతపెట్టి రైతులను నష్టపరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధర ప్రకారం క్వింటాల్‌కి రూ. 3200 చెల్లించాలని లేదా ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు క్వింటాల్‌కి రూ. 500 బోనస్ ఇచ్చేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

## లక్ష్యం.. పట్టుదలతో దూసుకెళ్తోన్న ప్రధాని మోడీ



### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### సైన్స్‌సిటీకి శంకుస్థాపనలు చేసిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, డా. జితేంద్రసింగ్

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 4, ప్రభాతవార్త:** లక్ష్యం...గమ్యం... పట్టుదలతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొ న్నారు. తార్నాకలోని సీఎస్ఆర్ఆర్...ఐఐసీటీ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సైన్స్‌సిటీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డా.జితేంద్ర సింగ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా కూడా దేశం ఎలాంటి అభివృద్ధి చెందలేదన్నారు. 140 కోట్ల మంది ప్రజల కోసం ప్రధాని నరేంద్రమోదీ వికసిత్ భారత్‌గా జెండాను పెట్టారని చెప్పారు. 2047 సంవత్సరం వరకు భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా కావాలని ప్రధాని కృషి చేస్తున్నారని చెప్పారు. నగరంలో ఎన్నో ఇనిస్టిట్యూట్‌లు ఉన్నాయని నేడు మరొక సైన్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో సైన్స్ సిటీగా అభివృద్ధి చెందాలన్నదే మాలక్ష్యం అన్నారు. సైన్స్ సిటి ఏర్పాటు కోసం మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ రాస్తే భూమి ఇవ్వలేదని ఆరోపించారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌తో మాట్లాడి నేడు కేంద్రానికి సంభందించిన భూమిలో సైన్స్‌సిటీని నిర్మించుకోబోతున్నామని చెప్పారు. యువశక్తి విజ్ఞాన సామర్థ్యానికి పదును పెట్టి ప్రపంచాన్ని జయించడానికి సైన్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు దేశంలో చాల అవసరం అన్నారు. న్యూఎడ్యూకేషన్ పాలసీలో కేంద్రం విధాన పరమైన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ఈ సెంటర్ తెలంగాణలో కీలక భూమిక పోషించబోతుందన్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో స్కీం ఫర్ ప్రమోషన్స్ ఆఫ్ కల్చర్ ఆఫ్ సైన్స్‌లో భాగంగా సీఎస్ఐఆర్...ఐఐసీటీతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిడా. జితేంద్ర సింగ్ మాట్లాడుతూ 2047 వరకు వికసిత్ భారత్ కావడమే లక్ష్యంగా నరేంద్రమోది పనిచేస్తున్నారని చెప్పారు. సైన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్లుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ డా.శేఖర్, ఎన్‌సీఎస్‌ఎం డైరెక్టర్ జనరల్ ఎ.డి చౌదరి, సీఎస్ఆర్ఆర్ ఐఐసీటీ డైరెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఒయుకు పూర్వవిద్యార్థి గోపాల్ టి.కె.కృష్ణ రూ.5 కోట్ల విరాళం

### వర్శిటీలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు పూర్వవిద్యార్థుల కృషి ప్రశంసనీయం: విసి ప్రొ.రవీందర్‌యాదవ్

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 4, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో మౌలిక సదుపాయాలను మెరుగు పరుచడంలో పూర్వవిద్యార్థుల కృషి ఎంతో గొప్పదని ఒ.యూ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.రవీందర్‌యాదవ్ పేర్కొన్నారు. ఒ.యూ పూర్వవిద్యార్థులు, సీఎస్ఆర్ కింద వచ్చిన నిధులతో మైనింగ్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ భవనాలకు సోమవారం వైస్‌చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పూర్వ విద్యార్థి అమెరికాలో ఉండే గోపాల్ టి.కె కృష్ణ, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీ నారాయణతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్‌లో చదివిన పూర్వవిద్యార్థులు టి.కె.కృష్ణ ఇచ్చిన రూ. 5కోట్ల భారీవిరాళంతో తన గురువు ప్రొ.వై.నరసింహన్ పేరు మీద భవనాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ అకాడమిక్ వాతావరణాన్ని మౌలికవసతులను బలోపేతం చేసేందుకు పూర్వవిద్యార్థులు కృషి చేయాలని కోరారు. రూ. 5కోట్ల విరాళంతో చరిత్ర సృష్టించిన గోపాల్ టి.కె.కృష్ణకు కృతజ్ఞతలన్నారు. పూర్వవిద్యార్థుల సంఘాలు, ఒయు ఫౌండేషన్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని కొనియాడారు. అనంతరం గోపాల్ టి.కె కృష్ణ మాట్లాడుతూ తాను చదివిన విద్యాసంస్థకు ఏదైనా చేయాలనే తన చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. అందుకు అవకాశం కల్పించిన ఒ.యూకు కృతజ్ఞతలన్నారు. నాటి పేదరికం వల్లే ఈరోజు ఇలా నిలబడగలిగానని చెప్పారు. 77 యేళ్ల వయసు ఉన్న తాను ఇంకా రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అలుమ్మీ అసోసియేషన్(యూసీఇ), ఒ.యూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఒ.యూ ఫౌండేషన్ సంయుక్తగా గోపాల్ టి.కె.కృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. పి.చంద్రశేఖర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేష్, ప్రొ.విద్యాసాగర్, ప్రొ.మంగు, పూర్వవిద్యార్థి సంఘం అధ్యక్షుడు విజయ్ దేవరకొండతోపాటు పలువురు పాల్గొన్నారు.



ఎలక్ట్రికల్, మైనింగ్ డిపార్ట్‌మెంట్ల నూతన భవనానికి శంకుస్థాపన చేస్తున్న విసి ప్రొ.రవీందర్ యాదవ్, విరాళాల దాత పూర్వవిద్యార్థి టి.కె.కృష్ణ దంపతులు

5-3pg10exHNWMJQE.qxd:5-3pg10exHNWMJQE.qxd 01/01/01 6:36 AM Page 1



# ఐపిఎల్‌కుముందే డిఫెండింగ్ ఛాంపియన్‌కు షాక్



చెన్నై: ఐపిఎల్ 2024 మరికొన్నిరోజుల్లో ప్రారంభం కానుండగా చెన్నై సూపర్‌కింగ్స్‌కు షాక్ తగిలింది. మొదటి మ్యాచ్ సీఎస్కేతోపాటు ఆర్సీబీ మధ్య జరుగుతుంది. మ్యాచ్‌కుముందే డిఫెండింగ్‌ఛాంపియన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. జట్టుస్టార్ ఓపెనర్, గత ఏడాది ఫైనల్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన డేవాన్ కాన్వే గాయం కారణంగా ఈసీజన్‌లో చాలా మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు తెలుస్తోంది. ఆసీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో డెవాన్ కాన్వే ఎడమచేతి బొటనవేలికి గాయం అయింది. అప్పటినుంచి ఆతడు మైదానంలోకనిపించలేదు. తొలిటెస్టుమ్యాచ్‌కు కూడా దూరం అయ్యాడు. తాజాగా స్కానింగ్‌లో గాయం తీవ్రత ఎక్కువ ఉన్నట్లు తెలుస్తోంది. దీనితో ఆతడికి సర్జరీ అవసరమని వైద్యులు సూచించారు. ఫలితంగా ఆసీస్ టెస్టు సిరీస్‌మొత్తానికి ఈ లెఫ్ట్ హ్యాండర్ దూరం అయ్యాడు. కొన్నిరోజుల్లో సర్జరీకి వెళుతున్నట్లు చెపుతున్నారు. సర్జరీ తర్వాత కనీసం ఎనిమిది వారాలపాటుమైదానానికి దూరంగా ఉండాలి. మార్చి, ఏప్రిల్‌లోజరిగే ఐపిఎల్ మ్యాచ్‌లకు ఆతడు దూరం అవుతాడని అంచనా. మేలో మాత్రమే తిరిగిజట్టులోచేరే అవకాశం ఉందని చెపుతున్నారు. మినీ వేలంలో 1.80 కోట్లకు దక్కించుకున్న రచిన్‌రవీంద్రనె ఓపెనర్‌గా పంపేందుకు నిర్ణయించింది. మరో ఓపెనర్ రుతురాజ్‌గైక్వాడ్ ఉంటున్నందున రచన్‌రవీంద్రమరో ఓపెనర్‌గా ఉంటే లెఫ్ట్, రైట్ కాంబినేషన్ సరిపోతుందని సిఎస్కేభావిస్తోంది.




## టి20 దాయాదుల పోరుకు
# భారీ టికెట్‌ధరలు!

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ భారత్ మ్యాచ్‌కోసం క్రికెట్‌ప్రపంచం మొత్తం ఎదురుచూస్తుంటుంది. టి20 ప్రపంచకప్ 2024లో జూన్9న న్యూయార్క్ వేదికగా దాయాదులపోరు జరుగుతుంది. కెప్టెన్ రోహిత్‌శర్మ నాయకత్వంలోనే టీమిండియా బరిలోకి దిగుతుందని బిసిసిఐ కార్యదర్శి జైషా ఇప్పటికే ప్రకటించారు. ఇరుజట్లమధ్య జరగనున్న పోరాటంచూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఉంటారు. అయితే టికెట్లరేట్లు మాత్రం వారికి అందుబాటులో ఉండటం కష్టంగానే ఉంది. వందల్లో ఉండాల్సిన ధరలు కోట్లను దాటేయడం గమనార్మం. డైరెక్ట్‌సేల్ వెబ్‌సైట్లలో తక్కువధర ఉన్న టికెట్లరేట్లు రీసేల్‌కు వచ్చేసరికి లక్షల్లోకి చేరాయి. కనీసధర ఆరుడాలర్లనుంచి ఆరంభం అవుతుంది. ప్రీమియం ధరలు సుమారు 400 డాలర్లు అంటే 34 వేల వరకూ ఉంటుంది. ఫిబ్రవరి మూడోవారంనుంచి టికెట్లను అందుబాటులో ఉంచగా హాట్‌కేకుల్లో అమ్ముడయ్యాయి. అయితే రీసేల్‌చేసే కొన్ని వెబ్‌సైట్లలో టికెట్లధరలు దాదాపు 100 రెట్లు పెరగడం గమనార్హం. 400 డాలర్ల విలువైన టికెట్ సదరు రీసెల్ వెబ్‌సైట్లలో 40 వేల డాలర్లకు చేరింది. ఇక ప్లాట్‌ఫామ్ ఫీజు ఇతరరుసుములతోకలిపి అది 50వేల డాలర్లకుపైమాటే. అంటే మన రూపాయల్లో సుమారు 42 లక్షలు, సెకండరీ మార్కెట్‌లో ఎన్బీఈయే ఫైనల్స్ చూసేందుకు సీట్ అత్యధిక ధర 24 వేల డాలర్లుకాగా ఇపుడు భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కు రెట్టింపు సొమ్మును వెచ్చించాలి.


మరొక ప్లాట్‌ఫామ్‌లో ప్రీమియం సీట్ ఏకంగా 1.40 కోట్లనుంచి 1.85 కోట్లకు పోయింది. సుమారు 1.75 లక్షల డాలర్లు వెచ్చిస్తేకానీ దాయాదుల పోరుకు ప్రీమియం బెర్త్ దక్కదు.

# సెంచరీలు, హాఫ్ సెంచరీలు వేస్ట్!

## ముంబయి ఇండియన్స్‌కెప్టెన్ హార్ధిక్ పాండ్యా




**ముంబయి:** సెంచరీలు, అర్థసెంచరీలు చేయడం టైమ్‌వేస్ట్ వ్యవహారమని ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యా అన్నాడు. తన దృష్టిలోసెంచరీలు, అర్థసెంచరీలు కేవలం అంకెలు మాత్రమేనన్నాడు. వాటికి పెద్దగా వాల్యూ ఇవ్వాల్సిన అవసరం లేదన్నాడు. చీలమండ గాయంతో ఐదునెలలుగా ఆటకు దూరంగా ఉన్న పాండ్యా ఐపిఎల్ 2024 సీజన్‌కోసం సిద్ధం అవుతున్నాడు. అప్‌కమింగ్ సీజన్‌కోసం క్యాష్‌ట్రేడ్ డీలింగ్‌ద్వారా గుజరాత్‌టైటాన్స్‌నుంచి ముంబయి ఇండియన్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన పాండ్యా జట్టు సారథ్య బాధ్యతలుకూడా తీసుకున్నాడు. తాజాగా స్పోర్ట్స్ ఈవెంట్‌లో పాల్గొన్న పాండ్యా అనేక అంశాలు వెల్లడించాడు. సెంచరీలు, హాఫ్‌సెంచరీలకంటే జట్టుకోసం చేసిన పరుగులకే తాను ఎక్కువప్రాధాన్యత ఇస్తానన్నాడు. పది హాఫ్‌సెంచరీ ఇన్నింగ్స్‌లో బాగానచ్చేది ఏది అని వచ్చినప్రశ్నకు బదులిస్తూ ఈ పది ఇన్నింగ్స్‌లో ఓడిపోయిన మ్యాచ్ తనకు నచ్చదన్నాడు. అయితే పాండ్యా కోహ్లీ, రోహిత్‌లను తక్కువచేసే క్రమంలోనే ఈ వ్యాఖ్యలుచేసి ఉంటాడన్న పోస్టులు నెట్టింట వెల్లువెత్తుతున్నాయి. 2015 అద్భుతమైన ఏడాది అని అన్నాడు. ఐపిఎల్‌లో 2015 నాకు ఎంతోప్రత్యేకమని, అక్కడితోనే తాను అంతర్జాతీయ ఆటగాడిగా మారానని అన్నాడు. ఆసీజనంతా ముంబయి విజయాల్లో నావంతు పాత్ర పోషించానన్నాడు. ఆసీజన్‌లో రెండు మ్యాచ్‌ల్లో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు అందుకున్నానన్నాడు.




## సన్‌రైజర్స్ కొత్తకెప్టెన్
# ప్యాట్ కమ్మిన్స్

**ముంబయి:** అందరూ ఊహించుకున్నట్లే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కెప్టెన్ మార్పుజరిగింది. కొత్తకెప్టెన్‌గా వన్డేప్రపంచకప్ 2023 విన్నింగ్ కెప్టెన్ ఆసీస్ ఫాస్ట్‌బౌలర్ ప్యాట్ కమిన్స్‌ను ప్రకటించింది. ఐపిఎల్ 2024 మరో 16 రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22నుంచి ఈ టోర్నీకి శ్రీకారం చుడుతున్నారు. కొన్ని జట్లు తమ కోచింగ్ బృందం లోని సభ్యులను మారుస్తూ సీజన్‌కు సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే చాలా జట్లు ఈప్రక్రియను పూర్తిచేసాయి. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు సైతం తమ కెప్టెన్‌ను మారుస్తూనిర్ణయం తీసుకుంది. ఎయిడెన్‌మార్క్‌రమ్‌ను కెప్టెన్సీ బాధ్యతలనుంచి తప్పించింది. గతసీజన్‌లో ఎయిడెన్ సారథ్యంలో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ పేలవప్రదర్శనచూపింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో నాలుగింటమాత్రమే గెలిచింది. పదిమ్యాచ్‌ల్లో ఓడి పాయింట్లపట్టికలో అట్టడుగున నిలిచింది. దీనితోప్రక్షాళనచేయాలనిభావించిన ఎస్సార్‌హెచ్‌కోచ్‌గా డానియల్ వెటోరిని తీసుకుంది. మినీవేలంలో ఆసీస్‌సారథి ప్యాట్‌కమిన్స్‌ను 20.50 కోట్లు వెచ్చించి కొనుగోలుచేసి సీనియారిటీ దృష్ట్యా ఆతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది.

## మాజీ కోచ్ తుషార్ అరోథే ఇంటిపై
# ఎస్‌ఒటి పోలీసుల దాడులు

**న్యూఢిల్లీ:** భారత మహిళల క్రికెట్‌టీమ్ మాజీకోచ్ తుషార్‌అరోథే చిక్కుల్లో పడ్డాడు. వదోధర స్పెషల్ ఆపరేషన్స్ పోలీసులు ప్రతాప్‌గంజ్‌లోని తుషార్ అరోథే ఇంటిపై దాడులుచేసి కోటిరూపాయలు స్వాధీనంచేసుకున్నారు. ఆతని సన్నిహితులవద్ద మరో 38 లక్షలు సీజ్‌చేసారు. చట్టవిరుద్ధమైన పనులుచేస్తున్నాడనే సమాచారంతో పోలీసులు తుషార్ ఇంటిపై దాడిచేసినట్లు తెలుస్తోంది. అరోథే కుమారుడు రిషి క్రికెట్ బెట్టింగ్, చీటింగ్ వంటి నేరాలకు పాల్పడ్డాడనే ఆరోపణలున్నాయి. తాజా దాడుల్లో అరేథే కుటుంబం మొత్తం ఈ బెట్టింగ్ రాకెట్‌లో భాగం అయినట్లు తెలుస్తోంది.

అంతేకాకుండా తుషార్ సన్నిహితులు విక్రాంత్‌రైపత్వార్, అమిత్ ఝునిత్‌లవద్ద ఎస్‌ఒటి పోలీసులు 38 లక్షలు స్వాధీనంచేసుకున్నారు. తుషార్‌పై బెట్టింగ్ ఆరోపణలు రావడం ఇదేమీ కొత్తకాదని 2019లో కూడా ఐపిఎల్ బెట్టింగ్ రాకెట్‌లో తొలిసారి అరెస్టు అయ్యాడని, ఆతనితోపాటు 18 మందిని అప్పట్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. బెయిల్ వచ్చినా తుషార్ అరోథే కోచింగ్ కెరీర్‌కు ఎండ్‌కార్డ్ పడేలాచేసింది. 2017 మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్‌చేరిన భారత్‌జట్టుకు అరోథే కోచ్‌గాపనిచేసాడు. 2018లో బాధ్యతలనుంచి తప్పుకున్న తర్వాత అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొన్నాడని దర్యాప్తులో తేలింది.

# గల్లీ బుడ్డోళ్లతో పంత్ గోళీలాట..!



**బెంగళూరు:** టీమిండియా యువికెట్ కీపర్ క్రికెటర్ రిషబ్‌పంత్ 2024కు సిద్ధం అవుతున్నాడు. 14నెలలుగా ఆటకు దూరం అయిన పంత్ ఈనెల 22నుంచి ప్రారంభం కానున్న కొత్తసీజన్‌కు సిద్ధం అవుతున్నట్లు ఢిల్లీ క్యాపిటల్స్ డైరెక్టర్ సౌరవ్‌గంగూలీ వెల్లడించారు. బెంగళూరు ఎన్సీఎలో పంత్ శిక్షణ పొందుతున్నాడు. ఆతడు పూర్తి ఫిట్‌నెస్ సాధించాడని ఎన్సీఎ సర్టిఫికేట్ ఇస్తేనే పంత్ ఐపిఎల్‌లో ఆడతాడు. మార్చి 5న ఇందుకు సంబంధించి సర్టిఫికేట్ వస్తుందని భావిస్తున్నాడు. ఈలోపు రెస్ట్ టైమ్‌లో పంత్ గల్లీ పిల్లలతో గోళీలు ఆడుతూ కనిపించాడు. ఎవరూ గుర్తించకుండా ముఖానికి కర్చీఫ్ తలకు క్యాప్‌పెట్టుకుని మరీ పంత్‌ఈ ఆటను ఆడాడు. స్థానిక పిల్లలతోకలిసి కింద కూర్చుంటూ గోళీలాట ఆడాడు. ప్రస్తుతం పంత్ గోళీలు ఆడిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఐపిఎల్‌కోసం ప్రాక్టీస్‌చేస్తున్న పంత్ అంటూ నెటిజన్లు ఫన్నీ కామెంట్లు హోరెత్తించారు.

# పేటిఎంపై కొత్త నివేదిక..

**న్యూఢిల్లీ, మార్చి 4:** పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆంక్షలు విధించిన తర్వాత తీవ్ర ఒడుదుడుకులతో సతమతం అవుతోంది. అప్పటి నుంచి చోటు చేసుకుంటున్న పరిణామాలు కంపెనీకి ఇబ్బందిగా మారాయి. తాజాగా మార్కెట్లో నెలకొన్న భయాలు దీనికి మరింత ఆజ్యం పోస్తున్నాయి.




నియంత్రణ ఆందోళనల మధ్య పేటిఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు మరింత పడిపోయాయి. దీనికి తోడు తన పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంకు రద్దు చేయవచ్చనే మీడియా నివేదికలు కూడా బయటకు వచ్చాయి. దీంతో సోమవారం ఉదయం దాదాపు 3శాతం వరకు స్టాక్ ధరలు క్షీణించాయి. కాగా మధ్యాహ్నం సమయానికి కొంతమేర కోలుకున్నాయి. అంతకుముందు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నిబంధనలను ఉల్లంఘించినందుకు పిపిబిఎల్‌పై ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ 5.49 కోట్ల మేర జరిమానా విధించింది. కాగా ఇప్పుడు పేటిఎం పేమెంట్స్ కార్యకలాపాల పర్యవేక్షణకు ఆర్‌బిఐ ఒక నిర్వాహకుడిని నియమించవచ్చని రిపోర్టు పేర్కొంది. 'ఇది చట్ట విరుద్ధ కార్యకలాపాల నుంచి వచ్చిన డబ్బు. అంటే నేరాల ద్వారా వచ్చిన డబ్బును పలు సంస్థలు పేటిఎం పేమెంట్స్ బ్యాంకుతో నిర్వహించే బ్యాంకు ఖాతాల ద్వారా మళ్లించాయి' అని సంబంధిత మంత్రిత్వ శాఖ ప్రకటనలో తెలిపింది. ఈ వివాదం నేపథ్యంలో పేటిఎం వ్యవస్థాపకులు విజయ్ శేఖర్ శర్మ, పార్ట్‌టైమ్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, పేమెంట్స్ బ్యాంకు బోర్డు మెంబర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.

# జిడిపి వృద్ధి రేటింగ్ పెంచిన మూడీస్

**న్యూఢిల్లీ, మార్చి 4:** భారత ఆర్థిక వృద్ధి అంచనాలను ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ మూడీస్ పెంచింది. గతంలో 6.1 శాతంగా ఉన్న అంచనాను తాజాగా 6.8శాతానికి సవరించింది. 2023లో ఆర్థిక గణాంకాలు ఊహించిన దాని కన్నా బలం గా ఉండడమే దీనికి కారణమని పేర్కొంది. అలాగే అంతర్జాతీ యంగా ఉన్న సవాళ్ల ప్రభా వముా క్రమంగా క్షీణిస్తున్న ట్లు వెల్లడించింది. భారత వాస్తవిక జిడిపిలో వార్షిక ప్రాతిపదికన 2023 కేలండర్ ఇయర్ చివరి మూడు నెలల్లో 8.4శాతం వృద్ధి నమోదైంది. ఫలితంగా గత యేడాది మొత్తం వృద్ధిరేటు 7.7శాతానికి చేరింది. ప్రభుత్వ మూలధన వ్యయం, తయారీ కార్యకలాపాలు పుంజుకోవడం 2023 ఆర్థిక వృద్ధికి దన్నుగా నిలిచినట్లు మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ తెలిపింది. జి20 దేశాల్లో అత్యంత వేగవంతమైన వృద్ధి నమోదు చేస్తున్న దేశంగా భారత్ కొనసాగుతోందని చెప్పింది. 2025లో జిడిపి వృద్ధి అంచనాలను 6.4 శాతంగా పేర్కొంది. సెప్టెంబరు, డిసెంబర్ త్రైమాసికంలో నమోదైన బలమైన ఆర్థిక వృద్ధి జోరు మార్చితో ముగియనున్న మూడు నెలల వ్యవధి లోనూ కొనసాగుతోందని మూడీస్ తెలిపింది. బలమైన జిఎస్‌టి వసూళ్లు, వాహన విక్రయాలు పుంజుకోవడం, రుణ మంజూరులో రెండంకెల వృద్ధి వంటి అంశాలు పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పటిష్ఠంగా ఉన్నట్లు సూచిస్తున్నాయని తెలిపింది. తయారీ, సేవల కార్యకలాపాల విస్తరణ సరఫరా దిశగా ఉన్న సానుకూలతలను తెలియ చేస్తున్నాయని పేర్కొంది. సార్వత్రిక ఎన్నికల తర్వాత కూడా ఇవే విధానాలు కొనసాగుతాయని విశ్వాసం వ్యక్తం చేసింది. మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి ఇలాగే కొనసాగిస్తారని పేర్కొంది. భారత్‌సహా వివిధ దేశాల్లో ఈ యేడాది ఎన్నికలు జరగనున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో భౌగోళిక రాజకీయాలు రాబోయే కొన్నేళ్ల పాటు అంతర్జాతీయవాణిజ్యం, మూలధన ప్రవాహం, వలసల వంటి అంశాలను ప్రభావితం చేస్తాయని మూడీస్ తెలిపింది. పలు దేశాల అంతర్గత పరిశ్రమ, వ్యాపార పాలసీలు విదేశాంగ విధానాలతో ముడిపడి ఉన్నాయని గుర్తుచేసింది.




# ఆర్‌కె స్వామి ఐపిఒ షురూ..




**ముంబై, మార్చి 4:** ఇంటిగ్రేడెట్ మార్కెటింగ్ సర్వీసెస్ సంస్థ ఆర్‌కె స్వామి లిమిటెడ్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. మార్చి 6 వరకు షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ కొనసాగుతోంది. షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.270-288గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.423.56 కోట్లు సమీకరించనుంది. రూ.173 కోట్లు విలువ చేసే షేర్లను కొత్తగా జారీచేస్తున్నారు. రూ.250.56 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచారు. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.14,400తో 50 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఐపిఒలో సమీకరించిన నిధులతో డిజిటల్ విడియో కంటెంట్ ప్రొడక్షన్ స్టూడియో, కొత్త కస్టమర్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్, కంప్యూటర్ ఆధారిత టెలిఫోనిక్ ఇంటర్వ్యూ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్‌కె స్వామి లిమిటెడ్ తెలిపింది. మిగతా వాటిని సాధారణ కార్పొరేట్ అవసరాలు, ఐటి మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పింది. ఆర్‌కె స్వామి లిమిటెడ్ క్రియేటివ్ మీడియా, డేటా అనలిటిక్స్, మార్కెట్ రీసెర్చ్ వంటి సేవలను అందిస్తోంది. 2023 ఆర్థిక సంవత్సరంలో తమ క్లయింట్లకు దాదాపు 818 ప్రచార కార్యక్రమాలను రూపొందించింది. 2.37 మిలియన్ల ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# రుసుము వసూలు చేస్తే యుపిఐ వినియోగం 73% డౌన్


**న్యూఢిల్లీ, మార్చి 4:** గత కొన్నేళ్లలో దేశంలో టెక్నాలజీ ఎంత వేగంగా పెరుగుతోందో అదే స్థాయిలో అత్యంతవేగంగా యుపిఐ వాడకం కూడా వృద్ధి చెందుతోంది. గత నెలలోనూ దేశీయంగా 1200కోట్ల యుపిఐ లావాదేవీల మార్కు నమోదైంది. ఈ నేపథ్యంలో ప్రముఖ రీసెర్చ్ సంస్థ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన ఒసర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ఇప్పటికిప్పుడు యుపిఐ లావాదేవీలకు ఫీజు వసూలు చేస్తే 73శాతం మంది దాన్ని ఉపయోగించడాన్ని ఆపేస్తామని చెప్పారు. ప్రస్తుతం చాలావరకు లావాదేవీలు యుపిఐ ద్వారానే జరుగుతున్నాయి. కూరగాయల దగ్గరి నుంచి హోటల్ బిల్లువరకు దేశంలోని యుపిఐ లావాదేవీలకుఎలాంటి రుసుము లేకపోవడం. ఒకవేళదీన్ని ప్రవేశపెడితే చాలా మంది యుపిఐని తగ్గిస్తామని, లేదా వాడడం మానేస్తామని చెబుతున్నారు. దేశంలోని 364 జిల్లాలకు చెందిన 34 వేల మంది నుంచి సేకరించిన సమాచారంలో 67శాతం మంది పురుషులు, 33శాతం మంది మహిళలు ఉన్నారు. 23 శాతం మంది వినియోగదారులు యుపిఐ లావాదేవీలకు రుసుము భరించడానికి సిద్ధంగాఉన్నారు. 73శాతంమంది రుసుము విధిస్తే ఉపయోగించమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతి ఇద్దరు యుపిఐ వినియోగదారుల్లో ఒకరు నెలకు 10కిపైగా లావాదేవీలు చేస్తున్నారు.




# స్టాక్ సూచీలకు ఆయిల్ అండ్ గ్యాస్ సూచి మద్దతు

## భారీగా పెరిగిన బ్యాంకింగ్, రిలయన్స్ షేర్లు

**ముంబై, మార్చి 4:** దేశీయ స్టాక్‌మార్కెట్లు మరోసారి పరిమిత లాభాలతోనే ట్రేడింగ్ ముగించాయి. వారం ప్రారంభంలోనే స్టాక్ దిగ్గజాలు రిలయన్స్, ఐసిఐసిఐబ్యాంకు, ఎన్టీపీసీలు భారీగా లాభపడ్డాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 సూచి 27.20 పాయింట్లు ఎగువన అంటే 22,405.60 పాయింట్లవద్ద స్థిరపడితే ఎస్‌అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 66.14 పాయింట్లు లాభపడి 73,872.29 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగించింది. స్టాక్స్‌లో నిఫ్టీ రికార్డు గరిష్టాన్ని తాకింది. 22.440.90 పాయింట్లకు చేరితే సెన్సెక్స్ జీవితకాల గరిష్ఠం అంటే 73,990.13 పాయింట్ల వద్దకు సైతం చేరుకున్నది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎన్టీపీసీ, ఐసిఐసిఐబ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్ప్, యాక్సిస్‌బ్యాంకులు భారీస్థాయిలో లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, టిసిఎస్, జెఎస్‌డబ్ల్యుస్టీల్ వంటివి సూచీల్లో గరిష్ఠ లాభాలు తెచ్చుకున్నాయి. ఎన్ఎస్ఇలో ఆరు రంగాలు భారీగా లాభపడితే ఆరు రంగాలు క్షీణించాయి. నిఫ్టీలోని ఆయిల్ అండ్ గ్యాస్ రంగం అత్యుత్తమ పనితీరు చూపించింది. నిఫ్టీలో మీడియా రంగం అధ్వాన్నంగా కొనసాగింది. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్ 0.16శాతం గరిష్టానికి చేరితే స్మాల్‌క్యాప్ సూచి 0.78శాతం దిగువన ముగిసింది. బిఎస్ఇలో పదిరంగాలు క్షీణించి మరో పదిరంగాలు ఎగువన ట్రేడింగ్ ముగించాయి. బిఎస్ఇలో ఆయిల్ అండ్ గ్యాస్ భారీగా హైజంప్‌చేసింది. మొత్తంగా చూస్తే 2525 కంపెనీల స్టాక్స్ క్షీణించాయి. 1429 కంపెనీలు స్టాక్స్ లాభపడ్డాయి. మరో 131 స్టాక్స్ స్థిరంగా ఉన్నట్లు తేలింది. ప్రధానంగా ప్రపంచ మార్కెట్‌ల ధోరణులు కూడా నీరసించడంతో ఆ ప్రభావం దేశీయ మార్కెట్లపై చూపించింది. ఎంపికచేసిన స్టాక్స్‌ను విత్‌డ్రాచేసుకోడానికే ఇన్వెస్టర్లు ఆసక్తినచూపించారు. ఎఫ్ఎంసిజి మరికొన్ని రంగాలు ఇందుకు కీలకం




అయ్యాయి. వచ్చే వారం ఫెడ్ రిజర్వు పాలసీ నిర్ణయాలు, యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు పాలసీ నిర్ణయాలు వెల్లడి కానున్నందున ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారనే చెప్పాలి.

# వాణిజ్యం

## యేడాది గరిష్టానికి అదానీ పోర్ట్స్

**ముంబై, మార్చి 4:** గత యేడాది జనవరిలో భారీ షాక్ నుంచి కోలుకున్న అదానీ గ్రూప్ లిస్టెడ్ గ్రూప్ కంపెనీలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. చాలా అదానీ స్టాక్స్ తమ ఇన్వెస్టర్లకు ఊహించని రాబడిని అందిస్తూ వారిని ధనవంతులుగా మార్చేస్తున్నాయి. అదానీ పోర్ట్స్ షేర్లు సోమవారం జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. సోమవారం బిఎస్ఇలో కంపెనీ షేర్లు 1,345 వద్ద ప్రారంభమయ్యాయి. కానీ కొంత కాలం తర్వాత కంపెనీ షేర్లు ఇంట్రాడే గరిష్ట స్థాయి రూ.1,356.50కి చేరుకోవడంలో విజయం సాధించాయి. అదానీ పోర్ట్స్ షేర్ల ధరలు పెరగడం వెనుక కారణం ఒక నివేదిక ఉంది. ఫిబ్రవరి నెలలో వార్షిక ప్రాతిపదికన కార్గో పరిణామంలో యేడాది ప్రాతిపదికన 33శాతం పెరుగుదల నమోదైందని అదానీ పోర్ట్స్ నివేదించింది. ఫిబ్రవరిలో మొత్తంగా




35.4 ఎంఎంటి కార్గో నిర్వహించినట్లు కంపెనీ నివేదించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 11 నెలల వరకు కంపెనీ 383 ఎంఎంటి కార్గోను తన పోర్టుల్లో హ్యాండిల్ చేసింది. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఇది 400 మిలియన్ మెట్రిక్ టన్నులను అధిగమిస్తుందని కంపెనీ భావిస్తోంది. బ్రోకరేజ్‌సంస్థ మోతీలాల్ ఓస్వాల్ అదానీపోర్ట్స్ షేర్లపై బుల్లిష్‌గా ఉంది. రానున్న కాలంలో కంపెనీ షేర్లు రూ.1,410 స్థాయికి చేరుకుంటుందని బ్రోకరేజ్ వెల్లడించింది. గత 6 నెలల్లో కంపెనీ షేర్ల ధర పెరిగింది. ఈ కాలంలో పొజిషనల్ ఇన్వెస్టర్లు 70శాతం లాభపడ్డారు. గత యేడాది కాలంలో అదానీ పోర్ట్స్ షేర్ ధరలు 94శాతం పెరిగాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14